ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం singidinews.com

గురువారం 8 అక్టోబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 112 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

రసాయన శాస్త్రంలో హెన్రీ కాగన్, కెన్సో సోయికి నోబెల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 07 (సింగిడి):

వైద్యశాస్త్రంలో చేసిన సేవలకుగానూ 2026 సంవత్సరానికి నోబెల్ బహుమతి ముగ్గురు శాస్త్రవేత్తలను వరించింది.



2



దసరాకు 7,000 ప్రత్యేక బస్సులు

30 మంది ఉంటే ఇంటికే వచ్చి పికప్: టీజీఎస్ఆర్టీసీ

2

కామరాజ్ పేరుతో రాజకీయం

తమిళనాడు రాజకీయాల్లో మాజీ సీఎం కే. కామరాజ్ పేరు ఇప్పుడు కొత్త చర్చకు కారణమవుతోంది. సీఎం సి. జోసెఫ్ విజయ్ ప్రభుత్వం బ్రేక్‌ఫాస్ట్ పథకానికి ఆయన పేరు పెట్టడం.. 6 నుంచి 8వ తరగతి వరకు విస్తరించడం ఆసక్తికరంగా మారింది. 2022లో డీఎంకే ప్రారంభించిన కార్యక్రమానికి కొత్త గుర్తింపు రావడంతో.. సంక్షేమ క్రెడిట్‌పై రాజకీయ పోటీ మొదలైందన్న చర్చ సాగుతోంది.

చెన్నై బ్యూరో - సింగిడి

ఒక పథకం.. ఒక పేరు.. మూడు రాజకీయ లెక్కలు

డీఎంకే పథకానికి విజయ్ సర్కార్ కొత్త గుర్తింపు

బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌కు కామరాజ్ పేరు.. 6 నుంచి 8వ తరగతికి విస్తరణ

డీఎంకే క్రెడిట్‌పై విజయ్ కొత్త లెక్క.. కామరాజ్ వారసత్వంపై బీజేపీ దృష్టి



డీఎంకే పథకం.. విజయ్ కొత్త పేరు

ఎంకే స్టాలిన్ ప్రభుత్వం 2022 సెప్టెంబర్‌లో ‘చీఫ్ మినిస్టర్స్ బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్’ను ప్రారంభించింది. తొలుత 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించారు. హాజరు, పోషకాహారం మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. విజయ్ ప్రభుత్వం జూలైలో దీనికి ‘పెరుంతలైవర్ కామరాజర్ బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్’గా పేరు మార్చింది.

15.30 లక్షల మందికి విస్తరణ

సెప్టెంబర్ 22న 6 నుంచి 8వ తరగతికి కూడా పథకాన్ని విస్తరించారు. దీంతో మరో 15.30 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. మొత్తం 15,454 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలకు చేరింది. ఇందుకోసం రూ.217.63 కోట్లు అదనంగా కేటాయించారు.

క్రెడిట్ కోసం పోటీ?

డీఎంకే సంక్షేమ పథకాలకు రాజకీయ గుర్తింపు ఉన్న నేపథ్యంలో.. అదే కార్యక్రమాన్ని కొనసాగిస్తూ కామరాజ్ పేరు పెట్టడం ద్వారా విజయ్ తనదైన బ్రాండ్‌ను నిర్మించుకునే ప్రయత్నంగా విశ్లేషణలు వినిపిస్తున్నాయి. తమ ప్రభుత్వం ప్రారంభించిన పథకానికే పేరు మార్చి క్రెడిట్ తీసుకుంటున్నారని డీఎంకే నేత ఈవీ వేలు విమర్శించారు. కామరాజ్‌ను గౌరవించడంపై అభ్యంతరం లేదని.. కొత్త కార్యక్రమానికి ఆయన పేరు పెట్టవచ్చని అన్నారు.

కామరాజ్ పేరే ఎందుకు?

విద్యా విస్తరణ, పాఠశాలల అభివృద్ధి, పేద పిల్లల సంక్షేమంతో కామరాజ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. అందుకే విద్యార్థుల కార్యక్రమానికి ఆయన పేరు పెట్టడం ద్వారా తన పాలనను ఆ వారసత్వంతో అనుసంధానించే ప్రయత్నంగా చూస్తున్నారు.

సామాజిక సమీకరణాల కోణం

కామరాజ్‌కు నాడార్ సమాజంతో ఉన్న చారిత్రక అనుబంధం కూడా ఈ ...మిగతా 2లో



నాపై దేశ ప్రజలకే ఎక్కువ హక్కు ఉంది

2

- కోట్లాది మంది విశ్వాసమే నా అతిపెద్ద బలం
- దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి
- విఘ్నహర్త ఆశీస్సులతో దేశం ప్రగతిపథంలో సాగాలి
- 25 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని నరేంద్ర మోదీ

సీఎం, పీఎంగా 25 ఏళ్ల అధికార ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ తన రాజకీయ జీవితం, వ్యక్తిగత అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, తన జీవితంలోని ప్రతి క్షణం, ప్రతి సంఘటన తనకు ఎన్నో విలువైన పాఠాలు నేర్పించాయని తెలిపారు.

-న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (సింగిడి)

త్వరలో భారీగా తగ్గనున్న రిజిస్ట్రేషన్ ఫీజులు

రాష్ట్రంలో ప్రైవేటు బస్సుల యజమానులకు గుడ్‌న్యూస్!

2



ప్రభుత్వ ఉద్యోగులకు దసరా బొనాంజా

రెండు డీఏలు మంజూరు చేసిన ప్రభుత్వం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు రెండు డీఏలు (కరవు భత్యం) మంజూరు చేసింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులను జారీ చేసింది. 2024 జనవరి, జులై డీఏలను సర్కారు విడుదల చేసింది. రెండు డీఏలు కలిపి 6.27 శాతం పెరిగింది. దీనిని అక్టోబరు జీతంతో కలిపి ఉద్యోగు జీపీఎఫ్ ఖాతాల్లో జమ చేయనుంది. సీపీఎస్ ఉద్యోగులకు మొదటి డీఏ 33, రెండో కరవు భత్యాన్ని 27 వాయిదాల్లో చెల్లించనున్నారు.

హైదరాబాద్, అక్టోబర్ 7 (సింగిడి)

2

డిస్కంలను ప్రైవేటుపరం చేసే ఆలోచన లేదు

డిస్కంలు, విద్యుత్ డిమాండ్లపై స్పష్టత ఇచ్చిన భట్టి

2



తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా, ప్రైవేటీకరణ అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. విద్యుత్ సంస్థలను లిస్టెడ్ కంపెనీలుగా మార్చే ప్రతిపాదన లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ సంస్థలను బలోపేతం చేస్తుందన్న భట్టి కొందరు నేతలు తప్పుడు సమాచారంతో ప్రజలను గందరగోళ పరుస్తున్నారని మండిపడ్డారు. బాధ్యత గల ప్రతిపక్ష నేతలు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని భట్టి సూచించారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌కు కనీసం బొగ్గు కేటాయింపులు లేకుండానే కర్మాగారం నిర్మించిన బీఆర్ఎస్ రాష్ట్రంపై పెనుభారం మోపిందని గణాంకాలతో సహా వివరించారు. G9 బొగ్గు లేకుండానే సింగరేణితో ఒప్పందం ఎలా చేసుకున్నారని ప్రశ్నించారు.

హైదరాబాద్, అక్టోబర్ 7 (సింగిడి)

యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్

రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!

బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ కట్టి ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని భట్టి ఆరోపణ

గరిష్ఠ డిమాండ్ ఉన్నా రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని వెల్లడి

2



ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిలో భారీ మార్పులు

2

కొత్తగా 2 పోలీస్‌స్టేషన్లు, 3 శాంతి భద్రతల డివిజన్లు ఏర్పాటు

తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీ మార్పులు చేపట్టింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పునర్‌వ్యవస్థీకరణ తర్వాత ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిలో మార్పులు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

హైదరాబాద్, అక్టోబర్ 07 (సింగిడి)

‘తల్లికి వందనం’ పథకం విస్తరణకు కేబినెట్ ఆమోదం

కొత్తగా 58,601 మంది విద్యార్థులకు అందనున్న ప్రయోజనం

మొత్తం లబ్ధిదారుల సంఖ్య 68 లక్షలు దాటిన వైనం

దసరా పండుగ లోపు తల్లుల ఖాతాల్లో నగదు జమ

2



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ‘తల్లికి వందనం’ పథకం పరిధిని విస్తరిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకం కింద కొత్తగా మరో 58,601 మంది విద్యార్థులను అర్హులుగా చేర్చుతూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

అమరావతి, అక్టోబర్ 7 (సింగిడి)

దేశవ్యాప్తంగా 'సర్' ప్రకంపనలు

ఢిల్లీలో మరోసారి ఉద్రిక్త వాతావరణం

2

జంతర్‌మంతర్ వద్ద విపక్ష ఎంపీల ఆందోళన!

రాహుల్, ప్రియాంక సహా విపక్ష ఎంపీలు అరెస్ట్

నేలపై పడుకొని ప్రియాంక గాంధీ నిరసన



దిల్లీలో మరోసారి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విపక్ష ఎంపీల సమావేశం అనంతరం, ఈసీ కార్యాలయానికి వెళ్లడానికి ప్రతిపక్ష ఎంపీలు సిద్ధంకావడంతో ఎన్నికల కమిషన్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తీరును ఖండిస్తూ, ఆయన రాజీనామా డిమాండ్‌తో విపక్ష ఇండియా కూటమి ఎంపీలు జంతర్‌మంతర్ వద్ద ఆందోళనకు దిగారు.జంతర్ మంతర్ నిరసనలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు జ్ఞానేశ్ ద్వారా ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడితే తనపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారని, వాటిని తాను మెడల్స్ భావిస్తానని తెలిపారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 07 (సింగిడి)

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం



ఏర్పడిన తీవ్ర కరువు పరిస్థితులు

పూర్తిగా అడుగంటిన భూగర్భజలాలు

నీరు లేక ఎండిపోతున్న బోరుబావులు

రిజర్వాయర్లలో తగ్గిన నీటి మట్టాలు

తాగునీటికి తీవ్ర ఇబ్బందులు తప్పవా

సాగునీరుపై రైతన్నల ఆశలు గల్లంతే!

రాష్ట్రంలో ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇప్పటికే వర్షాలు పడక నానా ఇబ్బందులకు దారి తీస్తున్నాయి. పలు ప్రాంతాల్లో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరోవైపు పూర్తిగా భూగర్భజలాలు అడుగంటాయి. నీరు లేక బోరుబావులు ఎండిపోతున్నాయి. రిజర్వాయర్లలో నీటి మట్టాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు సాగునీరు అందించడమనేది పెద్ద సవాలుగా మారనుంది.

హైదరాబాద్, అక్టోబర్ 7 (సింగిడి)

2

పోరాటం ఆపేది లేదు



బీజేపీని దేశ ప్రజలు క్షమించరు..

మోదీ, అమిత్ షా నిరంకుశత్వం

ప్రజాస్వామ్యయుత ఆందోళనకు అడ్డు

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌తో వైదొలగాలి

ప్రధాని మోదీ రాజీనామా చేయించాలి

ఢిల్లీ పోలీసులపై సీఎం రేవంత్ ఆగ్రహం

న్యూఢిల్లీ, అక్టోబర్ 07 (సింగిడి):

దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా ఇండియా కూటమి ముఖ్య నాయకులను ఢిల్లీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

2

జనరల్ న్యూస్ సింగిడి

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం

హైదరాబాద్, అక్టోబర్ 7 (సింగిడి)

ఇక తాగు నీటి విషయంలో కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలు కన్పిస్తున్నాయి. మరోవైపు క ష్ణమ్మ కరుణిస్తున్నా, గోదారి గొంతు తడుపుతున్నా హైదరాబాద్ మహానగరం దప్పిక తీరడం లేదు. దాహంతో అల్లాడిపోతున్న ప్రాంతాలు ఏటికేడు పెరుగుతూనే ఉన్నాయి. ఎల్‌నినో ప్రభావంతో నైరుతి తీవ్ర నిరాశ మిగల్చగా వర్షాభావ పరిస్థితులు నగరంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అడుగంటిన భూగర్భజలాలతో బోరుబావులు ఎండిపోతుండగా రిజర్వాయర్లలో నీటి మట్టాలు గణనీయంగా పడిపోతుండటం కలవర పెడుతోంది. పెరుగుతున్న తాగునీటి సమస్యకు తగ్గట్లు జలమండలి తాగునీటిని సరఫరా చేయలేకపోతుంది. ప్రతి బొట్టును సద్వినియోగం చేస్తూ తాగునీటి అవసరాలను తీరుస్తోంది. అయినా భాగ్యనగరంలోని చాలా బస్తీలు, శివారు ప్రాంతాలు నీటి కోసం అల్లాడిపోతున్నాయి. కోటిన్నరకు పైగా జనాభా ఉన్న భాగ్యనగరానికి క ష్ణా, గోదావరి జలాలతో పాటు సింగూరు, మంజీరా, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ దాహం తీరుస్తున్నాయి. ఈ రిజర్వాయర్ల నుంచి నిత్యం జలమండలి దాదాపు 600 ఎంజీడీల నీటిని అంటే 227 కోట్ల 12 లక్షల 46 వేల లీటర్లను సేకరించి సరఫరా చేస్తోంది. క ష్ణానది నుంచి 270 ఎంజీడీలు, గోదావరి నుంచి 162 ఎంజీడీలు, సింగూరు, మంజీరా నుంచి 120 ఎంజీడీలు, జంట జలాశయాల నుంచి 45 ఎంజీడీల



తాగునీరు జలమండలి పరిధిలోని 14న్నర లక్షల కనెక్షన్లకు సరఫరా అవుతోంది. అయితే ప్రజల అవసరాలకు మరో 100 నుంచి 200 ఎంజీడీల నీరు అవసరమవుతోంది. లోటు వర్షపాతంతో బోరుబావులు ఎండిపోవడం వల్ల తమపై ఒత్తిడి పెరుగుతోందని జలమండలి చెబుతోంది. గ హాలతో పాటు వ్యాపార, వాణిజ్య అవసరాల కోసం జలమండలి నీటిపై ఆధారపడటం వల్ల ఇతర ప్రాంతాల్లో కొరత తలెత్తుతోందని స్పష్టం చేస్తోంది.గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు బాగా తగ్గాయి. 2025లో సెప్టెంబర్ చివరి నాటికి అన్ని ప్రాజెక్టులో కలిపి 25 టీఎంసీల నిల్వ ఉంది. ఈ ఏడాది 15 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ఇప్పటికే సింగూరు, మంజీరా డెడ్ స్టోరెజీకి దగ్గరలో ఉండగా వారం నుంచి అత్యవసర పంపింగ్ ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. జంట జలాశయాల్లో గతేడాది సెప్టెంబరుతో పోలిస్తే నీటి మట్టాలు గణనీయంగా తగ్గాయి. జూన్‌లో స్వల్పంగా వరద వచ్చినప్పటికీ తర్వాత ఆశించిన వర్షాలు లేక పరివాహక ప్రాంతాలు ఎండిపోతున్నాయి.నగరానికి ప్రధాన దిక్కైన నాగార్జున సాగర్, గోదావరి పంపింగ్ పాయింట్ల వద్ద నీటి నిల్వలు తగ్గుముఖం పట్టాయి. అధికారుల అంచనా ప్రకారం ప్రస్తుత నీటి నిల్వలు రానున్న 3 నెలలకే సరిపోతాయని భావిస్తున్నారు. మరోవైపు శివారు మున్సిపాలిటీలను గ్రేటర్‌లో కలపడంతో వాటికి నీళ్లు ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం జలమండలికే అప్పగించింది. కోర్ సిటీలోనే అరకొరగా నీటిని అందిస్తోన్న జలమండలికి శివారు ప్రాంతాలకు నీరు అందించడం సవాలుగా మారింది. ఆ లోటును భర్తీ చేసేందుకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా సాధ్యమైన త్వరగా ఆచరణలోకి రావడం లేదు. చాలా ప్రాంతాలకు తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదు. దీంతో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను నగర ప్రజలు అర్థం చేసుకొని నీటి దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయాలని జలమండలి కోరుతోంది. మరోవైపు అన్నదాతలు తమ పంటలను కాపాడుకునేందుకు అవస్థలు పడుతున్నారు. వ్యవసాయ బోర్లకు నిరంతరాయంగా కరెంటు సరఫరా లేకపోవడం, మరోవైపు భూగర్భ జలాలు పడిపోతుండడం కారణంగా పైర్లకు నీరందించడం రైతన్నలకు సవాలుగా మారుతోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 30.67 లక్షల వ్యవసాయ బోర్ల కనెక్షన్లు ఉన్నాయి.

కామరాజ్ పేరుతో రాజకీయం

నిర్ణయానికి మరో కోణం. ముఖ్యంగా దక్షిణ తమిళనాడులో సామాజిక సమీకరణాల నేపథ్యంలో.. విస్తృత వర్గాలకు చేరువయ్యే ప్రయత్నంగా కొందరు విశ్లేషిస్తున్నారు. అయితే దీనివల్ల నేరుగా ఓట్ల లాభం వస్తుందని చెప్పడానికి ఆధారాలు లేవు.

బీజేపీకి ఎక్కడ అవకాశం?

కామరాజ్ కాంగ్రెస్ వారసత్వంతో ముడిపడి ఉన్నప్పటికీ.. విద్య, అభివృద్ధి, పేదల సంక్షేమం వంటి అంశాల్లో ఆయనకు పార్టీ హద్దులు దాటిన గుర్తింపు ఉంది. కామరాజ్ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ కూడా ఆయన కృషిని ప్రస్తావించారు. దీంతో బీజేపీ సైతం ఆయన వారసత్వాన్ని తమిళనాడులో తన రాజకీయ కథనంతో అనుసంధానించే అవకాశం ఉంది. కామరాజ్ పేరుతో కేంద్ర స్థాయిలో ఓ కార్యక్రమం తీసుకురావాలని ప్రధాని మోదీని కోరుతూ ఓ బృందం విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. అదే జరిగితే.. రాష్ట్రంలో విజయ్, కేంద్రంలో బీజేపీ.. ఇద్దరూ కామరాజ్ పేరును తమ రాజకీయ కథనాల్లో ముందుకు తెచ్చినట్లవుతుంది.

మూడు పార్టీలకు.. మూడు లెక్కలు

విజయ్ సంక్షేమ పథకాలకు తనదైన గుర్తింపు ఇవ్వాలని చూస్తున్నారు. డీఎంకే తాము ప్రారంభించిన కార్యక్రమంపై క్రెడిట్‌ను కాపాడుకోవాలనుకుంటోంది. బీజేపీ మాత్రం కామరాజ్ వారసత్వాన్ని తమిళనాడులో తనకు అనుకూలమైన రాజకీయ స్పేస్‌గా మలచుకునే అవకాశం చూస్తోంది. ఒక పథకం.. ఒక పేరు.. మూడు రాజకీయ లెక్కలు. కామరాజ్ వారసత్వం చివరకు ఎవరి రాజకీయ గుర్తింపుగా మారుతుందన్నదే ఇప్పుడు ఆసక్తికర చర్చ.

త్వరలో భారీగా తగ్గనున్న రిజిస్ట్రేషన్ ఫీజులు

హైదరాబాద్, అక్టోబర్ 07 (సింగిడి):

రాష్ట్రంలో ప్రైవేటు బస్సుల 'వలస' రిజిస్ట్రేషన్లను ఆపేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. అధిక ట్యాక్సల భారంతో ఈశాన్య, ఇతర రాష్ట్రాల పేరుతో నడుస్తున్న బస్సుల రిజిస్ట్రేషన్‌ను 'టీజీ' బాట పట్టించేవిధంగా అధికారుల కమిటీ పలు కీలక సిఫార్సులను చేసింది. 12 సీట్లకు పైబడిన కాంట్రాక్ట క్యారేజెస్(ప్రైవేటు బస్సులు) ఆయా బస్సుల్లో ఒక్కో సీటుకు ప్రస్తుతం రాష్ట్ర మోటారు వాహన పన్ను(తెలంగాణ మోటార్ వెహికల్ ట్యాక్స్) కింద ప్రతి త్రైమాసికానికి(3 నెలలు) పన్ను రూ.4 వేలు ఉండగా, రూ.1,800కి తగ్గించాలని సూచించింది. ఈ మేరకు ఇందుకు సంబంధించిన ప్రతిపాదన ప్రభుత్వానికి మంగళవారం వెళ్లింది.హైదరాబాద్ నగరం నుంచి పొరుగు రాష్ట్రాల్లోని నగరాలకు నిత్యం వందల సంఖ్యలో బస్సులు వెళుతుంటాయి. ఆయా బస్సులను ఓనర్సు మోటారు వాహన పన్ను స్వల్పంగా ఉన్న రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. 2020-21 నుంచి 2025-26 మధ్య కాలంలో తెలంగాణకు చెందిన 123 ప్రైవేటు బస్సుల రిజిస్ట్రేషన్ ఇతర రాష్ట్రాల్లో జరిగింది. అందులో సగానికిపైగా నాగాలాండ్‌లోనే ఉండడట మనేది గమనార్హం. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి త్రైమాసిక పన్నుతో ఆదాయం ఏటా పెరగాల్సింది పోయి క్రమంగా తగ్గుతూ వచ్చింది. బస్సుల సంఖ్య 233 నుంచి 110కి పడిపోవడంతో తెలంగాణ ఆదాయానికి గండి పడింది.ఈ నేపథ్యంలో త్రైమాసిక పన్ను(3 నెలల పన్ను) రూ.1,800కి తగ్గిస్తే తొలుత ఆదాయ నష్టం వచ్చినప్పటికీ ఆ తర్వాత పెరుగుతుందని రవాణాశాఖ అధికారుల కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతం 110 బస్సులపై సుమారు రూ.4.81 కోట్ల వార్షిక ఆదాయం ఉండగా, పన్ను రూ.1,800కు తగ్గించినట్లైతే ఇది సుమారు రూ.2.14 కోట్లకు తగ్గుతుంది. అయితే తక్కువ పన్ను విధానంతో స్వల్పకాలంలోనే 'టీజీ' రిజిస్ట్రేషన్ బస్సుల సంఖ్య 300కి చేరుకుని వార్షిక ఆదాయం రూ.5.83 కోట్లకు, మీడియం టర్మ్‌లో 500 బస్సులతో రూ.9.72 కోట్లు దీర్ఘకాలంలో 10,000 బస్సులతో రూ.19.44 కోట్ల ఆదాయం వస్తుంది.. అంటే రూ.14.63 కోట్ల ఆదాయం పెరుగుతుందని అధికారుల కమిటీ ప్రభుత్వానికి వివరించింది.



ప్రభుత్వ ఉద్యోగులకు దసరా బొనాంజా

డీఏల పెంపుతో రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా సుమారు రూ.2,500 కోట్ల అదనపు భారం పడుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండు మంజూరు చేసేందుకు మంత్రివర్గం ఇటీవల ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జులై వరకు ఆరు డీఏలు రావాల్సి ఉంది. ఆరు కలిపి డీఏ 15.47 శాతం పెరగాల్సి ఉంది. డిమాండ్ల సాధన కోసం ఉద్యోగుల సంఘాలు ఆందోళనకు దిగడంతో ప్రభుత్వం రెండు డీఏలు ఇస్తామని ఇటీవల హామీ ఇచ్చింది.

రాష్ట్రంలో 6,91,000 మందికి ప్రయోజనం

రాష్ట్రవ్యాప్తంగా 6,91,000 ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం కలగనుంది. 2024 జనవరిలో విడుదల కావల్సిన 3.64 అదే ఏడాది జులైలో ఇవ్వాల్సిన 2.73 శాతం డీఏను మంజూరు చేసింది. రెండు కలిపి 6.37 శాతం పెరిగి డీఏ 40.04 శాతానికి చేరింది. అక్టోబరు నెల జీతం నుంచి పెరిగిన డీఏ అందనుంది. 2024 జనవరి 1 నుంచి కొనసాగుతున్న పార్ట్‌టైం అసిస్టెంట్లు, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లకు నెలకు రూ.100 చొప్పున పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు రావల్సిన బకాయిలను ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల్లో జమ కానున్నాయి. సీపీఎస్ ఉద్యోగులకు బకాయిల్లో పది శాతం ప్రాన్ అకౌంట్లలో జమ చేసి మిగతావి వాయిదాల్లో చెల్లిస్తారు.

ఏటా రూ.2,500 కోట్లు అదనపు వ్యయం

సీపీఎస్ ఉద్యోగులకు 90శాతం బకాయిలతో పాటు పెన్షనర్లు, ఫుల్ టైమ్ కాంటింజెంట్ ఉద్యోగులకు మొదటి డీఏ 33, రెండో డీఏ 27 వాయిదాల్లో చెల్లిస్తారు. రెండు డీఏ బకాయిలు మొత్తం కలిపి రూ.6,174 కోట్లు కాగా పెరిగిన కరవుభత్యంతో ప్రభుత్వానికి ఏటా సుమారు రూ.2,500 కోట్లు అదనపు వ్యయం కానుంది. డీఏల మంజూరుపై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. మిగతా నాలుగు డీఏలను కూడా త్వరగా విడుదల చేయడంతో పాటు పీఆర్సీ తెప్పించి 51 శాతం ఫిట్‌మెంట్ అమలు చేయాలని పెండింగ్ బిల్లుల కోసం నెలకు రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, చావ రవి, సదానందం తదితరులు కోరారు.

దసరాకు 7,000 ప్రత్యేక బస్సులు

30 మంది ఉంటే ఇంటికే వచ్చి పికప్: టీజీఎస్ఆర్టీసీ

రాష్ట్రంలోని వివిధ జోన్ల నుంచి వేల సంఖ్యలో సర్వీసుల ఏర్పాటు

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సవరించిన టికెట్ ధరలు అమలు

అక్టోబర్ 9, 10, 16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే అవకాశం

హైదరాబాద్, అక్టోబర్ 7 (సింగిడి)

దసరా పండుగను పురస్కరించుకుని ప్రయాణికులు తమ స్వగ్రామాలకు సురక్షితంగా, సౌకర్యవంతంగా చేరుకునేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 7,000 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు బుధవారం ప్రకటించింది. సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం, కరీంనగర్ జోన్ పరిధిలో అత్యధికంగా 3,533 బస్సులు (ఆదిలాబాద్ 431, నిజామాబాద్ 719, కరీంనగర్ 1,175, వరంగల్ 530, ఖమ్మం 678) నడపనున్నారు. హైదరాబాద్ జోన్ నుంచి 2,155 బస్సులు (మహబూబ్‌నగర్ 645, మెదక్ 255, నల్గొండ 815, రంగారెడ్డి 440), గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1,312 ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయి. అక్టోబర్ 9, 10, 16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుందని అంచనా వేస్తుండగా, తిరుగు ప్రయాణాల కోసం అక్టోబర్ 25, 26 తేదీల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది ప్రయాణికుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ ఒక నూతన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కాలనీలు, టౌన్‌షిప్‌లు, గేటెడ్ కమ్యూనిటీలు, హాస్టళ్లు, కళాశాలల నుంచి కనీసం 30 మంది ప్రయాణికులు ఒక బృందంగా ఏర్పడి ముందస్తుగా బుక్ చేసుకుంటే, వారి వద్దకే బస్సును పంపి పికప్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఈ ప్రత్యేక బస్సు సర్వీసులకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం టికెట్ ధరలను సవరించినట్లు టీజీఎస్ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

నాపై దేశ ప్రజలకే ఎక్కువ హక్కు ఉంది

సాధించిన ప్రతి విజయం తనను మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాత భూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది" అని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాత భూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది" అని అన్నారు.బాధ్యతలను ఒక లక్ష్యంగా మార్చుకున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కార్యాచరణే తన మతమని, భగవద్గీత బోధించిన 'కర్మణ్యే వాధికారస్తే' మార్గంలోనే నడుస్తున్నానని చెప్పారు. తాను ఎప్పుడూ కీర్తి ప్రతిష్టల గురించి పట్టించుకోలేదని, కేవలం దేశం కోసం పని చేయడమే తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు క తజ్ఞతలు తెలిపారు. పాతికేళ్ల పాటు ప్రభుత్వం అధినేతగా కొనసాగుతానని తాను అసలు ఊహించలేదని, తన కెరీర్ ఇలా సాగుతుందని అసలు ఊహించలేదు అన్నారు. "దేశం నాకు చాలా ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత అందరికంటే ఎక్కువగా ఉంటుంది. భారత్‌లోని ప్రతి పౌరుడికీ నాపై అత్యంత హక్కు ఉందని నేను హ దయపూర్వకంగా నమ్ముతున్నాను" అన్నారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ, "నేను దేశప్రజలందరికీ క తజ్ఞతలు తెలుపుతున్నాను. 7 అక్టోబర్ 2001న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ ఘట్టం వస్తుందని అనుకోలేదు. ఈరోజు ప్రభుత్వ అధినేతగా నిరంతరం సేవ చేస్తూ నేను 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాను. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదాల ఫలితం. బీజేపీ, ఎన్డీఏ, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉన్న రాజకీయ సహచరులందరికీ నేను క తజ్ఞతలు తెలుపుతున్నాను. నేను దేశ ప్రజల పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను" అన్నారు.

డిస్కంలను ప్రైవేటుపరం చేసే ఆలోచన లేదు



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు ఇలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదని హితవు పలికారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి బొగ్గు లింకేజీ ఇస్తామని హామీ ఇచ్చి యాదాద్రి ప్లాంట్‌ను ప్రారంభించిందని, కానీ ప్లాంట్‌కు అవసరమైన జీ9 గ్రేడ్ బొగ్గు సింగరేణిలో అందుబాటులో లేదని భట్టి గుర్తుచేశారు. సింగరేణి నుంచి 7 మిలియన్ టన్నులు, మిగిలింది దిగుమతి చేసుకుంటామని ఒప్పందాలు చేసుకున్నా, బీఆర్ఎస్ హయాంలో వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. బొగ్గు అనుసంధానం లేకుండానే ప్లాంట్‌ను నిర్మించారా లేదా అనే దానిపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేసి మూడు యూనిట్లను ప్రారంభించిందని భట్టి వివరించారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలను ప్రైవేటీకరిస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు విద్యుత్ అంశంపై రాద్ధాంతం చేస్తున్నాయని, తమ ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్

యాదాద్రికి సింగరేణి నుంచి 1.7 మెట్రిక్ టన్నుల బొగ్గు సరఫరాకు ఒప్పందం చేసుకున్నారు, కానీ సప్లయ్ మాత్రం జరగలేదని భట్టి తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌కు 2015 ఫిబ్రవరి 2వ తేదీన ఎల్ఓఐ ఇచ్చారు. పవర్ ప్లాంట్‌కు స్థలం, డీపీఆర్‌తో పాటు కోల్ అలోకేషన్ కీలకం అయింది. బొగ్గు సరఫరా లేకుండా థర్మల్ పవర్ ప్లాంట్ ఎలా నిర్మిస్తారని భట్టి ప్రశ్నించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ వ్యవహారంపై వివరాలు, డాక్యుమెంటరీ ఆధారాలు ఇస్తామని భట్టి తెలిపారు. రాష్ట్ర ప్రజలను గందరగోళ పరిచే అహేతుక ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని భట్టి పేర్కొన్నారు.

20వేల మెగావాట్లకు చేరిన డిమాండ్

రోజువారీ విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో 19,892 మెగావాట్లకు చేరుకుందని భట్టి వెల్లడించారు. దాదాపు 20 వేల మెగావాట్ల డిమాండ్ ఉన్నా విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని మంత్రి భట్టి పేర్కొన్నారు. కర్ణాటక కంటే తెలంగాణలోనే అధిక విద్యుత్ డిమాండ్ ఉందని స్పష్టం చేశారు. రోజువారీ డిమాండ్ కర్ణాటకలో 15 వేలు, ఏపీలో సుమారు 13 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉంది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉన్నా కోతలు లేకుండా కరెంటు సరఫరా చేస్తున్నట్లు భట్టి తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులతో కొండామన్నా విద్యుత్ దొరకనప్పటికీ ప్రజా అవసరాల దృష్ట్యా నిరంతర సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

బాధ్యత గల ప్రతిపక్ష నేతలు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రానికి నష్టం కలిగించొద్దని ఆయన అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌పై కూడా తప్పుడు ప్రచారం మానుకోవాలని సూచించారు. బొగ్గు సరఫరా లేకుండా థర్మల్ పవర్ ప్లాంట్ ఎలా నిర్మిస్తామని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. ఒక పవర్ ప్లాంట్ పెట్టేముందు అవసరమైన కోల్ చూసుకుని పెడతారన్నారు. సింగరేణి నుంచి గ్రేడ్ 9 కోల్ సప్లయ్ చేస్తామని తెలిపారు. ఇంత చేసిన విద్యుత్ సిబ్బందిని అభినందించకుండా విమర్శలు చేస్తున్నారని మాట్లాడారు.

'తల్లికి వందనం' పథకం విస్తరణకు కేబినెట్ ఆమోదం

ఈ నిర్ణయంతో పథకం ద్వారా లబ్ధి పొందే వారి సంఖ్య మరింత పెరగనుంది. తాజా చేర్పులతో రెండో విడతలో ఆర్థిక సహాయం అందుకునే విద్యార్థుల సంఖ్య 3,29,201కి చేరుకుంటుంది. ఫలితంగా, రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కింద అర్హులైన మొత్తం విద్యార్థుల సంఖ్య 67,47,190 నుంచి 68,05,791కి పెరగనుంది. రెండో విడతకు సంబంధించిన నిధులను దసరా పండుగలోపు విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం ద్వారా విద్యార్థుల చదువులకు ఆర్థికంగా చేయూత అందించడమే ప్రభుత్వ ఉద్దేశం.

పోరాటం ఆపేది లేదు

బారాఖంబ పోలీస్ స్టేషన్‌లో ఉన్న రాహుల్ గాంధీని కలిసేందుకు వెళ్లిన తనను కూడా పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తోందని ఆరోపించారు. ఓటు హక్కును హరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తే దేశ ప్రజలు బీజేపీని ఏమాత్రం క్షమించరని ఘాటుగా హెచ్చరించారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించినది కాదని, యావత్ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసమని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. అక్రమ నిర్బంధాలు, పోలీసుల దౌర్జన్యాలతో కాంగ్రెస్ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని, లాఠీలు, అరెస్టులతో పోరాటాలను ఆపడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.ఓట్ల తొలగింపు వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం తీరు అత్యంత వివాదాస్పదంగా మారిందని, నిష్పక్షపాతంగా వ్యవహరించడంలో విఫలమైన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర పాలకుల్లో పెరిగిపోతున్న అసహనానికి ఈ అక్రమ అరెస్టులే నిదర్శనమని, ప్రజల హక్కులను కాపాడే వరకు పోరాటాన్ని మరింత ఉధ తం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు రాహుల్‌గాంధీకి మద్దతుగా దీక్ష చేపడతానన్న కాంగ్రెస్ పార్టీ నేత జగ్గారెడ్డి తెలిపారు. బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా రాహుల్ పోరాటం చేస్తున్నారన్న జగ్గారెడ్డి రాహుల్‌కు మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ ఎన్ని రోజులు పోరాటం చేస్తే అన్ని రోజులు దీక్ష చేపడతాని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిలో భారీ మార్పులు

2 కొత్త పోలీస్‌స్టేషన్లు, 3 కొత్త శాంతి భద్రతల డివిజన్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. రెండు ట్రాఫిక్ జోన్లుగా ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్‌ను పునర్‌వ్యవస్థీకరించింది. 3 ట్రాఫిక్ డివిజన్లు, 3 ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేసింది. అబ్దుల్లాపూర్‌మెట్ పీఎస్‌ను ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్‌లోకి మార్చింది. ఆమనగల్, కొత్తూరు, మొయినాబాద్ పేర్లతో కొత్త శాంతిభద్రతల డివిజన్లను ఏర్పాటు చేసింది. అజీజ్‌నగర్‌లో కొత్త పీఎస్, మహేశ్వరం, షాద్‌నగర్, చేవెళ్ల పేర్లతో 3 కొత్త ట్రాఫిక్ డివిజన్లు ఏర్పాటు చేసింది. శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పేరును పెదషాపూర్‌గా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పెదషాపూర్ స్టేషన్‌ను షాద్‌నగర్ జోన్ కొత్తూరు డివిజన్‌లోకి చేరుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో శంషాబాద్, ఆర్జీఐఏ పేర్లతో రెండు పీఎస్‌లు ఉండేవి. ఇప్పుడు ఆర్జీఐఏ పీఎస్‌ను శంషాబాద్‌గా పేరు మార్చింది. గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్‌ను మీర్‌ఖాన్‌పేట్ పీఎస్‌గా మార్చింది. ఫ్యూచర్‌సిటీలో ఉన్న ట్రాఫిక్ జోన్‌ను.. ట్రాఫిక్-1, ట్రాఫిక్-2 పేర్లతో రెండు ట్రాఫిక్ జోన్లుగా ఏర్పాటు చేసింది. మొయినాబాద్, కొత్తూరు, ఆమనగల్ పేర్లతో 3 కొత్త ట్రాఫిక్ పీఎస్‌లు ఏర్పాటు చేసింది.

రసాయన శాస్త్రంలో హెన్రీ కాగన్, కెన్సో సోయికి నోబెల్

సైంటిస్టులు కార్ల్ డిస్సెరోత్, పీటర్ హెగెమాన్, జార్జ్ నాగెల్‌లకు అత్యున్నత పురస్కారం నోబెల్ లభించింది. కాంతి- నియంత్రిత అయాన్ ఛానెల్స్, ఆప్టోజెనెటిక్స్ పై వారి ఆవిష్కరణలకు ఈ అవార్డు అందుకుంటున్నారు. సజీవ మెదడులోని నాడుల కణాలు (న్యూరాన్లు) మన జ్ఞాపకాలను, భావోద్వేగాలను, ప్రవర్తనను ఎలా ప్రభావితం చేస్తాయో చూపించడం వీరు చేసిన ప్రయోగం ద్వారా సాధ్య

శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ

- నేరాల నివారణ లక్ష్యంగా కాంటాక్ట్ సెర్చ్
- ఎస్పీ స్నేహ మెహ్రా





వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7(సింగిడి): వికారాబాద్ పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో కమ్యూనిటీ మంగళవారం కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెల్లవారుజామున 5 గంటలకు ప్రారంభించి ఉదయం 8:30 గంటల వరకు సుమారు ఐదు గంటల పాటు విస్తృతంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పీ ఎస్ స్వయంగా పాల్గొని కాలనీ వాసులతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజంలో బాధ్యతాయుతంగా, శాంతియుతంగా మరియు మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే వ్యక్తులు, అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడే వారు, రౌడీషీటర్లు మరియు ఇతర నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతలను కాపాడటం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ప్రజలతో నేరుగా సంబంధాలను మరింత బలోపేతం చేస్తామని ఎస్పీ తెలిపారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు లేదా అసాంఘిక చర్యలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టడంతో పాటు సురక్షితమైన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు మరియు నేరాలకు సంబంధం ఉన్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని మొత్తం 50 ద్విచక్ర వాహనాలు మరియు 1 ఆటోను స్వాధీనం చేసుకొన్నారు. ఈ తరుణంలో 35 క్వార్టర్ మద్యం సీసాలు, 9 బీర్ సీసాలు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ప్రజల ఆరోగ్యానికి హానికరంగా ఉండే కల్తీ ఆహార పదార్థాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి గుట్కా, మీరాజ్, కల్తీ ఆయిల్, రసగుల్లాలు, కల్తీ పాపడ్లు, కల్తీ చకోడీలు తదితర ఆహార పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలకు చర్యలు చేపట్టారు. కల్తీ ఆహార పదార్థాలను తయారు చేయడం, నిల్వ చేయడం లేదా విక్రయించడం ద్వారా ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

కాలనీలలో నేరాల నివారణకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘాను మరింత పెంచాలని ఆమె అధికారులను ఆదేశించారు. రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్, మొమిన్‌పేట్ సీఐ వెంకట్, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది, డీఏఆర్ సిబ్బంది, క్యూ. ఆర్. టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్‌లో దివ్య దిశ హెచ్ఐవిపై అవగాహన



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7 (సింగిడి): తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన దివ్య దిశా హెచ్ఐవి కార్యక్రమం ద్వారా ప్రజల్లో ప్రాణాంతక వ్యాధుల పట్ల చైతన్యం తెచ్చేందుకు హెచ్ఐవి కళాజత బృందం ద్వారా వికారాబాద్ బస్టాండ్‌లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దివ్య దిశ కార్యక్రమం ద్వారా ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పిస్తున్నారు. హెచ్ ఐ వి కి పూర్తి నివారణ మందు లేదని ఈ వైరస్‌కు శాశ్వత విరుగుడు పూర్తిగా నయం చేసే మందు ఇంకా అందుబాటులో లేదని ఈ నేపథ్యంలో జాగ్రత్తలు పాటించకపోతే ఈ వైరస్ ఎవరికైనా సోకే ప్రమాదం ఉందని తెలిపారు. ముందస్తు పరీక్షల ప్రాముఖ్యత మనలో చాలామందికి ఈ వ్యాధి లక్షణాలు లేదా వ్యాప్తి గురించి సరైన అవగాహన ఉండదన్నారు. సకాలంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా వైరస్ ఉన్నదో లేదో స్పష్టంగా తెలుసుకోవచ్చని అన్నారు. ఆరోగ్యకరమైన మరియు సుదీర్ఘమైన జీవితం కోసం ఒకవేళ వైరస్ సోకినట్లు తేలినా, భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం అందించే యాంటీ రెట్రోవైరల్ చికిత్స (ప్రతిరోధక ఔషధ నియమం) మందులను క్రమం తప్పకుండా వాడటం ద్వారా సాధారణ వ్యక్తుల్లాగే ఆరోగ్యంగా, ఎక్కువ కాలం జీవించవచ్చని సూచించారు. ఈ వ్యాధి బారిన పడకుండా ఉండటానికి సురక్షిత లైంగిక ప్రవర్తన, పరీక్షించిన రక్తాన్ని మాత్రమే తీసుకోవడం, వాడి పడేసే సిరంజీలు, సూదులు ఉపయోగించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరియు సమగ్ర పరీక్షా సరఫరా కేంద్రాల్లో ఉచితంగా, పూర్తి గోప్యతతో పరీక్షలు మరియు మందులు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ రామేశ్వర్, ఐసిటిసి కౌన్సిలర్ రత్నాకర్, రవేందర్, ఔట్రీస్ వర్కర్లు లలిత,అనిత కవిత దీపిక రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు... ప్రజాస్వామ్యానికి పునాది

ఎన్నికల సంఘం...
పారదర్శకంగా వ్యవహరించాలి
జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం..
కాంగ్రెస్, అఖిలపక్షం భారీ నిరసన
జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్



మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 7(సింగిడి): సర్ ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలను నిరసిస్తూ ఏఐసీసీ, ఇండియా కూటమి పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో జిల్లా కలెక్టరేట్ వద్ద మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసనలో భాగంగా ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం లోకల్ బాడీస్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కూటమి నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి సత్యం సీపీఐ మాస్ లైన్ సదానందం, టీజేఎస్ నాయకులు లక్ష్మారెడ్డి సమాజ్ వాది పార్టీ నాయకులు రవి కుమార్ మల్కాజ్గిరి నియోజకవర్గం ఇంచార్జ్ రామ కాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. "సర్ ప్రక్రియ పేరుతో ఒక్క అర్హుడి ఓటు హక్కును కూడా తొలగించేందుకు కాంగ్రెస్ పార్టీ అనుమతించదు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించడం, అనర్హుల పేర్లను చేర్చడం వంటి అవకతవకలకు తావులేకుండా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలి. సర్ ప్రక్రియలో జరిగిన ప్రతి అవకతవకను వెలుగులోకి తీసుకువచ్చి, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుంది. ఓటర్ల హక్కులను కాపాడేందుకు అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపడతాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యులు,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు,యూత్ కాంగ్రెస్,ఓబీసీ సెల్,మైనారిటీ సెల్, ఎస్సీ సెల్, మహిళా కాంగ్రెస్, అఖిలపక్ష నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులకు పాల్పడితే కఠినచర్యలు తప్పవు
టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7(సింగిడి): విధి నిర్వహణలో ఉన్న టీజీఎస్ ఆర్టీసీ సిబ్బందిపై అకారణంగా దాడులకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి హెచ్చరించారు. టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలోనిగెలాక్సీ బస్ స్టాప్ వద్ద బర్మత్‌పురా డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టిజి 08జెడ్ 0135)డ్రైవర్ ఎండీ. ఆజమ్, కండక్టర్ పి. లక్ష్మయ్యలపై జీషాన్ అనే వ్యక్తి అకారణంగా దాడికి పాల్పడ్డాడు. నిందితుడు తన మారుతీ ఎక్స్ ఎల్ 6 కారుతో (టీఎస్ 13 ఈ ఎస్ 0747) అడ్డుగా వచ్చి డ్రైవర్, కండక్టర్లపై అసభ్యపదజాలంతో దూషిస్తూ భౌతిక దాడికి దిగాడు. ఈక్రమంలో డ్రైవర్‌కు తల భాగంలో తీవ్ర గాయమయ్యింది. అంతేకాకుండా టికెట్ జారీ చేసే యంత్రాన్ని(టి మ్) ధ్వంసం చేసి బస్సులోని మహిళా ప్రయాణికులతో కూడా అసభ్యంగా ప్రవర్తించాడు. డ్రైవర్ ఎండీ. ఆజమ్ ఇచ్చిన ఫిర్యాదుతో టోలిచౌకి పోలీసులు నిందితుడు జీషాన్ పై బి ఎన్ ఎస్ చట్టంలోని 121(2), 126(2), 352, 351(2), 324(4), 79 సెక్షన్లతో పాటు ప్రజా ఆస్తుల ధ్వంసం నిరోధక చట్టం (పి డి పి పి యాక్ట్) సెక్షన్ 3 కింద కేసు (ని ఆర్ నెంబర్ 465/2026)నమోదు చేశారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని మంగళవారం కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనపై టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రజలకు నిరంతరం సేవలందించే ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడటం తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించే వారిని, సంస్థ ఆస్తులకు నష్టం కలిగించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు

షాపూర్‌నగర్‌లో పట్టభద్రులకు అవగాహన కల్పించిన కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7(సింగిడి): హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో పట్టభద్రులకు ఓటరు నమోదు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావడానికి అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలు, దరఖాస్తు విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని కూన శ్రీశైలం గౌడ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గెలుపు కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. నవంబర్ 6వ తేదీ ఓటరు నమోదు చివరి తేదీగా పేర్కొంటూ, అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, స్థానిక పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 7(సింగిడి): జిల్లా సురక్ష ప్రతినిధి: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లాలోని ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, షార్ట్ ఫిల్మ్‌లు తీసేవారి కోసం ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ విభాగాల్లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ తెలిపారు. ఈ పోటీల్లో పోలీసుల విధులు, ప్రజలకు అందిస్తున్న సేవలకు సంబంధించిన అంశాలపై 2025 అక్టోబర్ నెల నుంచి 2026 అక్టోబర్ నెల వరకు తీసిన 3 ఫోటోలు, అలాగే 3 నిమిషాల నిడివి మించని షార్ట్ ఫిల్మ్‌లను ఈ నెల 22వ తేదీలోపు పోటీలకు పంపించాల్సి ఉంటుంది. జిల్లా స్థాయిలో అందిన ఎంట్రీల నుంచి ఉత్తమ మూడు షార్ట్ ఫిల్మ్‌లు, మూడు ఫోటోలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన వారికి మెరిట్ సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సంగారెడ్డి జిల్లాలోని ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, షార్ట్ ఫిల్మ్‌లు తీసేవారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖకు సంబంధించిన కార్యక్రమాలు, పోలీసుల సేవలు, విధి నిర్వహణ వంటి అంశాలను ప్రతిబింబించే మంచి ఫోటోలు, షార్ట్ ఫిల్మ్‌లను పోటీలకు పంపించాలన్నారు. షార్ట్ ఫిల్మ్, 10 ఐ 8 అంగుళాల పరిమాణంలో 3 ఫోటోలను హార్డ్ కాపీలతో పాటు సాఫ్ట్ కాపీ రూపంలో పెన్ డ్రైవ్‌లో పొందుపరిచి, ఈ నెల 22వ తేదీలోపు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ పి.ఆర్.ఓ. సెక్షన్‌లో అందజేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

తొలి తరం స్వాతంత్ర యోధుడు... రేనాటి గెరిల్లా ధీరుడు

వలస పాలనకు... వ్యతిరేకంగా గళ మెత్తిన తొలి వీరుడు వడ్డే ఓబన్న
జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్



జవహర్ నగర్, అక్టోబర్ 7 (సింగిడి): తొలి తరం స్వాతంత్ర సమర యోధుడు రేనాటి గెరిల్లా ధీరుడు వలస పాలనకు వ్యతిరేకంగా గలమెత్తిన తొలి వీరుడు వడ్డే ఓబన్నేనని జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ డివిజన్ చెన్నాపురంలో వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ వర్ధంతి కార్యక్రమానికి పార్టీ శ్రేణులతో మంగళవారం హాజరయ్యారు. అనంతరం ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి వందనం సమర్పించిన అనంతరం మాట్లాడుతూ, తొలి తరం స్వాతంత్ర సమరయోధుడు రేనాయోధుడు వడ్డే ఓబన్నయే అని ఓబన్న 1807 జనవరి 11 వ సంవత్సరంలో జన్మించారని అతను భారత స్వాతంత్ర సమరయోధుడు సైనిక కమాండరని ఈయన 1846లో మద్రాస్ ప్రెసిడెన్సీ స్వాధీన జిల్లాలలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన సాయిద తిరుగుబాటులో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నాయకత్వంలో సర్వ సైన్యాధ్యక్షుడుగా పని చేశారని తెలిపారు. ఓబన్న వడ్డె రాజు సామాజిక వర్గానికి చెందిన వారని తెలుగు ప్రాంతం నుండి వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తొలి తరం నాయకులలో ఒకరిగా గుర్తింపు పొందారన్నారు. ఓబన్న తండ్రి సుబ్బయ్య ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కుటుంబం పాలించిన గ్రామాలలో గ్రామ రక్షకుడుగా పనిచేశారని ఓబన్న కుటుంబం తరతరాలుగా నరసింహారెడ్డి కుటుంబానికి విధేయులై ఉన్నారని ఈ విధేయతతోనే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తిరుగుబాటుకు కమాండర్ ఇన్ చీఫ్ గా పనిచేశాని గర్వంగా చెప్పేవాడని తెలిపారు. ఈ ధీరుడు అక్టోబర్ 6, 1846 సంవత్సరంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వీర మరణం పొందిన ధీరుడు అని తెలిపారు. ఓబన్న వర్ధంతిని జవహర్ నగర్ డివిజన్ పరిధిలోని చెన్నాపురంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని ఆ మహానుభావుని వీర త్యాగానికి గుర్తుగా జవహర్ నగర్ యువత ఓబన్న ఆశయాలకు అనుగుణంగా ఓబన్న అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. వడ్డే ఓబన్న యువతకు స్ఫూర్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్, నాయకులు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు, గజ్వేల్ శంకర్, వీర్ల బుజ్జి, విజయరాయి, మల్లేశం, రాము, రాజు యాదవ్, బిట్టు నాయకులు చెన్నాపురం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రీల్స్ చేయండి... లక్ష పట్టుకోండి

- రీల్స్ ప్రియులకు సిద్దిపేట జిల్లా పదేళ్ళ పండుగ వేళ లక్ష కొట్టే ఛాన్స్
- పదేళ్ల జిల్లా పండుగన సోషల్ మీడియా కాంటెస్ట్
- మొదటి బహుమతి లక్ష రూపాయలు
  రెండవ బహుమతి 50వేలు..
  ముడవ బహుమతి 25వేలు
- మీడియా సమావేశం నిర్వహించిన సోషల్ మీడియా కమిటీ



సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 7(సింగిడి): సిద్దిపేట జిల్లా 10 ఏళ్ల పండుగలో భాగంగా సోషల్ మీడియా వేదికగా పలు రకాల వీడియోలు, షాట్స్ రీల్స్ పోటీలు నిర్వహించ తలపెట్టామని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సిద్దిపేట జిల్లా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మూడు రోజులపాటు వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగాసోషల్ మీడియా వేదికగా సిద్దిపేట జిల్లా ఏర్పాటు, జిల్లా అభివృద్ధిపై వీడియోలు చేసిన వారికి పోటీలు నిర్వహిస్తున్నమన్నారు. ఇండివిజల్ అకౌంటు ద్వారా వీడియోలు చేసే వారికి, అలాగే సోషల్ మీడియా పేజెస్, యూట్యూబ్ ఛానల్స్, ఇన్ఫ్లుయెన్సర్స్ చేసే వీడియోలు అనే రెండు విభాగాలలో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలలో పాల్గొనాలనుకునేవారు ఈనెల 11 లోగా వీడియో తయారుచేసి ఏంఅఎఅజూమ్ఫ్ 10,వ్తీ-ఓష్ణుతీఅంష్ణ అకౌంట్లకు ట్యాగ్ చేయాలన్నారు. అంతేకాకుండా siddipetAt10, 10yearsofsiddipet DIstrict కూడా ట్యాగ్ చేయాలని కోరారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి రెండు విభాగాలలో మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, రెండవ బహుమతిగా 50వేల రూపాయలు, మూడో బహుమతిగా 25వేల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిదంగా బెస్ట్ ఫోటో మరియు వీడియో జర్నలిస్ట్ లకు కుడా బహుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు.. పోటీలలో విజేతలను నిర్ణయించేందుకు న్యాయ నిర్ణీతల కమిటీని ఏర్పాటు చేశామన్నారు.

సెలక్షన్ కమిటీ నియామకం

సెలక్షన్ కమిటి సభ్యులు గా ప్రముఖ కార్టునిస్ట్ నెల్లుట్ల రమణ రావు, రంగదాంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆకుల శ్రీనివాస్ రెడ్డిలు రిల్స్ సోషల్ మీడియా ను గమనిస్తూ విజేతలుగా నిర్ణయించేందుకు న్యాయ నిర్ణయేతరుల కమిటీ నియమించారు. ఈ కమిటీలో ప్రముఖ కార్టూనిస్టు నెల్లుట్ల రమణారావు, పత్రికా సంపాదకులు రంగదాంపల్లి శ్రీనివాస్ గౌడ్, యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు ఆకుల శ్రీనివాసరెడ్డి లు సభ్యులుగా ఉంటారని తెలిపారు. సిద్దిపేట జిల్లాకు చెందిన వారెవరైనా ఈ పోటీలలో పాల్గొనవచ్చునని. సిద్దిపేట జిల్లా ఏర్పడిన తర్వాత ఏర్పడక ముందు విషయాలను వీడియోలో పొందుపరచి వీడియో చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఈ పోటీలలో పాల్గొని సిద్దిపేట జిల్లా పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చేలా వీడియోలు తయారు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆంజనేయులు, తిరుపతి, శేఖర్ గౌడ్, రామరాజు రెబల్ రమేష్, కమల్ యాదవ్, చింటూ, సోహెల్, బత్తుల ఆకాష్, రాజేశేఖర్ రెడ్డి, భాను, ఆనంద్, సాయి రెడ్డి, లక్కీ ప్రభాకర్, వంశీ తదితరులు ఉన్నారు

రైతుల పక్షపాతి శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7(సింగిడి): వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మార్కెట్ అభివృద్ధి కొరకై రూపాయలు 2. 62. (రెండు కోట్ల అరవై రెండు లక్షలు)ప్రభుత్వం ద్వారా మంజూరు చేపించి అధికారిక ఉత్తర్వులు వెలువడినందున కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేయడం జరిగింది. రైతుల సంక్షేమం కోసం వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలనే మంచి ఉద్దేశంతో కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మార్కెట్ కమిటీకి పూర్తిగా సహకరిస్తున్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాలకవర్గం తరపున మరియు రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సీ వైస్ చైర్మన్ మల్లేశం, డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తారా ప్రభుత్వ కళాశాల లో యాంటీ ర్యాగింగ్ అవగాహన





సంగారెడ్డి బ్యూరో , అక్టోబర్ 7(సింగిడి): సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో 1ర్ ఇయర్ విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కల్పించేందుకు యాంటీ ర్యాగింగ్ ఓరియంటేషన్ మరియు పోస్టర్ తయారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, ర్యాగింగ్‌ను నివారించాల్సిన అవసరం, కళాశాలలో అమలులో ఉన్న యాంటీ ర్యాగింగ్ నిబంధనలు, విద్యార్థుల బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సుచిత్ర సింగ్ మాట్లాడుతూ, విద్యార్థులు ర్యాగింగ్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని, తోటి విద్యార్థులను గౌరవిస్తూ స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించాలని సూచించారు. కళాశాలను ర్యాగింగ్ రహిత విద్యాసంస్థగా తీర్చిదిద్దడంలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు. యాంటీ ర్యాగింగ్ మరియు డిసిప్లిన్ కమిటీ కన్వీనర్ డా. అశ్విని మాట్లాడుతూ, ర్యాగింగ్ ఒక తీవ్రమైన నేరమని, ర్యాగింగ్‌కు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు సంబంధించిన ఏదైనా ఘటనను గమనించినా లేదా ఎదుర్కొన్నా వెంటనే కళాశాల యాజమాన్యానికి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాంటీ ర్యాగింగ్ మరియు డిసిప్లిన్ కమిటీ సభ్యులు డా. మిథున్, డా. వినోద్, డా. సోలమన్, డా. వీరేందర్, డా. రవీందర్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన పోస్టర్లను తయారు చేయడానికి అవసరమైన సూచనలు అందించారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా సందేశాన్ని అందించే విధంగా వివిధ అవగాహన పోస్టర్లను రూపొందించేందుకు ప్రోత్సహించారు.

ఉత్తమ పోస్టర్లను ఎంపిక చేసి, వాటిని రూపొందించిన విద్యార్థులకు 9వ తేదీన సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడం, కళాశాలలో సురక్షితమైన, స్నేహపూర్వక మరియు క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణాన్ని నెలకొల్పడం ఈ కార్య

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి వాకిటి

250 కోట్ల నిధులతో శరవేగంగా జరుగుతున్న పనులు.. అభివృద్ధిలో దూసుకుపోతున్న మక్తల్





నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 7, (సింగిడి): మక్తల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పెట్టుకున్నారు మంత్రి వాకిటి శ్రీహరి. ఇందులో భాగంగా మక్తల్‌లో 250 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. శరవేగంగా కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులో ఉండేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు .మక్తల్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, రహదారులు, సాగునీరు, విద్యుత్ తదితర రంగాల్లో అభివృద్ధి పనులను వేగంగా చేపడుతున్నామని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి, ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.



డైనింగ్ టేబుళ్లే రీడింగ్ టేబుళ్లాయే..!?

తదేకంగా చూసిన జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 7 (సింగిడి): మక్తల్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థుల అధ్యయన పరిస్థితులు, సౌకర్యాల తీరును తెలిపే ఆసక్తికరమైన దృశ్యం బుధవారం నాడు వెలుగుచూసింది. సాధారణ విద్యా సంబంధిత తనిఖీల్లో భాగంగా పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సిహెచ్. ప్రియాంక విద్యార్థుల పరీక్షల నిర్వహణను నిశితంగా పరిశీలించారు. పాఠశాలలో 5, 6వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రస్తుతం ఎస్ ఎ-1 పరీక్షలు రాస్తున్నారు. అయితే, తరగతి గదుల్లో స్థలాభావం లేదా ప్రత్యేక బెంచీల కొరత కారణంగా, భోజన శాల (డైనింగ్ హాల్) లోని స్టీలు డైనింగ్ టేబుళ్లపైనే విద్యార్థులు తమ సమాధాన పత్రాలను ఉంచి శ్రద్ధగా పరీక్షలు రాస్తున్నారు. డైనింగ్ టేబుళ్లే వారికి రీడింగ్ , ఎగ్జామ్ టేబుళ్లుగా మారిపోయిన ఈ దృశ్యాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్. ప్రియాంక తదేకంగా వీక్షించారు. ప్రత్యేకంగా, ఒక టేబుల్ పై విద్యార్థి పరీక్ష రాస్తుండగా పక్కనే భోజనం చేసే స్టీలు గిన్నెను బోర్లించి ఉంచడం అక్కడి పరిస్థితులకు ప్రతీకగా నిలిచింది. డైనింగ్ హాల్ గోడపై ఉన్న 'కామన్ డైట్ మెనూ' చార్ట్ కింద విద్యార్థులు పరీక్ష రాయడంలో నిమగ్నమై ఉండగా, కలెక్టర్ వారి వద్దే నిలబడి వారి హావభావాలను, పరీక్ష తీరును గమనించారు.
పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, ఫర్నిచర్ మెరుగుపరచడంపై ఈ పరిశీలన ద్వారా తగిన చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

ఉపాధ్యాయులు సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి

ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా ఆన్లైన్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

విద్యార్థుల కెరీర్ కు ఉపయోగపడేలా బోధించాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల బ్యూరో అక్టోబర్ 7 (సింగిడి) మారుతున్న కాలానుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధన నైపుణ్యాలను మెరుగు పరచుకుంటూ, సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లా విద్యాశాఖ జ్ఞాన దీప్తి కార్యక్రమం ఆధ్వర్యంలో బుధవారం గోనుపాడు గ్రామం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గణిత ఉపాధ్యాయులకు డిజిటల్ లర్నింగ్ పై వారం రోజులుగా నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. గణితం, సైన్స్ సబ్జెక్టులకు ఎంతో ప్రాధాన్యత ఉన్నందున సృజనాత్మకతతో సాంకేతికతను వినియోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న ఉద్యోగాలు, వృత్తులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకునేలా ఏఐ వంటి సాంకేతికతను కూడా వినియోగించి బోధించేందుకు కృషి చేయాలన్నారు. ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, ఎఫ్ ఎల్ఎన్ఏ ఎక్స్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐఐటి, నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షలను రాసే విద్యార్థులు కూడా ఆన్లైన్ తరగతులను సద్వినియోగం చేసు కొని ప్రతిభ చాటుతున్నారని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులందరూ ప్రతిభ చాటేలా బోధించాలని వంద శాతం ఫలితాలు రావాలని ఆదేశించారు. ముఖ్యమైన పాఠ్యాంశాలు, పాత ప్రశ్నపత్రాలను క్షుణ్ణంగా సాధన చేసేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. గట్టు, కేటీ దొడ్డి వంటి వెనుకబడిన మండలాల్లోనూ ఇటీవలి కాలంలో విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారని, ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచిం చారు.ఉపాధ్యాయులు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ పాఠశాలలలో అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి , శిక్షకులు నరేష్, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.



వైద్య ఆరోగ్య శాఖలో 49 పోస్టులు

అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల ప్రతినిధి అక్టోబర్ 07 (సింగిడి)



జోగులాంబ గద్వాల జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 49 పోస్టులను కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.మొత్తం 49 పోస్టుల్లో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) కింద 36 పోస్టులు, ఆయుష్ విభాగంలో 8 పోస్టులు, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం (ఎన్ టి ఈ పి) కింద 5 పోస్టులు ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు.అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా అధికారిక వెబ్‌సైట్ గద్వాల డాట్ తెలంగాణ డాట్ జి ఓ వి డాట్ ఇన్ నుంచి దరఖాస్తు ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 8 నుంచి అక్టోబర్ 13, 2026 సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని తెలిపారు. పోస్టుల వారీగా ఖాళీలు, విద్యార్హతలు, వయోపరిమితి, జీతభత్యాలు, ఎంపిక విధానం, దరఖాస్తు సమర్పించే విధానం తదితర పూర్తి వివరాలను జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పోషకాహారంతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం

సంత బజార్ సెంటర్‌లో ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు

గద్వాల ప్రతినిధి అక్టోబర్ 7 (సింగిడి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా సంత బజార్ సెంటర్‌లో బుధవారం రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం వైద్య బృందం ఆధ్వర్యంలో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పిల్లల ఎత్తు, బరువును కొలిచి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. చిన్నారుల్లో పోషకాహార లోపాలను గుర్తించి, వారికి అవసర మైన సూచనలు అందించారు. పిల్లలకు ప్రతిరోజూ పౌష్టికాహారం అందించాలని, పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పప్పు ధాన్యాలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని (ఆర్ బి ఎస్ కే) బృందం సూచించింది.గర్భిణులు, బాలింతలు కూడా తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్యం అందించడమే ఆర్ బి ఎస్ కే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే డాక్టర్ అమూల్య, ఏఎన్ఎం పద్మ, ఫార్మసిస్ట్ మస్తాన్, సంత బజార్ సెంటర్ విమలాదేవి, బల్జిపేట సెంటర్ ఈశ్వరమ్మతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

సహకార రంగ కార్యకలాపాలను బలోపేతం చేయాలి

గొర్రెల పెంపకం, పెట్రోల్ బంక్, గానుగ నూనె కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

నాగర్‌కర్నూల్ అక్టోబర్ 7 (సింగిడి) జిల్లాలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసి రైతులకు మెరుగైన ప్రయోజనాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రం సమీపంలోని PACS ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గొర్రెల పెంపకం యూనిట్, వనపట్ల శివారులో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్, తెలకపల్లి మండలం చిన్నముద్దునూరులోని గానుగ నూనె ఉత్పత్తి, విక్రయ కేంద్రాలను ఆయన పరిశీలించారు.గొర్రెల పెంపకం యూనిట్‌లో గొర్రెల ఆరోగ్యం, వయస్సు, దాణా, సంరక్షణ, బరువు పెరుగుదల, వ్యాధుల నివారణ తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



ప్రస్తుతం 5–6 నెలల వయస్సున్న గొర్రె పిల్లలు ఉన్నాయని, మరో 1–2 నెలల్లో 28–30 కిలోల బరువుకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు వివరించారు. నాణ్యమైన దాణా అందిస్తూ, పశువైద్యుల సమన్వయంతో సకాలంలో టీకాలు వేయించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం వనపట్ల శివారులో



నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ పనులను పరిశీలించిన కలెక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.చిన్నముద్దునూరులో గానుగ నూనె తయారీ కేంద్రాన్ని పరిశీలించిన ఆయన ఉత్పత్తి ప్రక్రియ, నాణ్యత, మార్కెటింగ్, విక్రయాల వివరాలను తెలుసుకున్నారు.



నాణ్యతను కొనసాగిస్తూ మార్కెటింగ్ విస్తరించాలని సూచించారు. ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు సమర్థవంతమైన విధానాలు అమలు చేసి సహకార సంఘాలతో పాటు రైతులకు అధిక ప్రయోజనాలు కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు





విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం..

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: డీఈఓ రమేష్ కుమార్

నాగర్‌కర్నూల్ అక్టోబర్ 7 (సింగిడి) పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ సూచించారు. బుధవారం నాగర్‌కర్నూల్, తాడూరు, తిమ్మాజీపేట, బిజినపల్లి మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, విద్యాబోధన, పాఠశాల నిర్వహణ, విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన సహాయక బోధన అందించాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు తల్లిదండ్రులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. పాఠశాలల్లో జరుగుతున్న ఎస్ఏ-1 పరీక్షల నిర్వహణను పరిశీలించిన డీఈఓ.. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. తిమ్మాజీపేట ఉన్నత పాఠశాల, బిజినపల్లి కేజీబీవీలో 9వ తరగతి ఎస్ఏ-1 జవాబు పత్రాల భద్రత, సేకరణ, మూల్యాంకనానికి తరలించే విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జవాబు పత్రాల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా పరిశీలించిన ఆయన.. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. డీఈఓ వెంట ఇన్‌చార్జి జీసీడీఓ నిర్మల, ఇన్‌చార్జి డీఎస్ఓ శైలజ తదితరులు ఉన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం.. 1.15 లక్షల నోటీసుల జారీ

రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సమీక్ష

నాగర్‌కర్నూల్ అక్టోబర్ 7 (సింగిడి) జిల్లాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. నోటీసుల జారీ, విచారణలు, డీఈఓ స్థాయి పరిశీలన, కేసుల పరిష్కారానికి సంబంధించిన తాజా వివరాలను వెల్లడించారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1,15,824 నోటీసులు రూపొందించి, అన్నింటినీ పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 1,15,494 విచారణలు పూర్తయ్యాయని, 323 కేసుల్లో విచారణ గడువు ముగిసిందని, మరో 7 కేసుల రీషెడ్యూల్ గడువు ముగిసిందని వివరించారు.డీఈఓ స్థాయిలో 1,036 కేసులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 123 కేసులు ఐదు రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 6,904 కేసులు వెరిఫై చేయగా, మరో 5 కేసులు వెరిఫై చేయాల్సి ఉందన్నారు.కేటగిరీల వారీగా పరిశీలిస్తే 509 కేసులు తుది పరిష్కారానికి అనర్హమైనవిగా గుర్తించగా, 1,06,793 కేసులు విచారణ అనంతరం ఫైనల్‌కు పార్క్ చేసినట్లు తెలిపారు. మరో 3,862 కేసులను విచారణ లేకుండానే ఫైనల్‌కు పార్క్ చేసినట్లు వెల్లడించారు. ఇతర



అంశాలకు సంబంధించి ఫైనల్ కోసం పార్క్ చేసిన ఓట్లు 5,02,767గా ఉన్నాయని తెలిపారు.నియోజకవర్గాల వారీగా నాగర్‌కర్నూల్‌లో 43,569, అచ్చంపేటలో 39,594, కొల్లాపూర్‌లో 32,687 నోటీసులు నమోదైనట్లు కలెక్టర్ వివరించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఏవైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బుధవారం సాయంత్రం 4 గంటల వరకు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, ఎన్నికల డీటీ కల్పన, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండీ హబీబ్, ఎండీ హుస్సేన్, బాలకృష్ణ, హరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

కల్వకుర్తి అక్టోబర్ 7 (సింగిడి) ఊర్కొండ మండలంలోని జకినాల పల్లి, నర్సంపల్లి, గుండ్ల గుంటపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులకు జడ్పర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన పరిపాలన, ప్రభుత్వ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నూతన గ్రామపంచాయతీ భవనాలు నిర్మాణం పూర్తయితే ప్రజలకు అవసరమైన సేవలు ఒకే చోట సౌకర్యవంతంగా అందడంతో పాటు పంచాయతీ సిబ్బందికి కూడా మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.జడ్పర్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పిస్తూ అభివృద్ధి పనులను కొనసాగిస్తామని తెలిపారు.పంచాయతీ భవనాల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్దిష్ట సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ పర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి,ఆలయ కమిటీ అర్చకులు దత్తశర్మ, స్థానిక సర్పంచులు రమేష్ నాయక్, ఉప సర్పంచ్ కొండల్,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఉమెన్ కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన... పోలీస్ కమిషనర్ సాయిచైతన్య

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 7(సింగిడి) : నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలు, ముఖ్యంగా విద్యార్థినులు అప్రమత్తంగా ఉండేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యతిథిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పాల్గొని విద్యార్థినులకు సైబర్ నేరాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా రోజురోజుకూ కొత్త రూపాల్లో జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా అనేక మోసాలను నివారించవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ప్రజల అత్యాశ,





భయం, అత్యవసర పరిస్థితులు, ఉద్యోగాల అవసరం వంటి అంశాలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. ప్రధానంగా ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్, సోషల్ మీడియా ఫేక్ ప్రొఫైల్ ఫ్రాడ్, డేటింగ్ ఫ్రాడ్, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఆన్‌లైన్ షాపింగ్ ఫ్రాడ్ తదితర సైబర్ మోసాల తీరును విద్యార్థినులకు వివరించారు. ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ విషయంలో అధిక లాభాలు వస్తాయని నమ్మించి నకిలీ యాప్‌లు, వాట్సాప్/టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా పెట్టుబడులు పెట్టించి భారీ మొత్తంలో డబ్బులు దోచుకుంటున్నారని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపించే పెట్టుబడి లింకులు, యాప్‌లను నమ్మవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ లో పోలీస్, సిబిఐ, కస్టమ్స్ తదితర ప్రభుత్వ సంస్థల అధికారులుగా నకిలీ వీడియో కాల్స్ చేసి కేసుల్లో ఇరుక్కున్నారని భయపెట్టి డబ్బులు బదిలీ చేయించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు, సురక్షితమైన డిజిటల్ వినియోగం, వ్యక్తిగత సమాచార రక్షణ, ఆన్‌లైన్ లావాదేవీలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ సంబంధించినటువంటి వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ యాదవ్ కాకతీయ, ఇన్స్టిట్యూట్స్ డైరెక్టర్ రజనీ కాంత్, నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిఐ శ్రీముఖి, పాష, మాక్లూర్ ఎస్సై అనిల్ రెడ్డి, విద్యార్థినిలు పాల్గొన్నారు.



కేటీ దొడ్డి మండలంలో వివి-జి ర్యాం జి పనుల పరిశీలన

గద్వాల బ్యూరో అక్టోబర్ 7 (సింగిడి) జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం లోని వెంటపురం, పాతపాలెం గ్రామాల్లో వి బి – జి ర్యాం జీ పథకం కింద చేపట్టిన ఫార్మ్ పాండ్ పనులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ.బి.నర్సింగ్ రావు పరిశీలించారు.ఈ సందర్భం గా ఆయా గ్రామాల్లో చేపట్టిన ఫార్మ్ పాండ్ పను ల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పనుల నాణ్యత, పనుల అమలు తీరు మరియు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పనులు జరుగుతున్న తీరును తనిఖీ చేశారు. ఉపాధి హామీ కింద చేపడుతున్న పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసి, గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు మరియు వ్యవసాయానికి ఉపయోగకరంగా ఉండేలా పనులను చేపట్టాలని సూచించారు. అలాగే పనుల రికార్డు లు, కొలతలు మరియు సంబంధిత వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ పనులను పారదర్శకంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

సైబర్ మోసాలపై అప్రమత్తతే రక్షణ కవచం

- అనుమానాస్పద లింకులు తెరవొద్దు
- మోసానికి గురైతే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలి
- సీపీ గౌష్ ఆలం



కరీంనగర్, అక్టోబర్ 7(సింగిడి): సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండటమే వాటి నుంచి రక్షణకు మార్గమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. తెలంగాణ సైబర్ భద్రతా విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన 'భద్రత కోసం ఆగండి.. ఆలోచించండి. సరిచూసుకోండి' అవగాహన పోస్టర్‌ను బుధవారం ఆస్ట్రా కన్వెన్షన్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, నకిలీ బిల్లులు, కొనుగోలు ఆర్డర్లతో వ్యాపారులను మోసం చేసే ప్రయత్నాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి నుంచే పని చేస్తూ అధిక ఆదాయం పొందవచ్చంటూ వచ్చే అనుమానాస్పద ఉద్యోగ అవకాశాలను నమ్మవద్దని, ముందస్తు రుసుములు చెల్లించవద్దని తెలిపారు. తక్షణ రుణాల పేరుతో గుర్తుతెలియని రుణ అనువర్తనాలను ఉపయోగించవద్దని, అవి వ్యక్తిగత సమాచారం, చిత్రాలను సేకరించి వేధింపులకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. బ్యాంకు అధికారులు, పోలీసులమని బెదిరిస్తూ వచ్చే ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఒకసారి ఉపయోగించే సంకేత సంఖ్యలు, రహస్య సంకేతాలు, వ్యక్తిగత వివరాలను ఇతరులకు వెల్లడించరాదన్నారు. ఆన్‌లైన్ కొనుగోళ్లలో భారీ రాయితీల పేరుతో వచ్చే నకిలీ వెబ్‌సైట్‌లను నమ్మి ముందస్తు చెల్లింపులు చేయవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులను తెరవకుండా, ఏదైనా సందేహం ఉంటే సంబంధిత సంస్థల అధికారిక మార్గాల ద్వారా మాత్రమే ధృవీకరించుకోవాలని కోరారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ నేరాల సహాయవాణి 1930కు ఫోన్ చేయాలని లేదా అధికారిక వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సీపీ సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ ఏసీపీ వెంకటస్వామి, పట్టణ పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, సైబర్ విభాగం ఎస్ఐ అనూష, పోలీస్ సిబ్బంది, ఎస్ఆర్ జూనియర్ కళాశాల జోనల్ ఇన్‌చార్జి తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో ముందుకు సాగాలి..!



- తహసీల్దార్ పడాల ప్రసాద్‌కు ప్రెస్‌క్లబ్ ఘన సత్కారం
- ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో పాత్రికేయులదే కీలక బాధ్యత

అంతర్గాం, అక్టోబర్ 7 (సింగిడి): ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకురావడంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషించాలని అంతర్గాం మండల తహసీల్దార్ పడాల ప్రసాద్ అన్నారు. అంతర్గాం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో మంగళవారం ప్రెస్ క్లబ్ (డబ్ల్యూజేఐ) ఆధ్వర్యంలో ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు పంజాల రాధాస్వామి గౌడ్ నేతృత్వంలో పలువురు పాత్రికేయులు తహసీల్దార్ పడాల ప్రసాద్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి వారికి అందాల్సిన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు సక్రమంగా చేరేలా అధికారులు నిరంతరం పనిచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. అదే సమయంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను వాస్తవ పరిస్థితులతో వెలుగులోకి తీసుకురావడంలో మీడియా బాధ్యత మరింత ముఖ్యమని పేర్కొన్నారు.

ప్రభుత్వ సేవలపై అవగాహన కల్పించాలి

రెవెన్యూ శాఖకు సంబంధించిన సేవలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉన్న పథకాలపై అవగాహన కల్పించడంలో మీడియా చురుకైన పాత్ర పోషించాలని పడాల ప్రసాద్ సూచించారు. ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని అందించడం ద్వారా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య మంచి అనుసంధానం ఏర్పడుతుందని తెలిపారు. అంతర్గాం మండలంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయంగా పనిచేస్తామని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ప్రజలకు సంబంధించిన అంశాలను బాధ్యతాయుతంగా వెలుగులోకి తీసుకురావడంతో పాటు మండల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ మల్యాల తిరుపతి, ప్రెస్ క్లబ్ సభ్యులు దాసరి విష్ణు కుమార్, పల్లికొండ మధుకర్, తగురం కరుణాకర్, పూసాల రవి, తూండ్ల శ్రీనివాస్ పటేల్, గౌడ సతీష్ కుమార్, జంగపల్లి సాగర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోటీ పరీక్షలపై అవగాహన

ప్రణాళికాబద్ధమైన ప్రిపరేషన్ ప్రారంభించండి

విశ్రాంత సహాయ ఆచార్యులు డాక్టర్ వంగల శ్రీనివాస్



జమ్మికుంట, అక్టోబర్ 7 (సింగిడి): జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత విభాగం ఆధ్వర్యం లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ అధ్యక్షతన బుధవారం పోటీ పరీక్షలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత సహాయ ఆచార్యులు డాక్టర్ వంగల శ్రీనివాస్ హాజరై ప్రసంగిస్తూ మారుతున్న కాలానికి –అనుగుణంగా ప్రణాళికాబద్ధమైన ప్రిపరేషన్ ప్రారంభించాలని విద్యార్థులు పోటీ పరీక్షలపై పూర్తి అవగాహన కల్గి ఉండటం ఎంతో అవసరం అని అన్నారు. ఏదైనా పోటీ పరీక్షకు సిద్ధమయ్యే ముందు ఆ పరీక్షకు సంబంధించిన సిలబస్ మరియు పరీక్షాసరళిని పూర్తిగా అర్థం చేసుకోని, పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి అర్థమెటిక్, రీజనింగ్ – అనేవి కీలక పాత్ర పోషిస్తాయని అందుకు ప్రణాళికాబద్ధమైన ప్రిపరేషన్ రోజుకు 6 నుండి 8 గంటల పాటు నిలకడగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓదెలు కుమార్, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ గణేష్, అకడమిక్ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఖ రాజేంద్రం, గణిత శాస్త్రం అధ్యాపకులు లోఖండే రవీందర్, అధ్యాపకులు డాక్టర్ శ్యామల, డాక్టర్ మాధవి, ఉమాకిరణ్, కిరణ్ కుమార్, డాక్టర్ రవి, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రాజ్ కుమార్, మమతా,డాక్టర సుష్మా , డాక్టర్ రవి ప్రకాష్, డాక్టర్ స్వప్న, ప్రశాంత్,అరుణ్ రాజ్, శ్రీకాంత్, విద్యార్థుల వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు మహిళా సంఘానికి నూతన కమిటీ

అధ్యక్షురాలిగా తోట స్వప్న రవీందర్ ఎన్నిక



జమ్మికుంట, అక్టోబర్ 7 (సింగిడి): జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం లో మున్నూరు కాపు మహిళా సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా తోట స్వప్న రవీందర్, కార్యదర్శిగా పొనగంటి విజయ, కోశాధికారిగా పొనగంటి స్వప్న ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షురాలిగా పొనగంటి వాసవి, సహాయ కార్యదర్శిగా పొనగంటి ఉమాదేవి ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు పొనగంటి రాము, పొనగంటి విష్ణు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు తోట స్వప్న రవీందర్ మాట్లాడుతూ.. మున్నూరు కాపు మహిళా సంఘానికి లి'జై దుర్గా భవాని'లిగా నామకరణం చేసినట్లు తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన మున్నూరు కాపు మహిళలు, కులబాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ఏఈకి వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్ ఫెరోజ్..

త్వరలో సమస్య పరిష్కరిస్తామని హామీ



జమ్మికుంట, అక్టోబర్ 7 (సింగిడి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్ ఫెరోజ్ పట్టణ విద్యుత్ శాఖ ఏఈకి వినతిపత్రం అందజేశారు. వార్డులోని పలు వీధుల్లో విద్యుత్ స్తంభాలు పాతబడి వంగిపోయి ఉండటంతో పాటు సింగిల్ లైన్ వైర్లు సైతం శిథిలావస్థకు చేరి వేలాడుతున్నాయని తెలిపారు. వర్షాలు, ఈదురుగాలుల సమయంలో వైర్లు తెగిపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, తరచూ లో–వోల్టేజ్ (హాఫ్ కరెంట్) సమస్య తలెత్తడంతో ఇళ్లలోని విద్యుత్ పరికరాలు దెబ్బతింటున్నాయని ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాత విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు, పాత లైన్ల స్థానంలో కొత్త విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని కోరారు. కౌన్సిలర్ ఫెరోజ్ వినతిపై విద్యుత్ శాఖ ఏఈ సానుకూలంగా స్పందించి, సమస్యను పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఫిరోజ్ పేర్కొన్నారు.

ఆపదలో అండగా నిలవడమే నిజమైన ఉద్యోగ ఐక్యత

సదానందం కుటుంబానికి ఉద్యోగ సంఘాల తరఫున రూ.3.65 లక్షల ఆర్థిక సహాయం

కరీంనగర్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్‌గౌడ్



కరీంనగర్, అక్టోబర్ 7(సింగిడి): ఆపదలో ఉన్న ఉద్యోగి కుటుంబానికి అండగా నిలవడమే నిజమైన మానవత్వానికి, ఉద్యోగ ఐక్యతకు నిదర్శనమని కరీంనగర్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్‌గౌడ్ అన్నారు. జిల్లా కలెక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న సదానందం భార్య నీరజాక్షి ఇటీవల ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందడంతో, ఆమె కుటుంబానికి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సమకూర్చిన రూ. 3. 65 లక్షల ఆర్థిక సహాయాన్ని బుధవారం తిమ్మాపూర్‌లోని వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు సదానందం కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతి తెలిపారు. నీరజాక్షి చికిత్స కోసం కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అప్పులు చేసి వైద్యం అందించినప్పటికీ ఆమెను కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నీరజాక్షి ప్రమాదానికి గురైన విషయం తెలియగానే ఉద్యోగ సంఘాల నాయకులు స్పందించి సహాయం కోసం పిలుపునివ్వగా, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, అధికారులు తమ వంతు సహకారం అందించారని తెలిపారు. చిన్న ఉద్యోగి నుంచి అధికారి వరకు స్పందించి రూ. 3. 65 లక్షలు సమకూర్చడం ఉద్యోగుల మానవతా దృక్పథానికి నిదర్శనమన్నారు. ఉద్యోగి అంటే కేవలం ఒక వ్యక్తి కాదని, ఒక కుటుంబ సభ్యుడని, ఆ కుటుంబానికి ఆపద వచ్చినప్పుడు అండగా నిలవడమే నిజమైన ఉద్యోగ ఐక్యత అని దారం శ్రీనివాస్‌రెడ్డి, మడిపల్లి కాళీచరణ్‌గౌడ్ పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఉద్యోగ కుటుంబాల్లో ఎవరికైనా ఆపద ఎదురైతే తమకు సాధ్యమైనంత మేరకు సహాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో సంఘం జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎడ్ల అరవిందర్‌రెడ్డి, రెవెన్యూ సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, రాష్ట్ర నాయకుడు సర్దార్ హర్మేందర్‌సింగ్, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్‌భరద్వాజ్, డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు వారిస్ సవాబ్, నాయకులు మంజీత్‌సింగ్, అనంత్‌రెడ్డి, అన్వర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులు సమాజానికి మార్గదర్శకులు

వృద్ధుల సంరక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



కరీంనగర్, అక్టోబర్7(సింగిడి): వయోవృద్ధులు తమ జీవిత అనుభవాలతో నవసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే మార్గదర్శకులని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వృద్ధాప్యం ప్రతి ఒక్కరి జీవితంలో సహజమైన దశ అని, దానిని బలహీనతగా కాకుండా గౌరవంతో చూడాలని సూచించారు. కుటుంబం, సమాజం కోసం జీవితాంతం ఎన్నో త్యాగాలు చేసిన వ–యోవృద్ధులకు గౌరవప్రదమైన జీవనం, సరైన సంరక్షణ అందించడం అందరి బాధ్యత అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వయోవృద్ధుల రక్షణ, భద్రత, సంక్షేమం కోసం అమలు చేస్తున్న చట్టాలు, పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు జిల్లాలో ప్రత్యేక వైద్య శిబిరాలు, సేవలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. వయోవృద్ధులు ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ యోగా, వ్యాయామం వంటి వాటిని దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వయోవృద్ధుల సంక్షేమానికి నిస్వార్థంగా సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సీనియర్ పౌరులను శాలువాలతో సత్కరించి పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, వృద్ధాశ్రమాల నిర్వాహకులు, సీనియర్ పౌరుల సంఘాల ప్రతినిధులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

పత్తికి గరిష్టంగా రూ.8,600 ధర

మార్కెట్ యార్డుకే పత్తిని తీసుకురావాలి..

దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు

రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న--సదానందం



జమ్మికుంట, అక్టోబర్ 7 (సింగిడి): జమ్మికుంట కాటన్ మార్కెట్ యార్డుకు బుధవారం రైతులు 32 ట్రాలీలలో 158 క్వింటాళ్ల కొత్త పత్తిని విక్రయానికి తీసుకువచ్చారు. మార్కెట్ యార్డులో నిర్వహించిన వేలం పాటలో వ్యాపారులు పాల్గొనగా పత్తికి క్వింటాల్‌కు గరిష్టంగా రూ. 8,600 ధర పలికింది. ఈ సందర్భంగా మార్కెట్ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న--సదానందం మాట్లాడుతూ రైతులు పత్తిని ఇంటి వద్ద బాగా ఎండబెట్టి, శుభ్రపరిచి నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో దళారులకు తక్కువ ధరలకు పత్తిని విక్రయించి రైతులు నష్టపోవద్దని కోరారు. ధర, తూకం తదితర అంశాల్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా మార్కెట్ అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. అనంతరం చైర్‌పర్సన్, పాలకవర్గం ఆధ్వర్యంలో కాటన్ మార్కెట్ కార్యాలయంలో అడ్తి వ్యాపారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. రైతులు నేరుగా మార్కెట్ యార్డుకు వచ్చేలా ప్రోత్సహించాలని, వారికి పోటీ ధర కల్పించాలని, వేలంలో నిర్ణయించిన ధరను తగ్గించకుండా చూడాలని సూచించారు. రైతులు సరుకును విక్రయించిన రోజే నగదు చెల్లింపులు పూర్తి చేయడంతో పాటు వెంటనే తక్‌పట్టి అందించాలని స్పష్టం చేశారు. అనివార్య కారణాలతో ఆలస్యంగా మార్కెట్‌కు చేరుకునే వాహనాలను నేరుగా విక్రయించకుండా బిడ్డింగ్ రిజిస్టర్‌లో నమోదు చేసి వేలం ద్వారా విక్రయించాలని సూచించారు.

స్వచ్ఛతే సేవతో పరిశుభ్రతకు పిలుపు

- ప్రజలకు అవగాహన కల్పించిన తపాలా సిబ్బంది
- కార్యాలయ పరిసరాల్లో ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమం



జమ్మికుంట, అక్టోబర్ 7 (సింగిడి): కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు, పెద్దపల్లి డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ వి. హనుమంతు మార్గదర్శకత్వంలో జమ్మికుంట తపాలా కార్యాలయంలో 'స్వచ్ఛతే సేవా ప్రచారం--2026' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా సిబ్బంది కార్యాలయ పరిసరాలను పరిశుభ్రం చేసి, ప్రజలకు స్వచ్ఛత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు స్వచ్ఛతను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ యు. మహేందర్, పోస్టల్ అసిస్టెంట్ జి. రవి, సునీల్, పోస్టుమ్యాన్ వినయ్, పోస్టుమెన్ భవాని, ఎం. టి. ఎస్. ద్రాక్షతో పాటు మహేశ్వర్ ప్రసాద్, అలీ, అన్వర్ పాషా, వేణుగోపాలస్వామి, ఎం. డి. బాబు, ప్రవీణ్, శ్యామల, స్వాతి, శ్రావ్య, వేణు, నవీన్, రాకేష్, వైష్ణవి, అశోక్, ప్రభాకర్, హిస్సాముద్దీన్ పోస్టల్ ఏజెంట్లు రాజన్న, మనోహర్, సరోజన, శారద, భాగ్యలక్ష్మి, సురేష్ తదితరులు పాల్గొని కార్యక్రమానికి సహకరించారు. "స్వచ్ఛతే సేవ.. పరిశుభ్రమైన సమాజమే మన లక్ష్యం" అనే సందేశంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

అట్టహాసంగా హిడెన్ కేఫ్ ప్రారంభం



జమ్మికుంట, అక్టోబర్ 7 (సింగిడి): జమ్మికుంట పట్టణంలోని 30వ వార్డులో శ్రావణ్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన హిడెన్ కేఫ్‌ను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో సొంత కాళ్లపై నిలబడి జీవించాలనే ఉద్దేశంతో శ్రావణ్ రెడ్డి కేఫ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందా రాజు, పోల్నేని వేణుగోపాల్, మంద రాజేశ్, గడ్డం దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు మానేరు విద్యార్థిని

జిల్లా స్థాయిలో బంగారు పతకం..

హనుమకొండలో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత



కరీంనగర్, అక్టోబర్7(సింగిడి): హనుమకొండలో ఈ నెల 10 నుంచి 12 వరకు జరగనున్న 70వ రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్--14 జూడో పోటీలకు కరీంనగర్ మానేరు విద్యాసంస్థల విద్యార్థిని బండారి జాహ్నవి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు చిలువేరి మహేందర్ తెలిపారు. ఇటీవల కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి జూడో పోటీల్లో జాహ్నవి 27 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి జాహ్నవిని అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికై జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాల్ సరితారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు మహేందర్, తిరుపతి, స్వామి, అఖిలాష, సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.5,400 కోట్ల విద్యుత్ భారం మోపేందుకు కుట్ర

ప్రభుత్వ తీరుపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ధ్వజం

కోదాడ, అక్టోబర్ 7(నినాదం): విద్యుత్ నియంత్రణ మండలి ద్వారా సుమారు రూ. 5,400 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై బలవంతంగా మోపేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆరోపించారు. కోదాడలోని తన నివాసంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరువు పరిస్థితుల్లో రైతులు సాగునీరు, విద్యుత్, యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని, ప్రస్తుతం పంటలను కాపాడుకునేందుకు రైతులు డీజిల్ కోసం రోజూ వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని విమర్శించారు.

అంతర్గాం ఎస్ఐకి ఆత్మీయ స్వాగతం

నూతన ఎస్ఐ టి. ఉదయ్ కిరణ్‌కు

సర్పంచ్ అంబోతు రవికుమార్ సన్మానం

శాలువా, ఏపీజే ట్రస్ట్ మెమెంటో అందజేత..

గ్రామ యువత అభినందనలు



అంతర్గాం, అక్టోబర్ 07 (సింగిడి): అంతర్గాం పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ టి. ఉదయ్ కిరణ్‌కు గ్రామంలో ఆత్మీయ స్వాగతం లభించింది. బుధవారం అంతర్గాం గ్రామ సర్పంచ్ అంబోతు రవికుమార్ ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఏపీజే ట్రస్ట్ మెమెంటోను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌తో పాటు పలువురు యువకులు ఎస్ఐ ఉదయ్ కిరణ్‌ను కలిసి అభినందనలు తెలియజేశారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా ప్రజాప్రతినిధులు, యువత, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సర్పంచ్ అంబోతు రవికుమార్ పేర్కొన్నారు. ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. నూతన ఎస్ఐ టి. ఉదయ్ కిరణ్ హయాంలో ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ కొనసాగాలని, గ్రామంలో శాంతిభద్రతలు మరింత పటిష్టంగా ఉండాలని సర్పంచ్‌తో పాటు గ్రామ యువత ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఐకు హృదయపూర్వక స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్‌టీపీసీ రామగుండం--తెలంగాణకు కొత్త సారథి

బీయూహెచ్/హెచ్ఓపీగా బాధ్యతలు స్వీకరించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫైజ్ తయ్యబ్



రామగుండం, అక్టోబర్ 7 (సింగిడి): ఎన్‌టీపీసీ రామగుండం--తెలంగాణ బిజినెస్ యూనిట్‌కు కొత్త నాయకత్వం అందుబాటులోకి వచ్చింది. ఎన్‌టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ష. ఫైజ్ తయ్యబ్ బీయూహెచ్/హెచ్ఓపీగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సంస్థలో సుదీర్ఘ అనుభవం, విభిన్న విభాగాల్లో నాయకత్వ సామర్థ్యంతో ఆయన రాకపై ఎన్‌టీపీసీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

మూడు దశాబ్దాలకు పైగా విశేష అనుభవం

1990లో ఎన్‌టీపీసీలో ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఫైజ్ తయ్యబ్.. మూడు దశాబ్దాలకు పైగా సంస్థలో వివిధ కీలక బాధ్యతలను నిర్వర్తించారు. ఆపరేషన్స్, బొగ్గు గనుల నిర్వహణ, భూసేకరణ, ప్రాజెక్టుల అభివృద్ధి, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ వంటి విభిన్న రంగాల్లో ఆయనకు విస్తృత అనుభవం ఉంది.

కీలక ప్రాజెక్టుల్లో సేవలు

తన సుదీర్ఘ కెరీర్‌లో కహల్‌గావ్, పత్రాతు, పక్రీ బర్వాదిహ్, కెరండారి, లారా, దర్లిపల్లి వంటి ఎన్‌టీపీసీకి చెందిన పలు కీలక ప్రాజెక్టుల్లో పనిచేశారు. వివిధ దశల్లో కీలక నాయకత్వ బాధ్యతలు చేపట్టి ప్రాజెక్టుల పురోగతి, కార్యకలాపాల నిర్వహణలో తనదైన పాత్ర పోషించారు.

ప్రాజెక్టుల అభివృద్ధికి మరింత ఊతం

ఫైజ్ తయ్యబ్ అనుభవం, సాంకేతిక పరిజ్ఞానం, పరిపాలనా సామర్థ్యం ఎన్‌టీపీసీ రామగుండం--తెలంగాణ యూనిట్‌కు మరింత బలాన్ని చేకూర్చే అవకాశం ఉందని సంస్థ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రాజెక్టుల అభివృద్ధి, కార్యకలాపాల్లో సామర్థ్యం పెంపు, నిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలు, సంస్థాగత అభివృద్ధిపై ఆయన నాయకత్వం సానుకూల ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు.

ఘన స్వాగతం.. విజయవంతమైన పదవీకాలానికి ఆకాంక్షలు

కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫైజ్ తయ్యబ్‌కు ఎన్‌టీపీసీ రామగుండం--తెలంగాణ కుటుంబం ఘన స్వాగతం పలికింది. ఆయన పదవీకాలం విజయవంతంగా సాగడంతో పాటు యూనిట్ మరింత అభివృద్ధి, ప్రగతి సాధించాలని ఉద్యోగులు, అధికారులు ఆకాంక్షించారు.

కరీంనగర్‌లో ఘనంగా బీజేపీ 'సంకల్ప సభ'

మోదీ జన్మదిన వేడుకల్లో భాగంగా భారీ ద్విచక్ర వాహన ర్యాలీ

దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కార్యకర్తలకు పిలుపు



కరీంనగర్, అక్టోబర్7(సింగిడి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం, సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా బీజేపీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 'సంకల్ప సభ', 'సేవా జ్యోతి' కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ చౌక్ నుంచి హౌసింగ్ బోర్డు చౌరస్తా వరకు బీజేపీ శ్రేణులు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక తెరపై ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సందేశాలను వీక్షించారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై ప్రధాని చేసిన సూచనలను కార్యకర్తలు ఆలకించారు. వికసిత్ భారత్' లక్ష్య సాధనకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించి, దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర నాయకులు శాంతికుమార్, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు. వివిధ విభాగాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

అంతర్గాంలో ఏళ్ల నాటి సమస్యకు చెక్!

- రోడ్డు మధ్యలోని విద్యుత్ స్తంభాలు తొలగింపు
- ఇళ్లపై వేలాడుతున్న తీగలకు విముక్తి
- ప్రజల భద్రతకు ప్రాధాన్యం..
- సర్పంచ్ అంబోతు రవికుమార్ చొరవకు గ్రామస్థుల అభినందనలు



గోదావరిఖని,అక్టోబర్ 07 (సింగిడి): ఎన్నో ఏళ్లుగా గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న విద్యుత్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. రహదారి మధ్యలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్‌స్తంభాలు, ఇళ్లపై నుంచి వేలాడుతూ ప్రజలకు ఆందోళన కలిగిస్తున్న విద్యుత్ తీగలను తొలగించే చర్యలు చేపట్టడంతో గ్రామస్థుల్లో హర్షం వ్యక్తమవుతోంది. రహదారి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాల కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గ్రామ సర్పంచ్ అంబోతు రవికుమార్ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల భద్రతకు ముప్పుగా మారిన విద్యుత్ స్తంభాలను తొలగించడంతో పాటు ఇళ్లపై నుంచి వేలాడుతున్న విద్యుత్ తీగలను కూడా క్రమబద్ధీకరించేలా చర్యలు చేపట్టారు.

ఎమ్మెల్యే సహకారంతో సమస్య పరిష్కారం

ఈ సందర్భంగా సర్పంచ్ అంబోతు రవికుమార్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అందించిన సహకారం, చొరవ ఎంతో కీలకమని తెలిపారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన ప్రతిసారీ సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సర్పంచ్ తెలిపారు.

విద్యుత్ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు

సమస్య పరిష్కారానికి సహకరించిన అంతర్గాంఆజుతో పాటు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి సర్పంచ్ అంబోతు రవికుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు, తీగల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం పట్ల గ్రామస్థులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మౌలిక వసతులు, ప్రజా సమస్యల పరిష్కారం, భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందుకు సాగుతున్నామని సర్పంచ్ తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం లభించడంతో.. అంతర్గాం గ్రామ అభివృద్ధిలో మరో ముందడుగు పడిందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

కన్నీటి కుటుంబానికి కొండంత అండ.. ఆఖరి మజిలీ వరకు తోడుగా పెండ్యాల

దివ్య మృతి కుటుంబాన్ని కలచివేసిన ఘటన..

బాధితులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం





అంతర్గాం, అక్టోబర్ 07 (సింగిడి): ఊహించని విషాదంతో కన్నీరుమున్నీరైన కుటుంబానికి తానున్నానంటూ భరోసా కల్పించారు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, డీసీసీ అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్. పెద్దంపేట గ్రామానికి చెందిన దివ్య మృతి ఘటన నేపథ్యంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు.

విషాదంలో పెద్దంపేట కుటుంబం

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన మాణిక భీమమ్మ--పోచమ్మ దంపతుల ఏకైక కుమార్తె దివ్యకు రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే వైవాహిక జీవితంలో తలెత్తిన సమస్యల కారణంగా కొంతకాలంగా ఆమె పుట్టింట్లోనే ఉంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. దివ్య భర్త నరేష్ పెద్దంపేటలోని ఆమె ఇంటికి వచ్చి మాట్లాడిన అనంతరం దివ్య తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలిపారు. అనంతరం ఇంటి నుంచి బయటకు వెళ్లిన దివ్య మల్యాలపల్లి సమీపంలోని రాజీవ్ రహదారిపై మృతిచెందిన స్థితిలో కనిపించడం కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే పెండ్యాల మహేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంలో సహకరించారు. ఘటనపై కేసు నమోదు ప్రక్రియలోనూ కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న మహేష్, దివ్య అంత్యక్రియల నిర్వహణకు ఆర్థిక సహాయాన్ని అందించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబానికి ఆర్థిక భరోసాతో పాటు మానసిక ధైర్యాన్ని కల్పించారు.

"ఈ కుటుంబానికి అన్నగా అండగా ఉంటా"

దివ్య మృతి తనను తీవ్రంగా కలచివేసిందని పెండ్యాల మహేష్ అన్నారు. ఆడబిడ్డను కోల్పోయిన కుటుంబం పడుతున్న బాధను మాటల్లో చెప్పలేమన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో కుటుంబాన్ని ఒంటరిగా వదిలిపెట్టబోనని, ఒక అన్నగా బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి, చివరి మజిలీ వరకు సహకరించిన పెండ్యాల మహేష్ తీరును స్థానికులు అభినందించారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎస్సీ సెల్ నాయకులు కృషి చేయాలి

ఎమ్మెల్యే కవ్వంపల్లి





మానకొండూర్, అక్టోబర్7(సింగిడి): కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్‌మెంట్‌ను మరింత బలోపేతం చేసి, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మానకొండూర్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కనకం అశోక్ ఆధ్వర్యంలో 'మండల ఎస్సీ సెల్ అధ్యక్షుల సన్మాన ఆశీర్వాద సభ' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నూతన ఎస్సీ సెల్ గ్రామ శాఖల అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేసి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందని అన్నారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ వంటి ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన స్పష్టం చేశారు. పార్టీ నూతన బాధ్యులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధ్యావ శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు, పాక్స్ చైర్మన్ నాగిచెట్టు రాజయ్య, సర్పంచులు బుర్ర శ్రీధర్ గౌడ్, మీన సత్యనారాయణ, రామడుగు హరీష్, మాడ తిరుపతిరెడ్డి, బోట్ల కిషన్, ముఖ్య నాయకులు కనకం కుమార్, బుర్ర శ్రీకాంత్ గౌడ్, ఎండి ఇర్ఫాన్, కొత్తకొండ శంకర్, కనుకుంట్ల నరేష్, తాళ్లపల్లి నరేష్ గౌడ్, రేవెల్లి రాజాలింగం, గుడాల మహేందర్ గౌడ్,మాతంగి సహదేవ్ పాల్గొన్నారు.



ఐఎంఏ కరీంనగర్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణకు ప్రాధాన్యం

నూతన ఐఏంఏ అధ్యక్షులు డా. అరుణ్ కటారి, సెక్రటరీ డా విజయ్ కుమార్, ట్రెజరర్ డా.మానస



కరీంనగర్, అక్టోబర్7(సింగిడి): ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కరీంనగర్ శాఖ 2026--27 సంవత్సరానికి నూతన కార్యవర్గం పదవీ ప్రమాణ స్వీకారోత్సవం ఐఎంఏ హాల్‌లో ఘనంగా జరిగింది. రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షుడు డా. పి. కిషన్ ముఖ్య అతిథిగా హాజరై నూతన అధ్యక్షుడు డా. అరుణ్ కటారి, కార్యదర్శి డా. చల్లూరి విజయ్ కుమార్, కోశాధికారి డా. ఆడెపు మానసతో పాటు కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా డా. పి. కిషన్ మాట్లాడుతూ, ఐఎంఏను మరింత బలోపేతం చేసేందుకు జూనియర్ వైద్యుల, వైద్య విద్యార్థుల నెట్‌వర్క్‌లను విస్తరించాలని సూచించారు. జాతీయ ఐఎంఏ కార్యాచరణ కమిటీ చైర్మన్ డా. ఇ. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ యువ వైద్యులతో కూడిన నూతన కార్యవర్గం ఉత్సాహంతో పనిచేసి సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. జిల్లా వైద్యాధికారి డా. రాజగోపాల్ మాట్లాడుతూ, ప్రైవేటు ఆసుపత్రుల సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని తెలిపారు. ప్రైవేటు వైద్యం ప్రభుత్వ వైద్యానికి కొనసాగింపుగా ఉండాలి తప్ప ప్రత్యామ్నాయంగా మారకూడదని సూచించారు. నూతన అధ్యక్షుడు డా. అరుణ్ కటారి మాట్లాడుతూ జాతీయ ఐఎంఏ 'ఆవో గావ్ చలే' కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక ఆరోగ్య సేవలు, ఉచిత బహుళ వైద్య విభాగాల శిబిరాలను విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యదర్శి డా. చల్లూరి విజయ్ కుమార్ సామాజిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను చేపడతామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా. ఎడవెల్లి విజయేంద్రరెడ్డి, డా. బి.ఎన్. రావు, రాష్ట్ర కార్యదర్శి డా. అశోక్, కోశాధికారి డా. దయాళ్ సింగ్‌తో పాటు కరీంనగర్‌కు చెందిన పలువురు సీనియర్ వైద్యులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

చిన్నారి వైద్యానికి మంత్రి కోమటిరెడ్డి రూ.2 లక్షల సాయం



నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 7(సింగిడి): కష్టాల్లో ఉన్న ఓ కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అండగా నిలిచారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన మూగ, చెవిటి దంపతుల చిన్నారి వైద్య చికిత్స కోసం రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. చిన్నారికి మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పనిగిరి గ్రామానికి చెందిన జంపాల మహేష్‌కుమార్, రజిత దంపతులు ఇద్దరూ మూగ, చెవిటి వారు. వారికి జన్మించిన చిన్నారి కూడా మూగ, చెవిటి తనంతో జన్మించింది. వైద్యులను సంప్రదించగా సరైన చికిత్స అందిస్తే చిన్నారికి మాట్లాడే అవకాశం ఉందని వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే చికిత్సకు లక్షల్లో ఖర్చు అవుతుందని తెలియడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తల్లిదండ్రులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆశ్రయించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న మంత్రి స్పందించి చిన్నారిని స్వయంగా ఎత్తుకుని ఆప్యాయంగా పలకరించారు. తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, వైద్య చికిత్స కోసం తక్షణ సాయంగా రూ. 2 లక్షలు అందించారు. అంతేకాకుండా చిన్నారికి మెరుగైన వైద్యం అందించే అంశంపై వైద్యులతో మాట్లాడుతానని మంత్రి హామీ ఇచ్చారు. "మీ బిడ్డ విషయంలో ఆందోళన చెందవద్దు. మెరుగైన వైద్యం అందించేందుకు నేను అండగా ఉంటాను. ఏ సహాయం కావాలన్నా చేస్తాను" అని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు.

ఆపదలో ఉన్న తమ కుటుంబానికి మంత్రి ఆర్థిక సాయం అందించడంతో పాటు ధైర్యం చెప్పడంపై తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

సీఈఐఆర్‌తో పోగొట్టుకున్న ఫోన్ స్వాధీనం

పెద్దపల్లి నుంచి ఫోన్‌ను గుర్తించిన కరీంనగర్ రూరల్ పోలీసులు



కరీంనగర్, అక్టోబర్7(సింగిడి): బొమ్మకల్‌లోని చల్మెడ వైద్య కళాశాల ఆసుపత్రికి చెందిన వైద్య విద్యార్థి డాక్టర్ సాయి ప్రకాశ్ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ పోయినట్లు డాక్టర్ సాయి ప్రకాశ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సాంకేతిక పరిజ్ఞానం సాయంతో దాని ఆచూకీని గుర్తించిన పోలీసులు పెద్దపల్లి నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి ఫోన్‌ను డాక్టర్ సాయి ప్రకాశ్‌కు అందజేశారు. ఫోన్ రికవరీలో కృషి చేసిన సాంకేతిక విభాగం సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ అభినందించారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజావేదిక

ఈనెల 9న సీజీఆర్ఎఫ్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార సమావేశం

జమ్మికుంట, అక్టోబర్ 7 (సింగిడి): ఇల్లంతకుంట, వీణవంక, జమ్మికుంట మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్--1, వరంగల్) ఆధ్వర్యంలో ఈ నెల 9న ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు సీజీఆర్ఎఫ్--1 చైర్‌పర్సన్ కె. మాధవరావు తెలిపారు. జమ్మికుంట రూరల్ సెక్షన్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. జమ్మికుంట టౌన్, ఇల్లంతకుంట, వీణవంక, చల్లూరు, తనుగుల, జమ్మికుంట రూరల్ సెక్షన్ల పరిధిలోని వినియోగదారులు విద్యుత్ బిల్లులు, మీటర్ సమస్యలు, సరఫరా అంతరాయాలు, కొత్త కనెక్షన్లు తదితర సమస్యలను నేరుగా ఫోరం దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఫిర్యాదులకు సంబంధించిన వివరాలు, అవసరమైన పత్రాలతో వినియోగదారులు సమావేశానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ప్రజలకు సమాచారం అందించి, సామూహిక విద్యుత్ సమస్యలను సైతం ఫోరం దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

తొమ్మిదిన్నర నెలల తర్వాత రూరల్ సర్కిల్‌కు సీఐ

కోదాడ, అక్టోబర్ 7(సింగిడి): కోదాడ రూరల్ సర్కిల్‌కు ఎట్టకేలకు పూర్తిస్థాయి సీఐ నియమితుల య్యారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటన సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి అప్పటి సీఐ ప్రతాప్ లింగం సస్పెన్షన్‌కు గురయ్యారు. దీంతో 2025 డిసెంబరు నుంచి సీఐ పోస్టు ఖాళీగా ఉంది. తాజాగా రామకృష్ణారెడ్డిని రూరల్ సీఐగా నియమించారు. దీంతో సుమారు తొమ్మిదిన్నర నెలలుగా ఇన్‌చార్జి అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్న సర్కిల్‌కు పూర్తిస్థాయి అధికారి అందుబాటులోకి వచ్చారు.



డిజిటల్ తెరల వీక్షణతో
కంటి సమస్యలు

స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఇతర డిజిటల్ తెరలు నేటి జీవితంలో విడదీయరాని భాగంగా మారాయి. రోజులో ఎక్కువ సమయం వీటిని చూస్తూ గడపడం, తగినంత నిద్ర లేకపోవడం, ఎక్కువసేపు దగ్గరగా ఉన్న వస్తువులనే చూడడం, శారీరక శ్రమ తగ్గడం, పోషకాహారం తీసుకోకపోవడం, బయట గడిపే సమయం తగ్గిపోవడం వంటి అలవాట్లు కళ్లపై అదనపు భారాన్ని పెంచుతున్నాయి. వయసు పెరిగే కొద్దీ చూపు మందగించడం సహజమేనని చాలామంది భావిస్తారు. అయితే ప్రస్తుత జీవనశైలి కారణంగా చిన్న వయస్సులోనే కళ్ల అలసట, పొడిబారడం, మంట, చికాకు, చూపు సంబంధిత సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే తెరలను చూడడం వల్ల కళ్లు ఒక్కసారిగా వృద్ధాప్యానికి గురవుతాయని కాదు. జీవనశైలిలోని కొన్ని అలవాట్లు కళ్లపై ఒత్తిడిని పెంచుతాయి.

ఎలాంటి సమస్యలు వస్తాయి..

ఎక్కువసేపు తెరలను చూస్తూ పనిచేసేటప్పుడు మనం సాధారణం కంటే తక్కువగా రెప్పలు వేస్తాం. కొన్నిసార్లు పూర్తిగా రెప్పలు మూయకపోవడం వల్ల కంటి ఉపరితలాన్ని తేమగా ఉంచే పొర అస్థిరంగా మారుతుంది. దీంతో కళ్లు పొడిబారడం, మంట, చికాకు, నీరు కారడం లేదా కంట్లో ఏదో ఉన్నట్లుగా అనిపించడం వంటి సమస్యలు వస్తాయి. అలాగే ఎక్కువసేపు దగ్గరగా ఉన్న వస్తువులపై దృష్టి పెట్టడం వల్ల కళ్లకు అలసట కలుగుతుంది. దగ్గర వస్తువుల నుంచి దూరంలోని వస్తువులను చూసేటప్పుడు దృష్టిని మార్చుకోవడంలో తాత్కాలిక ఇబ్బంది ఏర్పడుతుంది. పిల్లలు, యువతలో ఎక్కువసేపు దగ్గరగా చదవడం లేదా తెరలను చూడడం, బయట తగినంత సమయం గడపకపోవడం వంటి అంశాలు హ్రస్వదృష్టి సమస్య పెరగడంతో సంబంధం కలిగి ఉన్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి.

నిద్ర ముఖ్యం..

కళ్ల ఆరోగ్యానికి నిద్ర కూడా ఎంతో ముఖ్యం. పని, రాత్రివేళ ఫోన్ వినియోగం లేదా ఎక్కువసేపు వినోద కార్యక్రమాలు చూడడం కోసం నిద్రను తగ్గించుకోవడం వల్ల కళ్లు పూర్తిగా కోలుకునే సమయం తగ్గుతుంది.

జాగ్రత్తలు పాటించాలి..

అయితే స్క్రీన్ లను చూడడం పూర్తిగా వదిలేయాల్సిన అవసరం లేదు. వాటిని సరైన విధానంలో ఉపయోగించడం ముఖ్యం. ఎక్కువసేపు స్క్రీన్ ను చూసేటప్పుడు 20-20-20 విధానాన్ని పాటించాలి. అంటే ప్రతి 20 నిమిషాలకు ఒకసారి సుమారు 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్ల పాటు చూడాలి. తెరను కళ్లకు సౌకర్యంగా ఉండే దూరంలో ఉంచడం, గది వెలుతురు, తెర ప్రకాశాన్ని సరిచేయడం, తరచూ రెప్పలు వేయడం వంటి చిన్న మార్పులు కళ్లపై ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే చూపు నిరంతరం మసకబారడం, కంటి నొప్పి, కాంతి మెరుపులు, కళ్ల ముందు తేలియాడే మచ్చలు, తీవ్రమైన ఎర్రదనం లేదా చూపులో అకస్మాత్తుగా మార్పు వంటి లక్షణాలను కేవలం తెరల వల్ల వచ్చిన అలసటగా భావించకూడదు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే కంటి వైద్య నిపుణుడిని సంప్రదించడం అవసరం.

నిద్రలేమితో అనేక సమస్యలు..

రోజూ 6 గంటల కన్నా తక్కువగా నిద్రిస్తున్నారా.. అయితే జాగ్రత్త.. నిపుణుల హెచ్చరిక.. రోజూ తగినంత నిద్రపోవడం శరీరానికి విశ్రాంతిని ఇవ్వడమే కాకుండా గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలోనూ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే పని, సామాజిక బాధ్యతలు, ఎక్కువ సమయం తెరల ముందు గడపడం వంటి కారణాలతో చాలామంది నిద్రకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదు.



రోజూ తగినంత నిద్రపోవడం శరీరానికి విశ్రాంతిని ఇవ్వడమే కాకుండా గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలోనూ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే పని, సామాజిక బాధ్యతలు, ఎక్కువ సమయం తెరల ముందు గడపడం వంటి కారణాలతో చాలామంది నిద్రకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ముఖ్యంగా రోజూ ఆరు గంటల కంటే తక్కువ సమయం నిద్రపోవడం అలవాటుగా మారితే, ఉదయం అలసటగా ఉండడమే కాకుండా కాలక్రమేణా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంటుంది. తగినంత నిద్రలో ఉన్నప్పుడు గుండె వేగం, రక్తపోటు తగ్గుతాయి. దీంతో గుండె, రక్తనాళాలకు విశ్రాంతి లభిస్తుంది. నిద్ర తగ్గినప్పుడు ఈ విశ్రాంతి సమయం తగ్గి రక్తపోటు పెరగడంతో పాటు శరీరాన్ని అప్రమత్తంగా ఉంచే సానుభూతి నాడీ వ్యవస్థ అధికంగా పనిచేస్తుంది.

అనేక సమస్యలు..

నిద్రలేమి ప్రభావం కేవలం అధిక రక్తపోటుకే పరిమితం కాదు. ఆకలి, రక్తంలో చక్కెర స్థాయిలు, జీవక్రియను నియంత్రించే హార్మోన్ల సమతుల్యతకూ నిద్ర ముఖ్యమే. తగినంత నిద్రపోని వారిలో అధిక కేలరీలు ఉండే ఆహారాలపై కోరిక పెరుగుతుంది. వ్యాయామం చేయాలనే ఉత్సాహం కూడా తగ్గుతుంది. ఈ పరిస్థితులు దీర్ఘకాలంలో శరీర బరువు పెరగడం, ఊబకాయం, రక్తంలో చక్కెర నియంత్రణ సరిగా లేకపోవడం వంటి సమస్యలకు దారితీస్తుంది. ఇవన్నీ గుండె సంబంధిత వ్యాధులకు ప్రధాన ప్రమాద కారకాలుగా మారుతాయి. అయితే ఒక్కరోజు నిద్ర సరిగా లేకపోవడం, ప్రతిరోజూ ఐదు లేదా ఆరు గంటలకే పరిమితమవడం ఒకే రకమైన ప్రభావాన్ని చూపవు. నిద్రలేమి రోజువారీ జీవితంలో అలవాటుగా మారినప్పుడే దీర్ఘకాలిక ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

నిద్ర నాణ్యత ముఖ్యం..

నిద్ర ఎంతసేపు పడుతున్నామన్నదే కాకుండా, నిద్ర నాణ్యత కూడా అంతే ముఖ్యం. ఏడు లేదా ఎనిమిది గంటలు నిద్రపోయినా శ్వాస సంబంధిత సమస్యలు, తరచూ నిద్ర మేల్కొనడం, ఒత్తిడి, కొన్ని మందుల దుష్ప్రభావాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యల కారణంగా నిద్ర నాణ్యత తగ్గుతుంది. అందువల్ల తగినంత సమయం నిద్రపోయినా విశ్రాంతి లభించకపోతే దాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. నిద్రపోయేందుకు తరచూ ఇబ్బంది పడడం, రాత్రివేళ పదేపదే మేల్కొనడం లేదా పగటిపూట అధిక నిద్రమత్తు ఉండడం వంటి సమస్యలు కొనసాగితే వైద్యులను సంప్రదించడం అవసరం. సమస్యకు కారణమయ్యే ఇతర ఆరోగ్య పరిస్థితులను గుర్తించడం కూడా ముఖ్యమే.

జీవగడియారం సరిగ్గా ఉండాలి..

నిద్రను మెరుగుపరచుకోవడానికి ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, ఒకే సమయానికి మేల్కొనడం ద్వారా శరీర జీవ గడియారాన్ని క్రమబద్ధీకరించుకోవచ్చు. సాయంత్రం తర్వాత కెఫీన్‌కు దూరంగా ఉండడం, నిద్రకు ముందు ఎక్కువగా తినకపోవడం, మద్యం వినియోగాన్ని తగ్గించడం, పడకగదిలో అనవసరమైన ఆటంకాలను తొలగించడం ఉపయోగకరంగా ఉంటుంది.

హైదరాబాద్‌లో ఆర్చరీ ప్రీమియర్ లీగ్ సీజన్-2

పీపుల్స్ ప్లాజాలో అక్టోబర్ 8 నుంచి 18 వరకు పోటీలు



హైదరాబాద్ బ్యూరో , అక్టోబర్ 7 (సింగిడి) :

ప్రపంచంలోనే ఏకైక ఫ్రాంచైజీ ఆధారిత ఆర్చరీ లీగ్‌గా గుర్తింపు పొందిన ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (APL) సీజన్-2 హైదరాబాద్‌లో గురువారం ప్రారంభం కానుంది. అక్టోబర్ 8 నుంచి 18 వరకు నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో పోటీలు జరగనున్నాయి.ఆసియా క్రీడల స్వర్ణ పతక విజేత, తెలంగాణకు చెందిన చికితా తణిపర్తి మాట్లాడుతూ.. ఏపీఎల్ తొలి సీజన్‌లో 15 సెకన్ల షాట్ క్లాక్‌లో పోటీ పడటం తనలో ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచిందన్నారు. ఆ అనుభవం ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధించేందుకు ఉపయోగపడిందని తెలిపారు. యువత ఆర్చరీపై ఆసక్తి పెంచుకోవాలని ఆకాంక్షించారు.ఏపీఎల్ డైరెక్టర్ అనిల్ కామినేని మాట్లాడుతూ.. తొలి సీజన్‌తో పోలిస్తే ఈసారి అంతర్జాతీయ ఆర్చర్లలో ఆసక్తి పెరిగిందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని జట్లు, కొత్త ప్రాంతాలకు లీగ్‌ను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు.



డిసెంబర్‌లో మరోసారి రెపో రేటు పెంపు?

డిసెంబర్‌లో రెపో రేటు 50 బేసిస్ పాయింట్లు పెరగొచ్చని అంచనా

తాజాగా 25 బేసిస్ పాయింట్లు పెంచి 5.50 శాతానికి చేర్చిన ఆర్‌బీఐ

పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అంతర్జాతీయ అనిశ్చితి దీనికి ప్రధాన కారణాలు

డిసెంబర్ నాటికి రెపో రేటు 6 శాతానికి చేరొచ్చన్న ఎస్‌బీఐ రీసెర్చ్



రాబోయే డిసెంబర్ ద్రవ్య పరపతి సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు (0.50 శాతం) పెంచే అవకాశం ఉందని ఎస్‌బీఐ రీసెర్చ్ తన తాజా నివేదికలో అంచనా వేసింది. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అనిశ్చితంగా ఉన్న అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఆర్‌బీఐ ఈ 'జంబో హైక్' వైపు మొగ్గు చూపవచ్చని బుధవారం విడుదల చేసిన ఈ నివేదిక పేర్కొంది. వడ్డీ రేట్లను విడతలవారీగా స్వల్పంగా పెంచడం కంటే, ఒకేసారి కఠిన చర్యలు తీసుకోవడమే సమంజసమని ఎస్‌బీఐ గ్రూప్ చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్ అభిప్రాయపడ్డారు. డిసెంబర్ నాటికి రెపో రేటును 6 శాతానికి చేర్చడమే సరైన మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి, 5.50 శాతానికి చేర్చిన సంగతి విదితమే. ఆర్‌బీఐ తన వైఖరిని మార్చుకుందని ఎస్‌బీఐ రీసెర్చ్ విశ్లేషించింది. గతంలో పరిస్థితులను కేవలం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్న ఆర్‌బీఐ, అక్టోబర్ పాలసీలో మాత్రం ద్రవ్యోల్బణం కట్టడిపై తన కఠిన వైఖరిని స్పష్టంగా ప్రదర్శించిందని తెలిపింది. వృద్ధి, ద్రవ్యోల్బణం అంచనాలను కూడా ఆర్‌బీఐ సవరించింది. 2027 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాను 7.1 శాతానికి, సీపీఐ ద్రవ్యోల్బణం అంచనాను 5.20 శాతానికి పెంచింది. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.5 శాతానికి చేరవచ్చని ఎస్‌బీఐ అంచనా వేస్తోంది. చారిత్రక పరిణామాలను పరిశీలిస్తే, ద్రవ్యోల్బణం తీవ్రతకు అనుగుణంగానే ఆర్‌బీఐ రెపో రేటు పెంపు ఉంటుందని నివేదిక గుర్తుచేసింది. ప్రస్తుత అంచనాల ప్రకారం, 2026 నవంబర్ నాటికి ద్రవ్యోల్బణం 6.8 శాతానికి చేరితే, రెపో రేటును 6 శాతం వరకు పెంచే అవకాశం ఉందని నివేదిక వెల్లడించింది.



మార్కెట్‌కు ఆర్బీఐ షాక్

429 పాయింట్లు పతనమైన సెన్సెక్స్

173 పాయింట్లు పడిపోయిన నిఫ్టీ.. మెటల్ షేర్లలో భారీ అమ్మకాలు

పీఎస్‌యూ బ్యాంక్ షేర్లకు లాభాలు

సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలపై ఇన్వెస్టర్ల దృష్టి

దేశీయ స్టాక్ మార్కెట్లకు బుధవారం భారీ షాక్ తగిలింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి 5.5 శాతానికి చేర్చడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతింది. దీంతో వరుసగా రెండు రోజుల లాభాలకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ 429.11 పాయింట్లు నష్టపోయి 72,638.70 వద్ద ముగిసింది. నిఫ్టీ 173.05 పాయింట్లు కోల్పోయి 22,603.05 వద్ద స్థిరపడింది. ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచడంతో పాటు తన ద్రవ్య విధాన వైఖరిని 'క్యాలిబ్రేటెడ్ టైటనింగ్'గా మార్చింది. దీంతో రానున్న రోజుల్లో వడ్డీ రేట్ల పరిస్థితి మరింత కఠినంగా ఉండొచ్చన్న ఆందోళన ఇన్వెస్టర్లలో పెరిగింది. ఫలితంగా మార్కెట్‌లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీ 22,700 స్థాయిని కోల్పోయి 22,600 కీలక మద్దతు స్థాయికి చేరిందని మార్కెట్ నిపుణులు తెలిపారు. 22,600 కంటే దిగువన స్థిరంగా కొనసాగితే 22,400 వరకు పడిపోయే అవకాశం ఉందన్నారు. పైకి వెళ్లాలంటే 22,800 స్థాయి కీలక అడ్డంకిగా ఉంటుందని పేర్కొన్నారు. నిఫ్టీలో టైటాన్ కంపెనీ, బీఈఎల్, హిందాల్కో ఇండస్ట్రీస్ షేర్లు భారీగా నష్టపోయాయి. ముఖ్యంగా మెటల్ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తడంతో మార్కెట్‌పై ఒత్తిడి పెరిగింది. విస్తృత మార్కెట్‌లోనూ బలహీనత కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.63 శాతం పడిపోయింది. అయితే నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.30 శాతం లాభపడటం కొంత ఊరటనిచ్చింది. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ మెటల్ సూచీ అత్యధికంగా నష్టపోయింది. మరోవైపు నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీ లాభాల్లో ముగిసి మార్కెట్‌కు కొంత మద్దతుగా నిలిచింది. ఇక రానున్న రోజుల్లో ఆర్బీఐ నిర్ణయాలు ఆర్థిక వృద్ధి, మార్కెట్‌లో నగదు లభ్యత, కంపెనీల ఆదాయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఇన్వెస్టర్లు పరిశీలించనున్నారు. సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాల సీజన్ కూడా మార్కెట్‌కు కీలకం కానుంది. పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలను కంపెనీలు ఎలా ఎదుర్కొంటాయి? ధరలను కొనసాగించగలవా? డిమాండ్‌ను నిలబెట్టుకోగలవా? అన్న అంశాలపై ఇన్వెస్టర్లు దృష్టి పెట్టనున్నారు

ఓపెన్‌ఏఐ, ఆంథ్రోపిక్‌లో చైనా గూఢచారులు

మాజీ పరిశోధకుడి సంచలన ఆరోపణలు... ఓపెన్‌ఏఐ, ఆంథ్రోపిక్‌లో చైనా గూఢచారులున్నారని కాక్సన్ ఆరోపణ

తన అంచనా 90 శాతం నిజమని పేర్కొన్న మాజీ పరిశోధకుడు.. ఏఐ మోడళ్ల చౌర్యంపై కాక్సన్ హెచ్చరిక

ఏఐ సంస్థల్లో భద్రతా తనిఖీలు పెంచాలని సూచన.. మోడల్ డిస్టిలేషన్‌పై అమెరికాలో ఆందోళనలు



అమెరికా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో సంచలన ఆరోపణలు తెరపైకి వచ్చాయి. చైనాకు చెందిన గూఢచారులు ఇప్పటికే అమెరికా ప్రముఖ ఏఐ సంస్థలు ఓపెన్‌ఏఐ, ఆంథ్రోపిక్‌లోకి చొరబడ్డారని మాజీ పరిశోధకుడు జాకబ్ కాక్సన్ ఆరోపించారు. ఈ విషయం 90 శాతం నిజమని తాను నమ్ముతున్నట్లు చెప్పారు. అమెరికన్ వ్యాపారవేత్త ప్యాట్రిక్ బెట్-డేవిడ్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో కాక్సన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై ఎంత నమ్మకం ఉందని అడగ్గా.. "90 శాతం నమ్మకంగా ఉన్నాను" అని స్పష్టం చేశారు. కాక్సన్ గతంలో ఓపెన్‌ఏఐ, ఆ తర్వాత ఆంథ్రోపిక్‌లో పరిశోధకుడిగా పనిచేశారు. ఏఐ అభివృద్ధి అత్యంత వేగంగా సాగడం మానవాళి భవిష్యత్తుకే ముప్పుగా మారొచ్చంటూ ఇటీవల ఆందోళన వ్యక్తం చేసి ఆంథ్రోపిక్‌కు రాజీనామా చేశారు. అమెరికా ఏఐ సంస్థల్లో చైనాకు అనుకూలమైన వ్యక్తులకు అంతర్గత సమాచారం అందుబాటులో ఉంటే.. కీలక మోడళ్లను రహస్యంగా బయటకు తరలించే అవకాశం ఉందని కాక్సన్ హెచ్చరించారు. అమెరికా సాంకేతిక ఆధిక్యాన్ని చైనా ఎప్పుడైనా దెబ్బతీయగలదని పేర్కొన్నారు. అమెరికా ఏఐ రంగంలో విదేశీ గూఢచర్యంపై ఆందోళనలు ఇప్పటికే ఉన్నాయి. చైనా సంస్థలు అమెరికా అభివృద్ధి చేసిన ఏఐ మోడళ్లను 'డిస్టిలేషన్' పద్ధతిలో అనుకరిస్తున్నాయనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఇందులో పెద్ద ఏఐ మోడల్‌ను 'టీచర్'గా ఉపయోగించి చిన్న మోడల్‌కు శిక్షణ ఇస్తారు. అమెరికా రక్షణ సంస్థల్లో విదేశీ ఉద్యోగులపై కఠినమైన భద్రతా తనిఖీలు ఉంటాయని కాక్సన్ చెప్పారు. కానీ సిలికాన్ వ్యాలీలోని ఏఐ సంస్థల్లో ఇలాంటి తనిఖీలు తక్కువగా ఉన్నాయని ఆరోపించారు. ఉద్యోగుల నియామకంలో రక్షణ రంగ స్థాయి భద్రతా నిబంధనలు తీసుకురావాలని సూచించారు. అమెరికా-చైనా మధ్య ఏఐ పోటీ మరింత వేడెక్కుతోంది. సెప్టెంబరులో చైనాకు చెందిన 10 ప్రముఖ ఏఐ సంస్థలు 16 మోడళ్లను విడుదల చేసినట్లు నిక్కీ లెక్కలు చెబుతున్నాయి. అదే సమయంలో అమెరికా ప్రముఖ ఏఐ సంస్థలు 10-12 కొత్త మోడళ్లు, వేరియంట్లు, ప్రత్యేక రీజనింగ్ మోడళ్లను విడుదల చేశాయి.



ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంచిన బజాజ్ ఫైనాన్స్

ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్‌బీఎఫ్‌సీ) బజాజ్ ఫైనాన్స్, తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై (ఎఫ్‌డీ) వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. అక్టోబర్ 7 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త రేట్ల ప్రకారం, వడ్డీని 15 నుంచి 40 బేసిస్ పాయింట్ల వరకు పెంచారు. దీనివల్ల సీనియర్ సిటిజన్లు గరిష్ఠంగా 8.15 శాతం వరకు వడ్డీని పొందనున్నారు. ఆర్బీఐ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచడంతో 5.50 శాతానికి చేరిన నేపథ్యంలో, బజాజ్ ఫైనాన్స్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. తాజా సవరణల ప్రకారం, సాధారణ డిపాజిటర్లు 31 నుంచి 60 నెలల కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై ఇప్పుడు 7.75 శాతం వరకు వార్షిక వడ్డీని పొందవచ్చు. గతంలో ఈ వడ్డీ రేటు 7.40 శాతంగా ఉండేది. అదేవిధంగా, 12-17 నెలల డిపాజిట్లపై వడ్డీని 6.80 శాతానికి, 18-30 నెలల డిపాజిట్లపై 7.00 శాతానికి పెంచారు. సీనియర్ సిటిజన్లకు సాధారణ రేట్ల కంటే అదనంగా 0.40 శాతం అధిక వడ్డీని సంస్థ అందించనుంది. దీంతో 31-60 నెలల కాలపరిమితి గల డిపాజిట్లపై వారికి గరిష్ఠంగా 8.15 శాతం వడ్డీ లభిస్తుంది. ఇక ఇప్పటికే ఉన్న డిపాజిట్లను రెన్యూవల్ చేసుకునే వారికి అదనంగా 0.10 శాతం ప్రయోజనం ఉంటుంది. తద్వారా సీనియర్ సిటిజన్లు రెన్యూవల్‌పై గరిష్ఠంగా 8.25 శాతం వరకు వడ్డీ పొందే అవకాశం ఉంది.

వడ్డీరేట్ల పెంపు.. హోమ్ లోన్ ఈఎంఐపై భారం

కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర పెంచి రుణగ్రహీతలకు షాకిచ్చింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. అంతేకాదు.. సమీప భవిష్యత్తులో రేట్ల కోత చేపట్టే అవకాశం లేదని సంకేతాలిచ్చింది. దాదాపు మూడున్నరేళ్ల తర్వాత ఈ పెంపు చేపట్టడంతో రెపో రేటు 5.5శాతానికి చేరింది. తాజా నిర్ణయంతో ఈ వడ్డీరేటుతో ముడిపడి ఉన్న గృహ, వాహన రుణాలు ప్రియం కానున్నాయి. మరి ఈఎంఐలు ఎంత పెరగనున్నాయి..? రుణగ్రహీతలపై ఎంత భారం పడనుంది..? ఫ్లోటింగ్ రేటుతో రుణాలు తీసుకున్న వారిపై ఈ పెంపు ప్రభావం పడనుంది. ఈ రెపో రేటు పెంపును బ్యాంకులు విభిన్న మార్గాల్లో రుణ గ్రహీతలకు బదిలీ చేస్తుంటాయి. కొన్ని సందర్భాల్లో ఈఎంఐ పెరగొచ్చు. లేదంటే నెలవారీ వాయిదా మొత్తం మారకుండా.. రుణ కాల వ్యవధి మరింత ఎక్కువ కాలం ఉండొచ్చు. లోన్ తీసుకున్న మొత్తం, వడ్డీ రేటు, కాలావధి ఆధారంగా రుణగ్రహీతలపై ఈ ప్రభావం ఉంటుంది.



సింగిడి

వచ్చే ఏడు నెలలు నీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలి

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



సంగారెడ్డి బ్యూరో , అక్టోబర్ 7 (సింగిడి): సంగారెడ్డి నియోజకవర్గంలో రానున్న ఏడు నెలలు తాగునీటి విషయంలో పరిస్థితి తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వినియోగించుకోవాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. తాగునీరు, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల పరిధిలో నెలకొన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, "కాలం చెప్పినట్లు, కాలానికి అనుగుణంగా నడుచుకోవాలి. ఈసారి సరైన వర్షాలు లేవు. మనం సింగూరు డ్యామ్‌పై ఆధారపడి ఉన్నాం. సింగూరుకు వచ్చే నీరు కర్ణాటక, మహారాష్ట్రలో కురిసే వర్షాలపై ఆధారపడి ఉంటుంది. ఎవరినో నిందిస్తే సమస్య పరిష్కారం కాదు. నీళ్లు ఉంటేనే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. నీటి లభ్యతను బట్టే వినియోగం ఉండాలి" అని పేర్కొన్నారు.సింగూరు ప్రాజెక్టులో 29 టీఎంసీల సామర్థ్యానికి ప్రస్తుతం సుమారు 3 టీఎంసీల నీరు మాత్రమే ఉందని సమావేశంలో అధికారులు వివరించారు. ప్రస్తుతం ఉన్న నీటితో డిసెంబర్ వరకు తాగునీటి సరఫరా కొనసాగించగలమని భావిస్తున్నట్లు తెలిపారు. దసరా తర్వాత రోజు విడిచి రోజు తాగునీరు విడుదల చేయనున్నట్లు మిషన్ భగీరథ ఎస్ఈ వెల్లడించారు.నీటి కొరతపై ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని జగ్గారెడ్డి అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలతో పాటు నాలుగు మండలాల గ్రామాల్లో నీటి లభ్యత, పొదుపుపై చాటింపు వేయాలని సూచించారు. మున్సిపాలిటీల్లో పాంప్లెట్లు, మైకుల ద్వారా ఇంటింటా ప్రచారం నిర్వహించాలని చెప్పారు.ఇళ్లలో నల్లా నీటిని వృథా చేయకుండా అవసరం లేని సమయంలో ట్యాప్‌లను తప్పనిసరిగా మూసివేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సింగిల్ ఫేజ్ మోటార్ల వద్ద పెద్దఎత్తున నీరు వృథా అవుతున్నందున దానిని నియంత్రించాలని సూచించారు. టైమర్ స్టార్టర్లు ఏర్పాటు చేయడం ద్వారా నీటి వృథాను తగ్గించవచ్చని సమావేశంలో సూచనలు వచ్చాయి. సింగిల్‌ఫేజ్ మోటార్ల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసే అంశాన్ని కూడా అధికారులు ప్రతిపాదించారు.వచ్చే ఏడు నెలలు పరిస్థితి తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ బాధ్యతగా వ్యవహరించి అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలి" అని జగ్గారెడ్డి కోరారు. మంజీరా, సింగూరు పరిధిలో మోటార్లతో యథేచ్ఛగా నీటిని తోడటాన్ని నియంత్రించాలని సమావేశం లో పలువురు సూచించారు.మంజీరా బ్యారేజీ నుంచి హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ నీటి డ్రాయింగ్‌ను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నియంత్రించేలా విజ్ఞప్తి చేస్తే, సంగారెడ్డి మున్సిపాలిటీకి మరికొంత కాలం తాగునీటి సరఫరా కొనసాగించే అవకాశం ఉంటుందని సమావేశంలో చర్చించారు. అవసరమైతే మున్సిపాలిటీల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.కంది పరిసర చెరువుల్లో నీరు అందుబాటులో ఉందని, గ్రామంలోని 28 బోర్లకు అవసరమైన మోటార్లు ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. మిషన్ భగీరథ సరఫరాలో ప్రెషర్ పెంచితే ఇస్మాయిల్‌ఖాన్‌పేట, హనుమాన్‌నగర్, ఫసల్‌వాడి గ్రామాలకు నీటి సరఫరా మెరుగుపడుతుందని సమావేశంలో ప్రస్తావించారు. కంది మండలం తోపుగొండలో మిషన్ భగీరథ నీరు నెలకు నాలుగుసార్లు మాత్రమే వస్తోందని నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల్లో పశువులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా సర్పంచ్‌లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.సింగూరు ప్రాజెక్టు నుంచి ఇటీవల నీటిని విడుదల చేసిన అంశంపైనా జగ్గారెడ్డి స్పందించారు. ఢిల్లీ నుంచి వచ్చిన డ్యామ్ సేఫ్టీ అధికారులు సింగూరు ప్రాజెక్టును పరిశీలించగా, కట్టలో కొంత భాగం దెబ్బతిన్నట్లు గుర్తించి మరమ్మతుల కోసం కొంత నీటిని విడుదల చేయాలని సూచించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యవేక్షణలో నిపుణుల కమిటీ సూచనల మేరకే నీటిని విడుదల చేసినట్లు చెప్పారు."భవిష్యత్తులో డ్యామ్‌ను కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే నీటిని విడుదల చేశారు. ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సహజమే కానీ, సాంకేతిక నిపుణుల సూచనల మేరకు తీసుకున్న నిర్ణయాన్ని రాజకీయం చేయడంలో అర్థం లేదు" అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. నియోజకవర్గంలో విద్యుత్ బ్రేక్‌డౌన్లు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటి కారణంగా మోటార్లు కాలిపోతున్నాయని నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యల పరిష్కారంపై వచ్చే మంగళవారం ఉదయం 11 గంటలకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు.

ఏళ్లు గడుస్తున్నా.....నో సీఎంఆర్

మొండికేస్తున్న మిల్లర్లు, తలలు పట్టుకుంటున్న అధికారులు

జిల్లాలో రూ 29.11 కోట్ల లక్ష్యం

వసూలు అయినవి రూ 9.70 కోట్లు.. బకాయిలు రూ 19 కోట్లు



హన్మకొండ,అక్టోబర్7, (సింగిడి): రైతులు పండించిన ధాన్యాన్ని మరాడించి సీఎంఆర్ ఇవ్వాల్సిన మిల్లర్లు మొండికేస్తున్నారు. 2022 –23 యాసంగి సీజన్ సంబంధించిన ధాన్యాన్ని ప్రభుత్వం టెండర్ ప్రక్రియ ద్వారా మిల్లర్లకు అప్పగించింది. వేలంలో మొత్తం ధాన్యం 38084. 397 మెట్రిక్ టన్నుల కేటాయించగా ఇందులో 25069. 469 మెట్రికుల టన్నుల ధాన్యాన్ని మిల్లర్లు దక్కించుకున్నారు. ఈ ధాన్యానికి మిల్లర్లు రూ 29. 11 కోట్లు చెల్లించాల్సి ఉండగా అందులో కేవలం రూ 9 కోట్లు మాత్రమే ప్రభుత్వానికి చెల్లించి మిగతా రూ 19. 40 కోట్ల విలువైన ధాన్యాన్ని మాయం చేసినట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. మరాడించిన సీఎంఆర్ ను మిల్లర్లు ప్రభుత్వానికి అప్పగించడంలో ఏళ్ల గడుపుతూ సీఎంఆర్ ఎగవేతకు పూనుకున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ప్రభుత్వము కేటాయించిన ధాన్యాన్ని మరాడించి మిల్లర్లు బహిరంగ మార్కెట్లో విక్రయించి సొమ్ముచేసుకున్నట్లు ఆరోపణలు వివస్తున్నాయి. ఈ విషయంలో సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు మిల్లర్లకు నోటీసులు జారీ చేసినా, కేసులు పెట్టిన మిల్లర్లలో చలనం లేదని అధికారులు పేర్కొంటున్నారు. మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బకాయిల విలువ రూ 19 కోట్లు ఉన్నట్లు అధికారుల స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వానికి సీ ఎం ఆర్ సకాలంలో చెల్లించాల్సిన మిల్లర్లు ప్రజాధనాన్ని తమ స్వంతానికి వాడుకున్నారనే విమర్శలు కూడా జోరుగా వినవస్తున్నాయి. జిల్లాలో ఉన్న మొత్తం 47 మిల్లులకు రెండు రైస్ మిల్లుల యజమానులపై అధికారులు కేసులు నమోదు చేసినట్లు తెలుస్తుంది. బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం అవకాశాలు కల్పించినప్పటికీ మిల్లర్లు పెడచెవిన పెట్టడంపై రాజకీయ నాయకులు అండ దండలు లేకపోలేదని ఆరోపణలు ఉన్నాయి. మూడు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శలు కూడా వినవస్తున్నాయి. బకాయిలు వసూలు చేయడంలో సంబంధిత అధికారులు మిల్లర్లకు వంత పాడుతున్నారనే విమర్శలు కూడా వినపడుతున్నాయి.

రూ.5,400 కోట్ల విద్యుత్ భారం మోపేందుకు కుట్ర

ప్రభుత్వ తీరుపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ధ్వజం



కోదాడ, అక్టోబర్ 7(సింగిడి): విద్యుత్ నియంత్రణ మండలి ద్వారా సుమారు రూ. 5,400 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై బలవంతంగా మోపేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆరోపించారు. కోదాడలోని తన నివాసంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరువు పరిస్థితుల్లో రైతులు సాగునీరు, విద్యుత్, యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని, ప్రస్తుతం పంటలను కాపాడుకునేందుకు రైతులు డీజిల్ కోసం రోజూ వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని విమర్శించారు. రైతులు అప్పుల పాలవుతుంటే విద్యుత్ బిల్లుల రూపంలో అదనపు భారం మోపడం సరికాదన్నారు. గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అని చెప్పి, 201 యూనిట్లు దాటితే మొత్తం బిల్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతూనే ప్రభుత్వం అనవసర ఖర్చులు చేస్తోందని విమర్శించారు. కాంట్రాక్టర్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, గురుకుల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందడం లేదని ఆరోపించారు. కోదాడ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం ప్రజలపై అదనపు భారాన్ని మోపితే భవిష్యత్తులో ప్రజా వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం తన నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి ప్రభుత్వానికి ప్రజలు చెంపపెట్టు లాంటి తీర్పు ఇవ్వాలని కోరారు.

రోడ్డుపై బైక్ స్టంట్లు.. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ రచ్చ

ముగ్గురు యువకుల అరెస్ట్



రాజేంద్రనగర్, అక్టోబర్ 7 (సింగిడి): పబ్లిక్ రోడ్లపై నంబర్ ప్లేట్లు లేని బైక్‌లపై ప్రమాదకర రీతిలో స్టంట్లు చేస్తూ, ఆ దృశ్యాలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తూ భయాందోళనలు సృష్టిస్తున్న ముగ్గురు యువకులను అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మంగళవారం రాత్రి అత్తాపూర్ పిల్లర్ నంబర్ 257 (ఫ్లిప్‌కార్ట్ గోడౌన్ సమీపంలో) వద్ద ముగ్గురు యువకులు నంబర్ ప్లేట్లు లేని మూడు హోండా డియో బైక్‌లపై తీవ్ర గందరగోళం సృష్టిస్తూ, అతివేగంతో ప్రాణాంతక స్టంట్లు చేశారు. దీనిపై పెట్రోలింగ్ అధికారి ఖ. అంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అత్తాపూర్ ఎస్ హెచ్ఓ ఎ. సీతయ్య పర్యవేక్షణలో పోలీసులు కేసు (క్రైమ్ నెం. 1072/2026) నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలు, సీసీటీవీ విజువల్స్ ఆధారంగా కాలిగూడకు చెందిన మహమ్మద్ మోహినుద్దీన్ (24), యాకుత్‌పురాకు చెందిన మహమ్మద్ రిజ్వాన్ (21), కాలిగూడకు చెందిన తౌహిద్ (19)లను గుర్తించి బుధవారం అరెస్ట్ చేశారు. నిందితులపై దీమీ, మోటారు వాహనాల (వీఎ) చట్టంలోని వివిధ తీవ్రమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

తల్లిదండ్రులకు, యువతకు పోలీసుల హెచ్చరిక:

లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, సోషల్ మీడియా లైక్స్, రీల్స్ వ్యామోహంలో పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని పోలీసులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పిల్లలతో పాటు తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పబ్లిక్ రోడ్లు, ఫ్లైఓవర్లపై బైక్ రేసింగ్‌లు, స్టంట్లు చేసే వారిపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ సీతయ్య హెచ్చరించారు.

దసరాకు టీజీఎస్ఆర్టీసీ సన్నద్ధం

- **ప్రయాణికుల సంఖ్య కనుగుణంగా ప్రత్యేక బస్సులు నడిపిస్తాం**
- **టీజిఎస్ ఆర్టిసి ఎండి వై నాగిరెడ్డి**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7 (సింగిడి): దసరా పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. బతుకమ్మ, దసరా పండుగలకు తెలంగాణ ఆర్టీసీ 7వేల ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించినట్లు ఆర్టీసీ విసి, ఎండి వైనాగిరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ జోన్ నుంచి మొత్తం 3533 బస్సులు నడుపుతోందని, రీజియన్ల వారిగా ఆదిలాబాద్ 431, నిజామాబాద్ 719, కరీంనగర్ 1175, వరంగల్ 530, ఖమ్మం 678 నడుపుటకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ జోన్ నుంచి 2155 బస్సులు నడుపుతుండగా రీజియన్ల వారిగా మహబూబ్ నగర్ 645, మెదక్ 255, నల్గొండ 815, రంగారెడ్డి 440 బస్సులు నడుపుటకు సంసిద్ధమైనట్లు, గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1312 దసరా పండగ కు ప్రత్యేక సర్వీసు లను నడపాలని టీజీఎస్ ఆర్టీసీ నిర్ణయించినట్లు ఆర్టీసీ ఎండీ తెలిపారు. ప్రధానంగా ఈ నెల 9,10,16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందువలన ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ముందస్తు చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ నెల 25, 26 తేదీల్లో ప్రయాణికులు తిరుగు ప్రయాణ రద్దీకి అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ (నల్ల చెరువు) , ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది.ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనున్నట్లు యాజమాన్యం తెలిపింది.ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. తిరుగు ప్రయాణానికి కావలసిన స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్రప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.5 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. రాష్ట్రప్రభుత్వ జీవో ప్రకారం ప్రతి ప్రధాన పండుగకు 1.5 వరకు టికెట్ ధరలను ఉమ్మడి కార్పొరేషన్గా ఉన్నప్పటి నుండి అమలు చేస్తుంది. టీజీఎస్ఆర్టీసీ ఏర్పడిన నాటి నుండి ప్రతి ప్రధాన పండుగకు దీన్ని అమలు చేస్తుంది.ఈ దసరా పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 1.5 వరకు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయి. ఈ నెల 9, 10,16,17 తేదీలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 25,26 తేదీల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయి. స్పెషల్ బస్సులు మినహా రెగ్యులర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా దసరా కు నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ రెగ్యులర్ , స్పెషల్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుందని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి స్పష్టం చేశారు.టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ ను ఎఫ్ఎస్ఎంఎస్ఎబం.అఅ వెబ్ సైట్ లో బుక్ చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది. దసరా కు స్వంత ఊర్లకు వెళ్లే ప్రయాణీకులు ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లలో సంప్రదించాలని యాజమాన్యం సూచించింది.

అక్రమాలపై లోకాయుక్త సీరియస్



బెజ్జంకి,అక్టోబర్ 07(సింగిడి): మండల పరిధిలోని సర్వే నెంబర్ 606 అక్రమ ఇంటి నంబర్ల రద్దుపై జిల్లా పంచాయతీ అధికారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మార్చి 2026 నాటి విచారణలో హెచ్చరించినా పంచాయతీ అధికారులు నేటికీ గైర్హాజరు.అక్రమ నిర్మాణాల తొలగింపు ఎవిక్షన్ ఆర్డర్ అమలుపై రెవెన్యూ అధికారుల తీరుపై అసహనం.అధికారుల చర్యలు కేవలం కాగితాలకే పరిమితమా క్షేత్రస్థాయిలో కదలని యంత్రాంగం.రెండు కేసుల ఉమ్మడి విచారణ ఈ నెల 15వ తేదీకి 15-10-2026 వాయిదా పూర్తి అమలు నివేదికలతో హాజరుకావాలని లోకాయుక్త ఆదేశం.

విచారణ అనంతరం ఐూూ గారికి లోకాయుక్త ఆదేశాలతో ఫిర్యాదుదారుడి లిఖితపూర్వక లేఖ.

సర్వే నంబర్ 606 లో గల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ పోరంబోకు భూమిలో చోటుచేసుకున్న అక్రమాలపై తెలంగాణ రాష్ట్ర లోకాయుక్త గారు తీవ్ర స్థాయిలో స్పందించినట్లు స్వేరోస్ నెట్‌వర్క్ సిద్దిపేట జిల్లా మాజీ కోఆర్డినేటర్ మరియు ఫిర్యాదుదారుడు ఉప్పులేటి బాబు తెలిపారు.?బుధవారం 07-10-2026 హైదరాబాద్‌లోని గౌరవ లోకాయుక్త న్యాయస్థానంలో సర్వే నంబర్ 606కు సంబంధించి నమోదైన రెండు ప్రధాన ఫిర్యాదులపై కీలక విచారణ జరిగింది.

అక్రమ ఇంటి నంబర్ల రద్దు ఫిర్యాదు సంఖ్య: 1506/2021/దీ1 , గత మార్చి 2026 నాటి విచారణలోనే లోకాయుక్త పంచాయతీ అధికారులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, అధికారులు ఏమాత్రం లెక్కచేయకుండా నేటి విచారణకు కూడా నిర్లక్ష్యంగా గైర్హాజరయ్యారు. అయినప్పటికీ, ఫిర్యాదుదారుడు సమర్పించిన బలమైన ఆధారాలు మరియు తహసీల్దార్ బెజ్జంకి గారు గతంలో రాసిన లేఖ =వట.చీశీ.దీ/176/2023, 26-03-2026ను లోకాయుక్త తీవ్రంగా పరిగణించింది. **సర్వే నంబర్ 606 లోని ఆక్రమణదారులు:**

- లింగాల తిరుపతి అక్రమ ఇంటి నెం: 9-97/11/1
- దయ్యాల బుచ్చయ్య అక్రమ ఇంటి నెం: 9-97/8/జ
- -మ్యాకల మల్లేశ్వరి అక్రమ ఇంటి నెం: 9-97/8/దీ
- పొందిన ఈ అక్రమ ఇంటి నంబర్లను తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం వెంటనే రద్దు చేయాలని ఆదేశించింది.

అక్రమ నిర్మాణాల తొలగింపు ఫిర్యాదు సంఖ్య: 1873/2022/దీ1

- ఇదే సర్వే నంబర్ 606 లోని ప్రభుత్వ స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేసి ఆక్రమణలు తొలగించాలని తహసీల్దార్ బెజ్జంకి గారిని లోకాయుక్త ఇప్పటికే ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా రెవెన్యూ శాఖ సెక్షన్-6 కింద ఎవిక్షన్ ఆర్డర్ తేదీ: 15-09-2026 జారీ చేసినప్పటికీ, నేటికీ క్షేత్రస్థాయిలో ఆక్రమణలు యథాతథంగా ఉండటంపై విస్మయం వ్యక్తమైంది.

ఈ నెల 15న రెండు కేసుల ఉమ్మడి విచారణ

ఈ రెండు కేసులు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నందున, అక్రమ ఇంటి నంబర్ల రద్దు ప్రక్రియను వెంటనే ప్రారంభించి,అక్రమ నిర్మాణాల తొలగింపు చర్యలను పూర్తి చేసి ఈ రెండు కేసులకు సంబంధించిన పూర్తిస్థాయి అమలు నివేదికలతో ఈ నెల 15వ తేదీన 15-10-2026 అధికారులు వ్యక్తిగతంగా హాజరుకావాలని, ఆ రోజే రెండింటిపై ఉమ్మడి విచారణ చేపడతామని గౌరవ లోకాయుక్త స్పష్టం చేసింది. ఆదేశాలు బేఖాతరు చేస్తే బాధ్యులైన అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ప్రభుత్వ భూమిని ఆక్రమించి పొందిన ఇంటి నంబర్లకు చట్టప్రకారం ఎలాంటి న్యాయపరమైన రక్షణ ఉండదు.మార్చి విచారణలోనే కోర్టు హెచ్చరించినా, తహసీల్దార్ లేఖ రాసి 6 నెలలు దాటినా ఐూూ గారు చర్యలు తీసుకోకపోవడం, విచారణలకు హాజరుకాకపోవడం తీవ్ర అలసత్వానికి నిదర్శనం.అలాగే రెవెన్యూ శాఖ ఎవిక్షన్ ఉత్తర్వులు జారీ చేసి నెల కావస్తున్నా క్షేత్రస్థాయిలో కూల్చివేతలు చేపట్టకపోవడంలో సీరియస్ అయ్యింది. హైకోర్టులో ఎలాంటి 'స్టే' లేనప్పటికీ అధికారులు కాలయాపన చేయడం స్పష్టమైన దుర్పరిపాలన 15వ తేదీ నాటికి అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకపోతే న్యాయపోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం.

లిఖితపూర్వక వినతి

విచారణ ముగిసిన వెంటనే, లోకాయుక్త జారీ చేసిన ఆదేశాలను వివరిస్తూ, తక్షణమే అక్రమ ఇంటి నంబర్లను రద్దు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా పంచాయతీ అధికారికి గారికి స్వయంగా లిఖితపూర్వకంగా లేఖ అందజేసినట్లు తెలిపారు.

తుక్కాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



కొల్చారం, అక్టోబర్ 07(సింగిడి): కొల్చారం మండలంలోని తుక్కాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు ఉప సర్పంచ్ ఆర్య రవీందర్ ల ఆధ్వర్యంలో సింధు హాస్పిటల్ హైటెక్ సిటీ హైదరాబాద్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ శిబిరాన్ని ప్రారంభించారు. సింధు హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ పర్యవేక్షణలో గైనకాలజిస్ట్, కార్డియాలజిస్ట్, బిపి, షుగర్, గుండె, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు తో సహా 134 మంది గ్రామీణులు పరీక్షలు చేయించుకున్నారని మార్కెటింగ్ మేనేజర్ అన్నారు.గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మెరుగైన చికిత్స అవసరమైన వారిని సింధు హాస్పిటల్ కు రెఫర్ చేశారు. ఆసుపత్రి చైర్మన్ బండి పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించనున్నట్లు ఆయన అన్నారు. శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్యులు, ఆసుపత్రి సిబ్బందిని గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దుర్గామాత నవరాత్రుల నిర్వహణపై నిర్వాహకులతో పోలీసుల సమావేశం



సికింద్రాబాద్, అక్టోబర్ 7 (సింగిడి): వారసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి వివిధ దుర్గామాత పండల్ నిర్వాహకులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు పాటించాల్సిన నియమ నిబంధనలు, భద్రతా చర్యలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు వివరించారు. అలాగే పండల్ నిర్వాహకులకు ఎదురవుతున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిపై చర్చించారు. నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పోలీసులకు నిర్వాహకులు సహకరించాలని కోరారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను ప్రజలు, నిర్వాహకులు భక్తి, శ్రద్ధతో పాటు శాంతియుతంగా నిర్వహించుకోవాలని, పోలీసుల సూచనలు మరియు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు విజ్

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

Singidi గురువారం 8-10-2026

పత్తికి రూ.8,600 గరిష్ట ధర

మార్కెట్ యార్డుకే పత్తిని తీసుకురావాలి: చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న–సదానందం



జమ్మికుంట, (సింగిడి): జమ్మికుంట కాటన్ మార్కెట్ యార్డు కు సోమవారం రైతులు 32 ట్రాలీల్లో 158 క్వింటాళ్ల కొత్త పత్తిని విక్రయా నికి తీసుకురాగా, వేలంలో క్వింటాల్‌కు గరిష్టంగా రూ. 8,600 ధర పలికింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న–సదానందం మాట్లాడుతూ రైతులు పత్తిని శుభ్రపరిచి నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి మంచి ధర పొందాలని సూచించారు. దళారులకు తక్కువ ధరలకు విక్రయించి నష్టపోవద్దని, ధర లేదా తూకంలో సమస్యలు ఉంటే మార్కెట్ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం అడ్తి వ్యాపారులతో సమావేశం నిర్వహించి రైతులకు పోటీ ధర కల్పించాలని, విక్రయించిన రోజే డబ్బులు, తక్‌పట్టి ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ. 8,667 మద్దతు ధర కంటే తక్కువ ధర వస్తే కపాస్ కిసాన్ యాప్ ద్వారా సీసీఐ కి విక్రయించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, మార్కెట్ సిబ్బంది, అడ్తి వ్యాపారులు పాల్గొన్నారు.

గ్రామీణ ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

సాతారంలో ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభం ప్రజారోగ్యమే ప్రభుత్వ ప్రాధాన్యత: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





మల్లాపూర్, (సింగిడి): మల్లాపూర్ మండలం సాతారం గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, వెలమ సంక్షేమ కార్పొ రేషన్ చైర్మన్ జువ్వాడి నర్సిం గారావు కలిసి బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల కు ప్రాథమిక వైద్య సేవలు గ్రామస్థా యిలోనే అందిం చడ మే ప్రభుత్వ లక్ష్యమ న్నారు. ఆరోగ్య పరీక్షలు, ప్రాథమిక చికిత్స, వైద్య నల హాలు అందుబాటులో ఉంటాయని తెలి పారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే ముందు గానే గుర్తించి నివారించడం ముఖ్యమని మంత్రి అన్నా రు. మహిళలు, గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధు లతో బాధప డుతున్నవారికి సకాలంలో వైద్య సేవలు అందేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని ఆదేశించారు. అనం తరం కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడు తూ ఉప కేంద్రం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ఉప కేంద్రం పనితీరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. జువ్వా డి నర్సింగా రావు మాట్లాడుతూ సాతా రం ప్రజలకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగకర మన్నా రు. సాతారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగక రమైన సదుపాయమని తెలిపారు. ప్రాథమిక వైద్యం కోసం ఇతర ప్రాంతా లకు వెళ్లాల్సిన పరిస్థితి తగ్గుతుందని, ప్రజలు అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డీఎం అండ్ హెచ్ఓ సుజాత, జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ దినేష్, మల్లాపూర్ వైద్యాధికారి డాక్టసరితవాహి ని, మండ ల తహసీల్దార్ శ్రీనివాస్, ఎం ఎల్ హెచ్ పి సరిత, సాతరాం సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్, రేగుంట మాజీ సర్పం చ్ రంగు రామ గౌడ్, పుం డ్ర శ్రీనివాస్, కోటగిరి ఆనంద్, వెంక ట్రావుపేట్ సర్పంచ్ కనుముల వెంక టేష్, సంబం ధిత అధికారులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతిని ధులు, గ్రామస్థులు తది తరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోటీ పరీక్షలపై అవగాహన

ప్రణాళికాబద్ధమైన ప్రిపరేషన్ ప్రారంభించండి విశ్రాంత సహాయ ఆచార్యులు డాక్టర్ వంగల శ్రీనివాస్



జమ్మికుంట, (సింగిడి): జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో గణిత విభాగం ఆధ్వర్యం లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ అధ్యక్షతన బుధవారం పోటీ పరీక్షలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత సహాయ ఆచార్యులు డాక్టర్ వంగల శ్రీనివాస్ హాజరై ప్రసంగిస్తూ మారుతున్న కాలానికి –అనుగుణంగా ప్రణాళికాబద్ధమైన ప్రిపరేషన్ ప్రారంభించాలని విద్యార్థులు పోటీ పరీక్షలపై పూర్తి అవ గాహన కల్పి ఉండటం ఎంతో అవసరం అని అన్నారు. ఏదైనా పోటీ పరీక్ష కు సిద్ధమయ్యే ముందు ఆ పరీక్షకు సంబంధించిన సిలబస్ మరియు పరీక్షాసరళిని పుర్తిగా అర్థం చేసుకోని, పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి అర్థమెటిక్, రీజనింగ్ – అనేవి కిలక పాత్ర పోషిస్తాయని అందుకు ప్రణాళికాబద్ధమైన ప్రిపరేషన్ రోజుకు 6 నుండి 8 గంటల పాటు నిలకడగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓదెలు కుమార్, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ గణేష్, అకడమిక్ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఖ రాజేంద్రం, గణిత శాస్త్రం అధ్యాపకులు లోఖండే రవీందర్, అధ్యాపకులు డాక్టర్ శ్యామల, డాక్టర్ మాధవి, ఉమా కిరణ్, కిరణ్ కుమార్, డాక్టర్ రవి, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రాజ్ కుమార్, మమతా,డాక్టర సుస్మా , డాక్టర్ రవి ప్రకాష్, డాక్టర్ స్వప్న, ప్రశాంత్ , అరుణ్ రాజ్, శ్రీకాంత్, విద్యార్థులు వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలపై విద్యార్థులు దృష్టి సారించాలి

క్రీడలను పాఠ్యాంశ ప్రణాళికలో భాగం చేయాలి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి



కరీంనగర్, (సింగిడి): విద్యార్థులు చదువు తో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి అన్నారు. క్రీడలను పాఠ్యాంశ ప్రణాళికలో భాగం చేసి, చక్కటి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయుల ద్వారా వివిధ క్రీడల్లో శిక్షణ ఇప్పించాలని పేర్కొన్నారు. కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాల విద్యార్థులు పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్–14 బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ,టేబుల్ టెన్నిస్‌కు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ క్రీడను ఆడటం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు ఏకాగ్రత, ఆలోచనా విధానం మెరుగుపడతాయని అన్నారు. పాఠశాల స్థాయిలోనే నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శిక్షణ అందిస్తూ విద్యార్థులను వివిధ పోటీలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇటీవల పెద్దపల్లి జిల్లాసుల్తానాబాద్‌లో నిర్వహించిన అండర్–14 బాలబాలికల టేబుల్ టెన్నిస్ జోనల్ స్థాయి పోటీల్లో ఆల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులు కళ్యాణం సహస్రసాయి, హంసికా మణి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించి, జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు మహిళా సంఘానికి నూతన కమిటీ

అధ్యక్షురాలిగా తోట స్వప్న రవీందర్ ఎన్నిక



జమ్మికుంట, (సింగిడి): జమ్మికుం ట పట్టణంలోని మోతు కులగూడెంలో మున్నూ రు కాపు మహిళా సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా తోట స్వప్న రవీందర్, కార్యదర్శిగా పొనగంటి విజయ, కోశాధికారిగా పొనగంటి స్వప్న ఎన్నికయ్యారు. ఉపా ధ్యక్షురాలిగా పొనగంటి వాసవి, సహాయ కార్యద ర్శిగా పొనగంటి ఉమాదేవి ఎన్నిక య్యారు. కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా జమ్మికుంట పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు పొన గంటి రాము, పొనగంటి విష్ణు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు తోట స్వప్న రవీందర్ మాట్లాడుతూ.. మున్నూరు కాపు మహిళా సంఘానికి లిలి'జై దుర్గా భవాని'లిలిగా నామకరణం చేసినట్లు తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ, తనకు అప్పగించిన బాధ్యత లను సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన మున్నూరు కాపు మహిళలు, కులబాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

రాహుల్, ప్రియాంకల అరెస్టు అప్రజాస్వామికం

ఓటర్ల జాబితాలపై సందేహాలకు ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు



కరీంనగర్, (సింగిడి): ఓటర్ల జాబితాల సవరణ పేరుతో ఎన్ని కల ప్రక్రియపై ప్రజల్లో అనుమా నాలు తలెత్తే పరిస్థితులను కాంగ్రెస్ సహిం చదని ఆ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియో జకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేంద ర్‌రావు అన్నారు. ఓటర్ల హక్కులపై ప్రశ్నిస్తూ నిరసన తెలిపిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగో పాల్‌తో పాటు ఇండియా కూటమి ఎంపీల అరెస్టును ఆయన ఖండించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ, ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించే హక్కు అని, ఓటర్ల జాబితాలపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న సందేహాలకు ఎన్నికల సంఘం సమగ్రంగా సమాధానం చెప్పా లని డిమాండ్ చేశారు. ప్రశ్నించిన నాయ కులను అరెస్టు చేయడం సమస్యకు పరిష్కారం కాదన్నారు. ఎన్నికల ప్రక్రియ పై ప్రజలకు విశ్వాసం కలిగేలా ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో వ్యవ హరించాలని కోరారు. ఓటర్ల జాబి తాల సవరణ నుంచి ఎన్నికల ఫలితాల వరకు ప్రతి దశలోనూ నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు ఆయన ప్రజలకు సమాధానం చెప్పాలని, పదవికి రాజీనా మా చేయాలని రాజేందర్‌రావు డిమాండ్ చేశారు. రాహుల్, ప్రియాంక, ఇండియా కూటమి ఎంపీలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా ప్రజా స్వామ్యం, ఓటు హక్కు పరిరక్షణ కోసం పోరాడుతు న్నారని అన్నారు. ప్రతిపక్షాలకు ప్రశ్నించే హక్కు ఉందని, అరెస్టులు, నిర్బంధాలతో ఆ హక్కును అణచివేయడం సరికాదన్నా రు. ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే ఓటు హక్కు, పారదర్శక ఓటర్ల జాబితా లు, ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసం అవసరమని పేర్కొన్నారు. ఈ అంశాలపై కాంగ్రెస్ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

మెనూ ప్రకారం భోజనం అందించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం



మల్లాపూర్, (సింగిడి): మల్లాపూర్ మండలంలోని గిరిజన మినీ గురుకులం, టీజీ మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు. విద్యార్థుల హాజరు, బోధన, వసతి, పారిశుద్ధ్యం, తాగునీరు, భోజన సౌకర్యాలను తనిఖీ చేశారు. గిరిజన మినీ గురుకులం పాఠశాలలో బుధవారం మెనూలో చికెన్, బగారా రైస్ ఉండగా సాదా రైస్, సాంబార్ వడ్డించడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఆయ న, నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని, విద్యా ర్థుల భద్రత, పాఠశాల పరి శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికా రులకు సూచించా రు. విద్యార్థుల హాజరు, ఉపా ధ్యాయుల హాజరు, బోధనా ప్రమాణాలను నిరం తరం పర్యవేక్షిం చాలని, విద్యార్థులలో విద్యా సామ ర్థ్యాలు పెంపొందించేలా ప్రత్యేక దృష్టి సారిం చాలని అధికారులకు సూచించారు. పాఠ శాల లో విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పల్లికొండ నరేష్, డీఈవో కె. రాము, ఎంఈఓ కేతిరి దామోదర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ భూమేష్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అనుచిత స్పర్శను గుర్తించి అప్రమత్తంగా ఉండాలి

బాలికలకు మంచి స్పర్శ, చెడు స్పర్శపై అవగాహన అవసరం విశ్రాంత ప్రిన్సిపాల్, సామాజిక కార్యకర్త లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి



కరీంనగర్, (సింగిడి): బాలికలు, యువ తులు మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను గుర్తించి అనుచిత స్పర్శ వెనుక ఉన్న దురుద్దేశాలను పసి గట్టాలని ప్రముఖ రచయిత, వక్త, విశ్రాంత ప్రిన్సిపాల్, సామాజిక కార్యకర్త లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధు సూదన్‌రెడ్డి అన్నారు. కరీంనగర్ ప్రభుత్వ అంధుల పాఠశాలలో ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల లియో క్లబ్, శాతవాహన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన 'మంచి స్పర్శ–చెడు స్పర్శ' అవగాహన కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిచయ స్తులై నా, అపరిచితులైనా ఎవరైనా అనుచితంగా తాకితే అప్రమత్తమై వారి నుంచి దూరంగా వెళ్లాలని సూచిం చారు. శరీరంలోని సున్నితమైన భాగాలను అనుమతి లేకుండా తాకడం, నిమరడం వంటి చర్యలను చెడు స్పర్శగా గుర్తించాలని, అలాంటి అనుభవం ఎదురైతే వెంటనే విశ్వసనీయమైన పెద్దలకు తెలియజేయాలని చెప్పారు. బాలికలకు చిన్న వయసు నుంచే ఇలాంటి అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల చైర్మన్ వి. రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ, బాలికల భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అన్ని విద్యాసంస్థల్లో ఇలాంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచిం చారు. కార్యక్రమంలో లియో క్లబ్ సభ్యులు అంధ బాలికలకు మంచి స్పర్శ–చెడు స్పర్శను గుర్తించే విధానం, అనుచిత స్పర్శ ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రయోగాత్మకంగా వివరించారు. రుతుస్రావ సమయంలో పాటించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, దైనందిన జీవితంలో సానుకూల మార్పులపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. మహేందర్, ఎన్. వేణుగోపాల్, అంధుల పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రమేశ్, ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు. లియో క్లబ్ అధ్యక్షురాలు సాక్షిత, కార్యదర్శి కె. వర్షిణి, కోశాధికారి నవ్యశ్రీ నేతృత్వంలో 22 మంది సభ్యులు పాల్గొన్నారు.

ఏడవ వార్డులో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ఏఈ కి వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్ ఫెరోజ్ త్వరలో సమస్య పరిష్కరిస్తామని హామీ



జమ్మికుంట, (సింగిడి): జమ్మి కుంట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించా లని కోరుతూ స్థానిక కౌన్సిలర్ ఫెరోజ్ పట్టణ విద్యుత్ శాఖ ఏఈకి వినతిపత్రం అందజే శారు. వార్డులోని పలు వీధుల్లో విద్యుత్ స్తంభాలు పాతబడి వంగిపోయి ఉండటంతో పాటు సింగిల్ లైన్ వైర్లు సైతం శిథిలావస్థకు చేరి వేలా డుతున్నాయని తెలిపారు. వర్షాలు, ఈదురుగా లుల సమయంలో వైర్లు తెగిపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, తరచూ లో–వోల్టేజ్ (హాఫ్ కరెంట్) సమస్య తలెత్తడంతో ఇళ్లలోని విద్యుత్ పరికరాలు దెబ్బతింటున్నాయని ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాత విద్యుత్ స్తంభాలను తొలగిం చి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు, పాత లైన్ల స్థానంలో కొత్త విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని కోరారు. కౌన్సిలర్ ఫెరోజ్ వినతిపై విద్యుత్ శాఖ ఏఈ సానుకూలంగా స్పందించి, సమస్యను పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఫిరోజ్ పేర్కొన్నారు.

యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అట్టహాసంగా హిడెన్ కేఫ్ ప్రారంభం



జమ్మికుంట, (సింగిడి): జమ్మికుంట పట్టణంలోని 30వ వార్డులో శ్రావణ్ రెడ్డి నూతనంగా ఏర్పా టు చేసిన హిడెన్ కేఫ్‌ను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రస్తు త పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో సొంత కాళ్లపై నిలబడి జీవించాలనే ఉద్దేశంతో శ్రావణ్ రెడ్డి కేఫ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యువత స్వయం ఉపాధి వైపు అడుగు లు వేస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందా రాజు, పోల్నేని వేణుగోపాల్, మంద రాజేశ్, గడ్డం దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు పారమిత విద్యార్థులు

జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానాలు, తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



కరీంనగర్, (సింగిడి): తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న 70వ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఇటీవల కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి జూడో పోటీల్లో పదో తరగతి విద్యార్థులు ఎ. శశ్విత్‌రెడ్డి (81 కిలోల విభాగం), వి. కుషాల్ (90 కిలోలకు పైబడిన విభాగం) అండర్–17 బాలుర విభాగంలో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాలు సాధించారు. దీంతో హనుమకొండలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి జూడో పోటీలకు వారు అర్హత సాధించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, వినోద్‌రావు, కె. హన్మంతరావు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రవీంద్ర పాత్రో, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్. రాజు, గోలి సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ జన్మదిన వేడుకలు

తెలంగాణ చౌక్‌లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల కృపాసాగర్



కరీంనగర్, (సింగిడి): రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా రవాణా ప్రాధికార సంస్థ సభ్యుడు పడాల రాహుల్ జన్మదిన వేడుకలను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల కృపాసాగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ తెలంగాణ చౌక్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, కార్పొరేటర్ ఆకుల ఉదయ్, యువజన కాంగ్రెస్ మాజీ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి రాహుల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పరి విశాల్, కొత్తపల్లి మండల అధ్యక్షుడు కొక్కు సందీప్, జిల్లా ప్రధాన కార్యదర్శులు జూప శ్రావణ్‌రెడ్డి, అర్జున్ గౌతమ్, మునిగంటి హరీశ్, కిరణ్ యాదవ్, సామ్రాట్ చింటూ, రాష్ట్ర సామాజిక మాధ్యమాల ప్రధాన కార్యదర్శి అనురాగ్ దాసరపు, ఎన్ఎస్‌యూఐ అసెంబ్లీ అధ్యక్షుడు సుఫియాన్, పట్టణ అధ్యక్షుడు ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం
కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
వరంగల్ డిసిసి అధ్యక్షులు ఆయూబ్



వరంగల్, (సింగిడి): కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని, ఎన్నికల అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్ గారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వరంగల్ పోచమ్మ మైదాన్ సర్కిల్ నుంచి కాశీబుగ్గ అంబేద్కర్ జంక్షన్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వరంగల్ డీసీసీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ జాన్సీ రెడ్డి గారు, కూడా చైర్మెన్ గుండు సుధారాణి గార్లతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత పవిత్రమైనదని, ప్రజల ఓటు హక్కుకు భంగం కలిగించే ఏ చర్యనైనా తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. ఓటు చోరీ, ఎన్నికల అక్రమాలకు సంబంధించిన ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం పారదర్శకంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉందని, ఆ విశ్వాసానికి భంగం కలిగించే పరిణామాలు చోటుచేసుకుంటే ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటానికి దేశ ప్రజల మద్దతు ఉందని, ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఐక్యంగా ఉద్యమిస్తారని తెలిపారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని, అవసరమైతే ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకుని అరెస్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ యూత్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేశ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా,నియోజకవర్గ,మండల,డివిజన్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అఖిలపక్ష నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రపంచంలోనే 4వ పెద్దది ఐఎఎఫ్

భారత వైమానిక దళ దినోత్సవం



భారత వైమానిక దళ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 8న నిర్వహించ బడుతుంది. భారతీయ వైమానిక దళం (ఇండియన్ ఎయిర్ ఫోర్స్) 1932, అక్టోబరు 8వ తేదీన స్థాపించబడి ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద వైమానిక దళంగా పేరు పొందింది. అంతటి శక్తివంతమైన వైమానిక దళం యొక్క సేవలను గుర్తిస్తూ ప్రతిఏటా అక్టోబర్ 8న భారత వైమానిక దళ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. 1932, అక్టోబర్ 8న ఏర్పడిన భారత వైమానిక దళం బ్రిటీష్ తరపున రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్నది. దానికి గుర్తుగా 1945లో రాయల్ భారత వైమానిక దళంగా మార్చబడింది. 1950లో గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన తరువాత భారత వైమానిక దళంగా రూపాంతరం చెందింది. 1933 ఏప్రిల్ 1న భారత వైమానిక దళానికి తొలి ఎయిర్‌క్రాఫ్ట్ వచ్చింది. తొలినాళ్ళలో కేవలం ఐదు మంది పైలట్స్, ఒక ఆర్ఏఎఫ్ మాత్రమే ఉండేవారు. మొత్తం ఐదు ఆపరేషనల్ కమాండింగ్ కేంద్రాలను కలిగిన ఐఎఎఫ్‌కు 1,130 కంబోట్ 1,700 నాన్ కంబోట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు ఉన్నాయి. ప్రపంచం లోనే నాలుగో అతిపెద్ద వాయు సేనగా భారత వైమానిక దళం పేరు గడించింది. తనకు అవసరమైన సిబ్బందికి అధునాతన శిక్షణ ఇచ్చుకోవడం లోను, అధునాతన యంత్ర సామాగ్రిని సమకూర్చు కోవడం లోను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ముందంజలో ఉండటమే కాకుండా.. ప్రపంచ దేశాలతో పోటీ పడుతోంది. ఇండియన్ ఎయిర్ ఫోర్సుకు తొలి ఐదుగురు పైలట్స్‌గా విధులు నిర్వహించిన ఘనత హరీష్ చంద్ర సిర్మార్, సుబ్రొతో ముఖర్జీ, భూపేంద్ర సింగ్, అజాద్ భక్షా అవాన్, అమర్జీత్ సింగ్‌లు వైమానిక చరిత్ర పుటల్లో నిలిచి పోయారు. ఆ తర్వాత సుబ్రతో ముఖర్జీ తొలి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. తర్వాత రెండో ప్రపంచ యుద్ధానికి ముందు.. అంచలం చెలుగా మరింత మంది సిబ్బందిని ఐఎఎఫ్ నియమించు కుంది. వారిలో ఇంజనీర్, కే.కే.ముజుందర్, నరేంద్ర, దల్జీత్ సింగ్, హెన్రీ రంగనాథన్, ఆర్.హెచ్.డి సింగ్, బాబా మెహర్ సింగ్, ఎస్.ఎన్.గోయల్, ప్రిత్‌పాల్ సింగ్, అర్జన్ సింగ్‌లు అగ్రగణ్యులు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో భారత వాయుసేన క్రీయాశీలక పాత్రను పోషించింది. తొలి వైమానిక దళ దాడి అర్కన్ ప్రాంతంలోని జపనీస్ సైనిక స్థావరంపై జరిపింది. ఈ యుద్ధం తర్వాత ఐఎఎఫ్‌ను అంచలం చెలుగా వృద్ధి చెందింది. యూఎస్‌కు చెందిన వుల్టీ వెంగీయన్స్, బ్రిటీష్ హాకర్ హరీకేన్, వెస్ట్‌లాండ్ లైసందర్ వంటి అధునాతన ఎయిర్ క్రాఫ్ట్‌లు ఐఎఎఫ్‌లో వచ్చి చేరాయి. అంతేకాకుండా.. భారతావనిపై పొరుగు దేశాలు దాడికి తెగబడినపుడల్లా భారత వాయుసేన కీలక పాత్ర పోషించింది.
ముఖ్యంగా.. 1960లో ఏర్పడిన కాంగో సంక్షోభ సమయంలోను, 1962లో జరిగి ఇండో-చైనా పోరు సమయం లోను, కాశ్మీర్ కోసం 1965లో పాకిస్తాన్‌తో జరిగి యుద్ధ సమయంలోను, 1971లో జరిగిన బంగ్లాదేశ్ విముక్తి పోరాటం లోను, 1984లో జరిగి ఆపరేషన్ మేఘదూత్ లోను, 1988లో ఆపరేషన్ కాక్టస్ లోను, 1999లో జరిగిన ఆపరేషన్ సఫేద్ సాగర్ (కార్గిల్ వార్) సమయాల్లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సేవలు ప్రశంసనీయం.
భారత వైమానిక దళంలో ప్రస్తుతం ఉన్న ఎయిర్ క్రాఫ్ట్‌లలో మిగ్-21, హాల్-హెచ్‌జెటి - 36, హెచ్‌జెటి-16 కిరణ్, హెచ్‌పిటి-32 దీపక్, ఇయూషిన్ ××-78 ఎంకెఎల్, ఇయూషిన్ ××-76, అంటోనోవ్ ఎఎన్-32, అవ్రో-748, డిఓ-228, ఇఆర్‌జె-135, బోయింగ్ -737, ఎంఐ-8, ఎంఐ-17, ఎంఐ-35, ఎంఐ-26, హెచ్‌ఎఎల్ చేతక్, హెచ్‌ఎఎల్ చీటా, హెచ్‌ఎఎల్ ధ్రువ్, సుకోయ్-30, మిరజ్-2000, మిగ్-29, జగర్, మిగ్-27, మిగ్-23 తేజాస్, హెచ్‌ఎఎల్ లైట్ కంబోట్ హెలికాప్టర్, బహళ రవాణా, ఐఎల్-76 రకం ఎయిర్ క్రాఫ్ట్‌లతో పాటు. స్వదేశ ఎయిర్‌క్రాఫ్ట్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ సంస్థ హాక్ ఎంకే-132 రకం వంటి పలు రకాలు వాయుసేన అమ్ముల పొదిలో ఉన్నాయి. 1.70 లక్షల మంది సిబ్బందితో, 1300 విమానాలతో భారత వైమానిక దళం ప్రపంచం లోనే నాలుగవ పెద్ద వైమానిక దళంగా ప్రసిద్ధి పొందింది.
భారత వైమానిక దళంలో ఐదు ఆపరేషన్ కమాండ్‌లు, రెండు ఫంక్షనల్ కమాండ్‌లు ఉన్నాయి. ఆపరేషన్ కమాండ్‌లు: 1.సెంట్రల్ ఎయిర్ కమాండ్, అలహా బాద్; 2.ఈస్టర్ న్ ఎయిర్ కమాండ్, షిల్లాంగ్; 3.సదరన్ ఎయిర్ కమాండ్, తిరువనంత పురం; 4.సౌత్ వెస్టర్న ఎయిర్ కమాండ్, గాంధీనగర్; 5.వెస్టర్న ఎయిర్ కమాండ్, న్యూఢిల్లీ; డిఫెన్స్ రీసెర్చ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. దీన్ని 1958లో ఏర్పాటు చేశారు. ఈ సంస్థ క్షిపణులను తయారు చేయడంలో ప్రధానపాత్ర వహిస్తుంది. మన దగ్గర ఉన్న క్షిపణుల్లో బ్రహ్మోస్.. సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి. ఇది ధ్వని కంటే వేగంగా ప్రయాణిస్తుంది. దీన్ని భారత్, రష్యాలు సంయుక్తంగా నిర్మించాయి. భారతదేశం లోని బ్రహ్మపుత్ర, రష్యాలోని మాస్కోవా నది పేర్ల మీద ఈ క్షిపణికి బ్రహ్మోస్ అని పేరు పెట్టారు. దీని పరిధి 290 కిలోమీటర్లు. ఇది 2.5 నుంచి 2.8 మ్యాక్ వేగంతో ప్రయాణిస్తుంది.
నిర్భయ్ అనే సబ్‌సోనిక్ క్షిపణి.. ధ్వని వేగం (1 మ్యాక్) కంటే తక్కువ వేగంతో ప్రయాణిస్తుంది. దీని పరిధి 1,000 కి.మీ. భారత దేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత పాకి స్తాన్‌తో 1947, 1965, 1971, 1999లలో నాలుగుసార్లు యుద్ధాలు చేసింది. 1971లో పాకిస్తాన్‌ను ఓడించి, బంగ్లాదేశ్ ఏర్పాటుకు కారణమైంది. 1962లో చైనాతో యుద్ధం చేసింది.
భారత రక్షణ వ్యవస్థలో త్రివిధ దళాలు ఉన్నాయి. అవి.. సైనిక దళం, వైమానిక దళం, నావికా దళం. భారత రక్షణ దళాల అధిపతి (సుప్రీం కమాండర్) రాష్ట్రపతి. రక్షణ దళాలు కేంద్ర రక్షణ శాఖ మంత్రి ఆధీనంలో ఉంటాయి. ప్రస్తుత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్. త్రివిధ దళాల ప్రధాన కార్యాలయాలు న్యూఢిల్లీలో ఉన్నాయి.

రాము కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

రోడ్డు ప్రమాదాల నివారణకు
పటిష్ట చర్యలు చేపట్టాలి



సంగారెడ్డి బ్యూరో, (సింగిడి): రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టి, ప్రమాద మరణాలను తగ్గించాలని రాష్ట్ర డీజీపీ సి వి ఆనంద్, రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబరితి, సూచించారు. రోడ్డు భద్రతపై సుప్రీంకోర్టు కమిటీ సమీక్ష నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ, రవాణా శాఖ కమిషనర్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రంగారెడ్డి, మేడ్చల్--మల్కా జిగిరి, సంగారెడ్డి, హనుమకొండ, వరంగల్, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లాల వారీగా సమగ్ర రోడ్డు భద్రతా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలు, బ్లాక్‌స్పాట్లను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని, అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ప్రమాదాల అనంతరం తక్షణ వైద్య సేవలు అందేలా పోలీస్, ఆరోగ్య, 108 సేవల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు. రోడ్డు భద్రతకు సంబంధించిన అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, జిల్లా వారీగా చేపట్టిన చర్యలు, పురోగతి, తదుపరి కార్యాచరణతో కూడిన జిల్లా వారీ నివేదికను సిద్ధం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంగారెడ్డి కలెక్టరేట్ వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్యరెడ్డి, అడిషనల్ కలెక్టర్ పాండు, డి ఎం ఎం హెచ్ ఓ, ఆర్ అండ్ బి, ఎన్ హెచ్ ఎ ఐ, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వన్ డే- వన్ వర్డ్ కార్యక్రమంలో మురుగు నీటిని పరిశీలించిన డీసీ, లక్ష్మారెడ్డి



రాజేంద్రనగర్, (సింగిడి): నార్సింగి సర్కిల్ గండిపేట డివిజన్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో బుధవారం 'వన్ డే – వన్ వార్డ్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి గ్రామంలో పర్యటించి స్థానికంగా ఉన్న మురుగునీటి కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు డీసీని కలసి పలు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ప్రధానంగా ఫిరంగినాలా లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని, భూగర్భ మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని,దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, రాకపోకలకు ఇబ్బందిగా మారిన 1.5 కిలోమీటర్ల మేర నూతన రోడ్డును మంజూరు చేయాలని కోరారు. ప్రజల విజ్ఞప్తులపై డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించి, స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యల తీవ్రతను తెలుసుకున్నారు. ప్రాధాన్యతా క్రమంలో, సాంకేతిక సాధ్యమాధ్యమాలను బట్టి అందుబాటులో ఉన్న వనరుల ద్వారా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, గుర్తించిన ప్రాంతాలను సంబంధిత ఇంజినీరింగ్, శానిటేషన్, ఫీల్డ్ సిబ్బంది వెంటనే పరిశీలించి అంచనాలు తయారు చేసి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నె గండయ్య ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామేశ్వరం నరసింహ, మాజీ కౌన్సిలర్ గున్నల అమరేందర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ తోలుకోటి కృష్ణ, గండిపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె నరేందర్ ముదిరాజ్, పసుల ఉపేందర్ ముదిరాజ్ లతో పాటు ఏఈ సంతోష్, బిల్ కలెక్టర్ రవీందర్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ ప్రభాకర్, శానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం, వర్క్ ఇన్స్పెక్టర్ శేఖర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు, సీటు చోరీ చరిత్ర కాంగ్రెస్‌దే

ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ సంస్థ
తప్పులుంటే న్యాయస్థానాలను ఆశ్రయించాలి
కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం ఉంది
కేంద్ర హోంశాఖ సహాయ
మంత్రి బండి సంజయ్ కుమార్





కరీంనగర్, (సింగిడి): ఓటు, సీటు చోరీకి తెరలేపిన చరిత్ర కాంగ్రెస్‌కే ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీకి ఓటు, సీటు చోరీ చేయాల్సిన అవసరం లేదని అన్నారు. మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని కరీంనగర్‌లో నిర్వహించిన 'సేవా జ్యోతి' కార్యక్రమం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశ సేవే లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ సాధించేందుకు కృషి చేస్తున్నారని బండి సంజయ్ అన్నారు. యువత రాజకీయ ప్రచారాలను నమ్మి మోసపోకుండా మోదీ రాజకీయ నేపథ్యం, దేశానికి అందించిన సేవలను పరిశీలించాలని సూచించారు. మోదీకి వ్యక్తిగత ఆస్తులు, వారసత్వ రాజకీయాలపై ఆసక్తి లేదని, దేశ ప్రజలే ఆయన కుటుంబమని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థ అని, అది భారతీయ జనతా పార్టీకి చెందిన సంస్థ కాదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్‌పై అభ్యంతరాలుంటే న్యాయస్థానాలను ఆశ్రయించాలని సూచించారు. రాజ్యాంగ సంస్థలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు మరణించినవారు, అనర్హుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. పెద్ద సంఖ్యలో నకిలీ ఓట్లు ఉన్నాయని గతంలో కాంగ్రెస్ నేతలే ఆరోపించారని గుర్తుచేశారు. ఓటర్ల జాబితా సవరణను చేపడితే అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు. దేశ తొలి ప్రధాని ఎంపిక సందర్భాన్ని ప్రస్తావిస్తూ, ఓటు, సీటు చోరీకి కాంగ్రెస్ అప్పుడే నాంది పలికిందని బండి సంజయ్ ఆరోపించారు. మోదీకి రాజకీయ ప్రయోజనాల కోసం అక్రమాలకు పాల్పడాల్సిన అవసరం లేదని, ఆయన దేశ సేవకు అంకితమైన కర్మయోగి అని అన్నారు. కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది రాజకీయ నాటకమేనని ఆరోపించారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే ధైర్యం కాంగ్రెస్‌కు లేదని, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు హామీలపై పోరాడే సత్తా బీఆర్ఎస్‌కు లేదని విమర్శించారు. రెండు పార్టీల మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. తనకు బీజేపీ ఎన్నో పదవులు, అవకాశాలు కల్పించిందని, పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదని బండి సంజయ్ అన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా స్వీకరిస్తానని, కార్యకర్తగా పార్టీ కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు,మాజీ ఏంఎల్ఏ బోడిగే శోభ, జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సి.పి.ఆర్ పై అవగాహన కార్యక్రమం

అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు సిపి ఆర్ అవగాహన అవసరం: ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి బ్యూరో , (సింగిడి): జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు సంగారెడ్డి ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సి.పి.ఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. శశికర్ పోలీస్ సిబ్బందికి సి.పి.ఆర్ విధానంపై అవగాహన కల్పించారు. గుండెపోటు, ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తి శ్వాస ఆగిపోయినప్పుడు, వైద్య సాయం అందేలోపు ప్రాణాలను కాపాడేందుకు సి.పి.ఆర్ ఎలా చేయాలో సిబ్బందికి ప్రాథమిక శిక్షణ అందించారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితుడి పరిస్థితిని గుర్తించడం, వెంటనే స్పందించడం, అత్యవసర వైద్య సేవలకు సమాచారం అందించడం, వైద్య సాయం అందే వరకు సి.పి.ఆర్ వంటి ప్రాథమిక ప్రాణరక్షణ చర్యలు చేపట్టడం వంటి అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులను తరచుగా ఎదుర్కొనే అవకాశం ఉన్నందున ప్రాథమిక ప్రాణరక్షణ నైపుణ్యాలపై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఎస్ఐ సాయిలూ, రాములు, గోపీ చౌహాన్తో పాటు ట్రాఫిక్ సిబ్బంది, డబ్ల్యూపీఎస్ ఇన్స్పెక్టర్ మహేష్, డబ్ల్యూపీఎస్ ఎస్ఐ పూలాబాయి మరియు సిబ్బంది పాల్గొని సి.పి.ఆర్ శిక్షణ పొందారు.

నకిలీ జిపిఏతో రూ.కోట్ల విలువైన భూముల అక్రమ లావాదేవీలు

ఐదుగురు నిందితుల అరెస్ట్,
పలువురు అనుమానంపై విచారణ



కీసర, (సింగిడి): కీసర సర్కిల్, కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ జిపిఏతో తప్పుడు స్థిరాస్తి పత్రాలను ఉపయోగించి విలువైన భూములను అక్రమంగా విక్రయించిన కేసులో ఐదుగురు నిందితులను కీసర పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి క్రైం నెం. 414/2025 కింద దీనిలోని పలు సెక్షన్లతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కీసర పోలీసులు వివరాల ప్రకారం...కీసర మండలం చీర్యాల గ్రామంలోని సర్వే నంబర్ 94లో ఉన్న సుమారు 18 ఎకరాల 19 గుంటల భూమికి సంబంధించి ఈ అక్రమ లావాదేవీలు జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అసలు యజమానుల పేర్లతో నకిలీ జిపిఏ సృష్టించి, దానిని ఆధారంగా చేసుకుని పలు ప్లాట్లకు సేల్ డీడ్‌లు రిజిస్టర్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. దర్యాప్తులో భాగంగా బసరికారి శ్రీనివాస్ రావు, బార్లపాటి ఆనంద్, బొర్రా వెంకటేష్, మిర్ సాదిక్ అలీ, రామిడి సత్తి రెడ్డిలను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. నకిలీ పత్రాల ఆధారంగా ప్లాట్ల లావాదేవీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ప్లాట్ నంబర్లు 21, 28, 38, 59, 129, 145లకు సంబంధించి సేల్ డీడ్‌లు రిజిస్టర్ చేయడంతో పాటు, అనంతరం కొన్ని ఆస్తులకు సేల్ డీడ్‌లు, అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జిపిఏ లావాదేవీలు నిర్వహించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో కొందరు నిందితులు సాక్షులుగా సంతకాలు చేసి నగదు తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నేరపూరిత లావాదేవీలలో తటాకం నారాయణ శర్మ, జూపల్లి రవీందర్ మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు విచారణలో వెల్లడైన నేపథ్యంలో వారి పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. నకిలీ పత్రాల తయారీ, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సహకరించిన వ్యక్తులు, ఆర్థిక లావాదేవీలపై పోలీసులు మరింతగా విచారణ చేస్తున్నారు. అరెస్టు చేసిన నిందితులను చట్టప్రకారం కోర్టులో హాజరుపరచ నున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరికొందరి ప్రమేయం, కొనుగోలుదారుల వివరాలు, ఇతర ఆస్తి నేరాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్థిరాస్తులు కొనుగోలు చేసే ముందు రెవెన్యూ రికార్డులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా ఆస్తి వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని కీసర పోలీసులు సూచించారు. అనుమానాస్పద స్థిరాస్తి లావాదేవీలు, నకిలీ పత్రాలపై సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కేసును జవహర్‌నగర్ ఏసీపీ ఎస్. చక్రపాణి మార్గదర్శకత్వంలో కీసర పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బిక్కి రమేశ్, ఎస్ఐ ఎస్. అనిల్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ శ్రీధర్ సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి బాపిరాజు

అక్టోబర్ 8... అడివి బాపిరాజు జయంతి

అడివి బాపిరాజు (అక్టోబరు 8, 1895 – సెప్టెంబరు 22, 1952) బహుముఖ ప్రజ్ఞాశాలి. స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, కళాకారుడు, నవలాకారుడు, కవి, కథకుడు, గాయకుడు, నాటక కర్త. చిత్ర లేఖకుడు, కళాదర్శకుడు, జర్నలిస్ట్, న్యాయవాది. చిన్నతనం నుంచే సాహిత్యంపై ఆసక్తి చూపేవాడు. బాపిరాజు పశ్చిమ గోదావరి జిల్లా లోని భీమవరంలో అక్టోబర్ 8, 1895 న ఒక నియోగి బ్రాహ్మణ కుటుంబములో కృష్ణయ్య, సుబ్బమ్మ దంపతులకు జన్మించాడు. భీమవరం హైస్కూలులో చదివి, రాజమండ్రి ఆర్ట్స్ కాలేజ్ లో బి.ఏ చదివి, మద్రాస్ లా కాలేజ్ లో బి.ఎల్ పట్టం పొంది, కొంతకాలం న్యాయవాద వృత్తి నిర్వహించిన తరువాత తన ఇతర వ్యాసంగాలలో కృషిని సాగించడానికి ఆ పనిని విరమించాడు. 1922 లో భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని అరెస్టయినాడు. తన జైలు జీవితానుభవాలను తొలకరి అనే నవలలో పొందుపరచాడు. చిత్రకళా విద్యార్థిగా ఆంధ్ర జాతీయ కళాశాలలో ప్రమోదకుమార ఛటోపాధ్యాయ శిష్యత్వం పొందాడు. తెలుగు దినపత్రిక మీజాన్ సంపాదకునిగా పనిచేశాడు. తరువాత విజయవాడ ఆకాశవాణి రేడియో కేంద్రంలో సలహాదారునిగా ఉన్నాడు. 'నవ్య సాహిత్య పరిషత్' స్థాపించినవారిలో బాపిరాజు ఒకడు. చిత్రకళను నేర్పడానికి గుంటూరులో ఒక ఫౌండేషన్ ప్రారంభించాడు.



భీమవరంలో న్యాయవాద వృత్తి చేస్తూ నారాయణరావు అనే సాంఘిక నవల రాశాడు. ఈ నవలకు ఆంధ్రవిశ్వకళా పరిషత్తు వారి బహుమతి లభించింది. 1934 నుంచి 1939 వరకు బందరు జాతీయ కళాశాల ప్రధానాచార్యుడిగా పన

బాహ్య మూల్యాంకన కేంద్రంలో డీఈఓ ఆకస్మిక తనిఖీ

పరీక్షల నిర్వహణ, మధ్యాహ్న భోజనంపై అధికారుల సూచనలు





సుల్తానాబాద్, (సింగిడి): సుల్తానాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 9వ తరగతి సమ్మేటివ్-1 బాహ్య మూల్యాంకన కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి ఏ. శారద బుధవారం సందర్శించారు. మూల్యాంకన ప్రక్రియను పరిశీ లించి, పరీక్ష పత్రాల మూల్యాంకనం నిబంధనల ప్రకారం పారద ర్శకంగా నిర్వహిం చాలని సూచించారు. అనంతరం పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు జరుగుతున్న సమ్మేటివ్ పరీక్షలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. బాహ్య మూల్యాంకన కేంద్రంలో ప్రతిరోజూ 322 పరీక్ష పత్రాలను మూల్యాంకనం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షల కమిషనర్ వి. హనుమంతు, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, క్యాంప్ ఆఫీసర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్ రెడ్డి, కె. లింగయ్య, 9 మంది మూల్యాంకకులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

రైతులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు



పెద్దపల్లి, (సింగిడి): ఖరీఫ్-2026 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముంద స్తుగా పూర్తి చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఖరీఫ్-2026 ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మండలాల వారీగా పంట కోతల షెడ్యూ ల్‌కు అనుగుణంగా అవసరమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే సమయానికి రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందు బాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం నిల్వ కు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా అవసరమైన స్థలాలను ముందు గానే గుర్తించి ప్రణాళిక సిద్ధం చేసు కోవాలని తెలిపారు. ఎఫ్‌ఏక్యూ నాణ్యత ప్రమా ణాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రా లకు తీసుకువచ్చేలా ముందుగానే సూచ నలు ఇవ్వాలని అన్నారు. ఈ విషయంలో వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయా లని సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన గన్నీ బ్యాగులు, ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా చూడా లని, ఏ కొనుగోలు కేంద్రంలోనూ కొరత లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. ధాన్యం శు భ్రపరిచే యంత్రాలు, తూకం యంత్రా లు, తేమ శాతం కొలిచే పరికరాలు సక్ర మంగా పనిచేస్తున్నాయో లేదో ముందు గానే క్షేత్రస్థాయిలో పరిశీలించా లని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జ్‌లకు ధాన్యం కొనుగోలు ప్రక్రి య, ఎఫ్‌ఏక్యూ నాణ్యత ప్రమాణాలు , పరిక రాల వినియోగంపై అవసరమైన శిక్షణ అందించాలని తెలిపారు. కొను గోళ్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు సంబంది త శాఖల అధికా రులు పరస్పర సమన్వ యంతో పనిచే యాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌరస రఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్‌రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఎస్‌డబ్ల్యూసీ రీజినల్ మేనేజర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రామగుండం ఎన్‌టీపీసీకి కొత్త నాయకత్వం

బీయూహెచ్/హెచ్ఓపీగా ఫైజ్ తయ్యబ్ బాధ్యతలు స్వీకరణ
మూడు దశాబ్దాల అనుభవంతో.. ప్రాజెక్టుల పురోగతిపై ప్రత్యేక దృష్టి





రామగుండం, (సింగిడి): ఎన్‌టీపీసీ రామగుండం-తెలంగాణ యూని ట్‌కు అనుభవజ్ఞుడైన ఉన్నతాధికారి నాయ కత్వం చేపట్టారు. ఎన్‌టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ష. ఫైజ్ తయ్యబ్ బిజినెస్ యూనిట్ హెడ్/హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్ (దీఖఎ/ఝూా)గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 1990లో ఎన్‌టీపీసీలో ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన ఫైజ్ తయ్య బ్.. సుదీర్ఘ సేవా కాలంలో సంస్థలోని పలు కీలక విభాగాల్లో బాధ్యతలు నిర్వహించారు. మూడు దశాబ్దాలకు పైగా సాగిన ఆయన కెరీర్‌లో విభిన్న రంగాల్లో పనిచేసిన అనుభవాన్ని సొంతం చేసుకున్నారు. ఆపరే షన్స్, బొగ్గు గనుల నిర్వహణ, భూసేకరణ, ప్రాజెక్టుల అభివృద్ధి, ఆపరేషన్ అండ్ మెయిం టెనెన్స్ వంటి కీలక రంగాల్లో ఆయన విశేష అనుభవం పొందారు. కహల్‌గావ్, పత్రాతు, పక్రీ బర్వాదిహ్, కెరండారి, లారా, దర్లిపల్లి ప్రాజెక్టుల్లో వివిధ కీలక బాధ్యతలు నిర్వర్తిం చారు. వివిధ ప్రాజెక్టుల్లో పనిచేసి సంపాదిం చిన విస్తృత అనుభవాన్ని రామగుండం--తెలంగాణ యూనిట్ అభివృద్ధికి వినియోగిం చనున్నారు. ప్రాజెక్టుల పురోగతి, కార్యకలా పాల సామర్థ్యం, నిర్వహణలో అత్యుత్తమ ప్రమాణాలు, సంస్థాగత అభివృద్ధికి ప్రాధాన్య త ఇవ్వనున్న నేపథ్యంలో ఆయన నాయక త్వంపై ఎన్‌టీపీసీ వర్గాల్లో ఆశాభావం వ్యక్తమ వుతోంది. రామగుండం-తెలంగాణ ఎన్‌టీ పీసీ యూనిట్ భవిష్యత్ అభివృద్ధిలో ఫైజ్ తయ్యబ్ అనుభవం కీలకంగా మారనుంది. ఆయన నాయకత్వంలో ప్రాజెక్టుల అభివృద్ధి మరింత వేగం పుంజుకోవడంతో పాటు కార్యకలాపాల్లో సమర్థత పెరుగుతుందని అధికారులు, ఉద్యోగులు ఆశిస్తున్నారు. బీయూహెచ్/హెచ్ఓపీగా బాధ్యతలు స్వీకరిం చిన ష. ఫైజ్ తయ్యబ్‌కు ఎన్‌టీపీసీ రామగుం డం-తెలంగాణ అధికారులు, ఉద్యోగులు హృదయపూర్వక స్వాగతం పలికారు. ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని, యూనిట్ మరింత ఉన్నత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు.

అడ్డంకులు తొలగుతున్నాయ్ అంతర్గాంలో అభివృద్ధికి కొత్త బాట!

రహదారి మధ్య విద్యుత్ స్తంభాలకు స్వస్తి.. ఇళ్లపై వేలాడే తీగలకు క్రమబద్ధీకరణ
ప్రజల సమస్యపై సర్పంచ్ అంబోతు రవికుమార్ ప్రత్యేక దృష్టి.. ఎమ్మెల్యే సహకారంతో అధికారుల చర్యలు



గోదావరిఖని, (సింగిడి): పజలకు నిత్యం ఇబ్బందులు కలిగిస్తున్న, సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్క రిస్తూ అంతర్గాం గ్రామంలో మౌలిక వసతుల మెరుగు దలకు చర్యలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఏళ్లుగా రహదారి మధ్యలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించే ప్రక్రియ చేపట్టారు. అదే విధంగా ఇళ్లపై నుంచి వేలాడుతున్న విద్యుత్ తీగలను క్రమబద్ధీక రించే పనులు కూడా ప్రారంభమయ్యాయి. రహదారి మధ్యలో విద్యుత్‌స్తంభాలు ఉండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొ నేవారు. రహదారి వెడల్పు తగ్గిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరా యం ఏర్పడటంతో పాటు ప్రమా దాల అవకాశాలు కూడా ఉండేవి. మరోవైపు ఇళ్లపై నుంచి వేలాడుతున్న విద్యుత్ తీగలు స్థానికులకు అందో ళన కలిగించేవి,గ్రామస్థుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న సర్పంచ్ అంబోతు రవికుమార్ విద్యుత్ సమస్య పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారు లతో చర్చించి సమస్య ను క్షేత్రస్థాయిలో పరిష్కరించేలా చర్యలు చేపట్టారు.

ఎమ్మెల్యే సహకారం

గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యను ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి అవసరమైన సహకారం అందించారని సర్పంచ్ తెలిపారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే సహకారం ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు సమస్యను పరిశీలించి రహదారికి అడ్డుగా ఉన్నస్తంభాలను తొలగించడం, ప్రమాదకరంగా వేలాడు తున్న తీగలను క్రమబద్ధీకరించే చర్యలు చేపట్టారు. దీంతో స్థానికంగా నెలకొన్న ఇబ్బందులు క్రమంగా తొలగుతున్నాయి.గ్రామంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తా మని సర్పంచ్ అంబోతు రవికుమార్ తెలిపారు. విద్యుత్, రహదారులు, పారిశుద్ధ్యం తదితర మౌలిక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటామని చెప్పారు. ఏళ్లుగా ఎదుర్కొ ంటున్న సమస్యకు పరిష్కారం లభిస్తుండటంతో గ్రామస్థు లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ విద్యుత్ స్తంభాలు, తీగల సమస్యపై చర్యలు తీసుకోవడాన్ని వారు స్వాగతించారు.

రాష్ట్ర ఎక్సైజ్ అసోసియేషన్‌లో సౌకత్ అలీకి కీలక బాధ్యత!

స్టేట్ అసోసియేటెడ్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక..
పెద్దపల్లి ఎక్సైజ్ అధికారుల, ఉద్యోగుల అభినందనలు



పెద్దపల్లి, (సింగిడి): తెలంగాణ ఎక్సైజ్ శాఖ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన అసో సియేషన్ ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా సుల్తానా బాద్ స్టేషన్‌లో పనిచేస్తున్న పి అండ్ ఈసీ ఉద్యోగి ఎస్‌కే సౌకత్ అలీ స్టేట్ అసోసియేటెడ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. రాష్ట్రస్థాయి అసోసియేషన్‌లో కీలక బాధ్యతలు చేపట్టడం పెద్దపల్లి జిల్లాకు గర్వకారణమని జిల్లా ఎక్సైజ్ అధికారులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశా రు. సౌకత్ అలీ ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టే బుల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా బాధ్య తలు నిర్వహిస్తున్నారు. జిల్లా స్థాయిలో ఉద్యో గుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆయనకు తాజాగా రాష్ట్రస్థాయిలో బాధ్యతలు దక్కడంపై ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా సౌకత్ అలీ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ల సమస్యల పరి ష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఉద్యోగుల సమస్యలపై నిరం తరం స్పందిస్తూ వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ఎక్సైజ్ శాఖకు మంచిపేరు, ప్రతి ష్ఠ లు తీసుకువచ్చే విధంగా బాధ్యతాయుత ంగా పనిచేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి అసో సియేషన్‌లో సౌకత్ అలీకి కీలక బాధ్య తలు దక్కడంపై పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ అధికారులు, ఉద్యోగులు ఆయనను అభినందించారు.

విశ్వ సంక్షేమానికి భారత్ దిక్సూచి!

పెద్దపల్లిలో ఘనంగా సేవా సంకల్ప జ్యోతి యాత్ర.. భారీ బైక్ ర్యాలీ



పెద్దపల్లి,(సింగిడి): ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ, సుపరిపాలన ప్రస్థానాన్ని పురస్కరిం చుకుని బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్' లో భాగంగా పెద్దపల్లి పట్టణంలో సేవా సంకల్ప జ్యోతి యాత్ర, భారీ బైక్ ర్యాలీని ఘనం గా నిర్వహించారు. బీజేపీ పెద్దప ల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ముందుగా పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో ప్రధా ని నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్'పై చేసిన ప్రసంగాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎల్‌ఈడీ స్క్రీన్‌పై వీక్షించారు. అనంతరం సేవా సంకల్ప్ అభియా న్ లక్ష్యాలను ప్రజలోకి తీసుకెళ్లే ఉద్దేశంతో భారీ బైక్ ర్యాలీని ప్రారం భించారు. సిరి ఫంక్షన్ హాల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదు గా పెద్దపల్లి బస్టాం డ్ వరకు ఉత్సాహంగా సాగింది. పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యక ర్తలు, యువకులు బైక్‌లపై పాల్గొని జాతీయ జెండాలు, పార్టీ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మూగ జయశ్రీ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగు తోందన్నారు. ప్రజల సంక్షేమం, సుపరి పాలన, దేశ అభి వృద్ధి కోసం కేంద్ర ప్రభు త్వం చేస్తున్న కృషిని ప్రజలకు వివరిం చడమే సేవా సంకల్ప్ అభియాన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెంది న దేశంగా తీర్చిదిద్దడమే 'వికసిత్ భారత్' లక్ష్యమని, ఈ మహా సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపు నిచ్చారు. జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి మాట్లాడుతూ సేవా సంకల్ప్ అభి యాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, యాత్రలు ప్రజల్లో దేశ భక్తి, సేవాభావాన్ని పెంపొందిస్తున్నా యని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయం తో కార్యక్రమాలను విజయవంతం చేస్తు న్నారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, గ్రీన్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వ డం, ఆత్మనిర్భర్ భారత్ దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ నేతలు పేర్కొన్నారు. రక్షణ రంగం నుంచి నిత్యా వసర వస్తు వుల వరకు దేశీయ తయారీని పెంచ డంతో పాటు వ్యవసాయ రంగం లో స్వయం సమృద్ధి సాధించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

దొంగ ఓట్లకు చెక్ పెట్టేందుకే ఎస్ఐఆర్

ఓటర్ల జాబితాలో పారదర్శకత కోసం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను చేపట్టామని బీజేపీ నేతలు తెలిపారు. దొంగ ఓట్లకు చెక్ పెట్టేందుకే ఈ ప్రక్రియ చేపడుతున్నామని, నిజమైన ఓటర్లకు ఎలాంటి నష్టం జరగదని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాలు తప్పు డు ప్రచారం చేస్తున్నాయని ఆరోపిస్తూ, ప్రజలు అపోహలకు గురికావద్దని సూచి ంచారు. ఈ కార్యక్రమ ంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జి నాగపూర్ రాజమౌళి గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుగ్యాల ప్రదీప్ కుమా ర్, గొట్టిముక్కల సురేష్‌రెడ్డి, నల్ల మనోహ ర్‌రెడ్డి తదితర నాయకులు, పార్టీ కార్యకర్త లు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజనాలకు సింగరేణి స్థలాలు!

మంచినీటి జలాశయాలు, ఇందిరమ్మ ఇళ్లకు సహకరించాలి
సింగరేణి అధికారులకు మేయర్ మహంకాళి స్వామి విజ్ఞప్తి



రామగుండం, (సింగిడి): పజా అవసరాల కోసం సింగరేణి ఆధీనంలోని వినియోగంలో లేని స్థలాలను ఉపయోగిం చుకునేందుకు అభ్యంతరాలు వ్యక్తం చేయవద్దని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. బుధవారం అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతో కలిసి సింగరేణి అధికారులతో సమీక్ష నిర్వహిం చారు.ఆర్‌జీ-1, ఆర్‌జీ-2 పరిధిలో నాలుగు ప్రాంతాల్లో ఉపరితల జలాశయాల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని కోరుతూ ఇప్పటికే సింగరేణి ఉన్నతాధికారులకు లేఖ రాసినట్లు తెలిపారు. వచ్చే వేసవి నాటికి ప్రజలకు రక్షిత మంచినీరు అందించేందుకు పనులకు సహ కరించాలని కోరారు. అలాగే వైఎస్ఆర్ పట్టాలు కలిగిన, సింగరేణి స్థల ాల్లో దీర్ఘకాలంగా నివసిస్తున్న పేదలు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే సమయంలో పనులను అడ్డుకోవద్దన్నారు. తిలక్‌నగర్, ఎల్‌బీనగర్‌లో షాపింగ్ గదుల నిర్మాణాల విషయంలోనూ సహకరించాలని కోరారు. ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టే అభివృద్ధి పనులకు ఇరు సంస్థలు సమన్వయంతో పనిచేయాలని మేయర్ సూచించారు.సమావేశంలో సింగరేణి అధికారులు చంద్రశేఖర్, నీలేష్, సునీత, నగరపాలక సంస్థ ఈఈ శాంతి స్వరూప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతే సైబర్ కవచం

ఒక్కక్లిక్..భారీ నష్టం



మంచిర్యాల, (సింగిడి): సాంకేతికత పెరు గుతున్న కొద్దీ సైబర్ నేరాల తీరు కూడా మారుతోంది. చేతిలోని సెల్‌ఫోన్ సౌకర్యాల సాధనమే కాదు.. ఏమాత్రం అప్రమత్తత లోపించినా మోసగాళ్లకు మార్గం గా మారే ప్రమాదం ఉంది. ముఖ్యంగా యువత సామా జిక మాధ్యమాల వినియోగంలో జాగ్రత్తలు పాటిం చాల్సిన అవసరం ఉందని రామగుండం పోలీస్ కమిష నర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. వ్యక్తిగత, కుటుం బ, ఆర్థిక వివరాలను సోషల్ మీడియాలో బహిరంగంగా ఉంచడం సైబర్ నేరగాళ్లకు అవకాశమిచ్చినట్లేనని హెచ్చ రించారు. జాతీయ సైబర్ భద్రత అవగాహన మాసంలో భాగంగా తెలంగాణ సైబర్ భద్రత విభాగం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. 'పాజ్ ఫర్ సేఫ్టీ-పాజ్.. థింక్.. వెరిఫై' నినాదంతో అనుమా నాస్పద కాల్స్, సందేశాలు, లింకులు వచ్చినప్పుడు తొందరపడి స్పందిం చకుండా ముందుగా ఆలోచించి, సమాచారం నిజమో కాదో నిర్ధారించుకోవాలని సూచిస్తు న్నారు. ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగ్రూకత దివస్ లో భాగంగా బుధవారం మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. మంచిర్యాల పట్టణ పోలీసులు, రామ గుండం సైబర్ క్రైమ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహిం చిన కార్యక్రమానికి సీపీ అంబర్ కిషోర్ ఝా, డీసీపీ ఏ. భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రైతుల నమోదు, యూరియా యాప్ డౌన్‌లోడ్, బ్యాంకు సేవలు, ఉద్యోగాలు, బహుమతులు తదితర పేర్లతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసే అవకాశం ఉందని పోలీసులు హెచ్చ రించారు. ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో నూ తెలియని వ్యక్తులకు ఇవ్వకూడదని సూచించారు.

ఒక్కక్లిక్.. భారీ నష్టం..

అనుమానాస్పద లింకుపై క్లిక్ చేయడం, తెలియని యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం వంటి చిన్న పొరపాట్లు ఆర్థిక నష్టానికి దారితీయవచ్చు. సోషల్ మీడియా ఖాతాల్లో అధికంగా వ్యక్తిగత సమాచారం, కుటుంబ సభ్యుల వివరాలు, ఫొటోలు, ప్రయాణ వివరాలు పంచు కోవడం ద్వారా నేరగాళ్లకు అవసరమైన సమాచారం సులభంగా లభించే అవకాశం ఉంది. అందువల్ల గోప్యతా సెట్టింగులను సక్రమంగా వినియోగించుకో వాలని పోలీ సులు సూచించారు. సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 జాతీయ సైబర్ నేరాల సహాయవాణికి సమాచా రం ఇవ్వాలని సీపీ సూచించారు. అనుమానాస్పద లావాదేవీ జరిగినా వెంట నే స్పందిస్తే నష్టాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

తల్లిదండ్రులకూ అవగాహన కల్పించాలి

విద్యార్థులు తాము సైబర్ భద్రతా జాగ్రత్తలు పాటించ డమే కాకుండా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహి తులకు కూడా అవగాహన కల్పించాలని అంబర్ కిషోర్ ఝా సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో పోలీసు ల చర్యలతో పాటు ప్రజల అప్రమత్తత, సహకారం కీలకమన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జాతీయ సైబర్ భద్రత అవగాహన మాసంలో భాగంగా రూపొందించిన 'పాజ్ ఫర్ సేఫ్టీ-పాజ్.. థింక్.. వెరిఫై' పోస్టర్‌ను సీపీ పోలీసు అధికారులతో కలిసి ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, సైబర్ క్రైమ్ ఏసీపీ డి.వి. రంగారెడ్డి, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీని వాస్, సీబ్బంది పాల్గొన్నారు.

రైతుల విద్యుత్ సమస్యలపై ఆరాలి

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,(సింగిడి): రైతుల వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించిన విద్యుత్ సమస్యలను తెలుసుకునేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లి గ్రామంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. డీఈ టెక్నికల్ సుధాకర్ ఆధ్వర్యంలో అధికారులు రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగంలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, జాగ్రత్తలను రైతులకు వివరించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ అంజల్‌కుమార్, ఫోర్‌మెన్ నర్సింగరావు, లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, లైన్‌మన్ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



పెన్షన్ వెరిఫికేషన్



సుల్తానాబాద్, (సింగిడి): పెన్షన్ యాప్ వెరిఫికేషన్‌తో పాటు గ్రామంలో నె లకొన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించా రు. సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామా న్ని డీఎల్‌పీవో దేవకీదేవి, ఎంపీవో మౌనిక బుధ వారం సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి స్థానిక పరిస్థితులను, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ

గ్రామ సమస్యలపై ఫోకస్
మంచిరామిలో డీఎల్‌పీవో, ఎంపీవో క్షేత్రస్థాయి పరిశీలన



సర్పంచ్ ఉప్పు లక్ష్మి గ్రామంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అధికారులు, సంబంధిత అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పోషకాహారమే చిన్నారుల ఆరోగ్యానికి పునాది

కాట్నపల్లి సర్పంచ్ ఓగుల పూజ రాజేందర్
కాట్నపల్లిలో పోషణ మాస వారోత్సవాలు



సుల్తానాబాద్, (సింగిడి): పోషకాహారమే చిన్నారుల ఆరోగ్యానికి పునాది అని సర్పంచ్ ఓగుల పూజ రాజేందర్ స్పష్టం చే శారు. సుల్తానాబాద్ మండలం కాట్న పల్లి గ్రా మంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాస వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా గర్భిణులు, బాలింతలు, చిన్నారు లకు పోషకాహార ప్రాధాన్యంపై అవగాహన కల్పిం చారు.స్థానిక సర్పంచ్ ఓబుల పూజ రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డుతూ.. అంగ న్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అంది స్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ పర్యవేక్షకురాలు రజిత మాట్లాడుతూ.. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు సమతుల్య ఆహారం, ఆకుకూర లు, కూరగాయలు, పండ్లు ఎంతో అవసరమని వివరించా రు. వారోత్సవాల్లో భాగంగా గర్భిణులకు శ్రీమంతం, ఆరు నెలలు నిండిన శిశువులకు అన్నప్రాశన, మూడేళ్లు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహిం చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి రాజమల్లు, పంచా యతీ కార్యదర్శి ప్రత్యూష, మహిళా సభ్యురాలు శోభ ఆనందరావు, పాలక మండలి సభ్యులు, ఆరోగ్యసిబ్బంది, ఏసీడీపీవో సంపదకుమారి, పర్యవేక్షకురాలు రజిత, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

singidinews@gmail.com

గురువారం
8-10-2026

సిన్మా సింగిడి
Cinma Singidi

శ్రియా శరన్ భారతదేశానికి చెందిన ప్రముఖ నటి మరియు మోడల్. ఆమె ప్రధానంగా తెలుగు మరియు తమిళ చిత్రసీమలో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

ముఖ్య వివరాలు:

జననం: సెప్టెంబర్ 11, 1982 (ఉత్తర ప్రదేశ్, డెహ్రాడూన్)

మొదటి సినిమా: ఇష్టం (2001)

ప్రముఖ తెలుగు సినిమాలు: సంతోషం (2002), రాగూర్ (2003), ఛత్రపతి (2005), మనం (2014), గోపాల గోపాల (2015), గౌతమీపుత్ర శాతకర్ణి (2016), (2022).

న్ జీవిత భాగస్వామి: ఆండ్రీ కోశ్చేవ్ (Andrei Koscheev) - 2018లో వివాహం, వీరికి ఒక పాప (రాధ) ఉన్నారు.

భారతీయ సినీ నటి. ముఖ్యంగా తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అందం, అభినయం, నృత్యంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో ప్రముఖ కథానాయికగా ఎదిగారు.
ఆమె సినీ ప్రయాణంలో 'ఇష్టం' చిత్రం ముఖ్యమైన ప్రారంభ చిత్రంగా నిలిచింది. ఆ తర్వాత తెలుగు సినిమాల్లో వరుస అవకాశాలు అందుకున్నారు. 'నువ్వే నువ్వే', 'సంతోషం', 'నువ్వు నేను', 'ఛత్రపతి' వంటి చిత్రాలు ఆమెకు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి. ప్రత్యేకంగా 'ఛత్రపతి' సినిమాలో ప్రభాస్ సరసన నటించిన శ్రీయా శరణ్ పాత్ర ప్రేక్షకుల్లో మంచి ఆదరణ పొందింది. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ చిత్రాల్లోనూ ఆమె నటించారు.

శ్రీయా శరణ్‌కు క్లాసికల్ డ్యాన్స్‌పై మంచి పట్టు ఉంది. ఆమె నృత్య ప్రదర్శనలు కూడా అభిమానులను ఆకట్టుకున్నాయి. నటనతో పాటు తన గ్లామర్, స్టైల్‌తోనూ సినీ ప్రేక్షకుల్లో ప్రత్యేక క్రేజ్ సంపాదించుకున్నారు. శ్రీయా శరణ్ ప్రత్యేకత అంటే వయసుతో సంబంధం లేకుండా తన అందం, ఫిట్‌నెస్, గ్రేస్‌తో ఇప్పటికీ ప్రేక్షకులను ఆకట్టుకోవడం. వెండితెరపై ఆమె కనిపించిన ప్రతిసారీ తనదైన ఆకర్షణతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తుంటారు.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737